సంచలన వార్తా పత్రిక
లీడర్
SANCHALANA VAARTHA PATRIKA LEADER

Read / Share / Follow
www.leaderepaper.com
www.facebook.com/leaderramanamurthy/
www.twitter.com/leaderramanamurthy/

మంగళవారం • 8 జనవరి 2019 । సంపుటి : 21 సంచిక : 164 । ఎడిటర్ : వి.వి.రమణమూర్తి । 8 పేజీలు । వెల : రూ. 2.00
Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad

సిడ్నీలో టీమిండియా రివేంజ్ డాన్స్



2లో

చినరాజప్పకు పెద్ద రౌడీ రక్ష

హోం మంత్రికి ఇచ్చే సెక్యూరిటీ ఇదా !



హోం మంత్రి వెనుక నిలుచున్న రౌడీషీటర్ (సర్కిల్‌లో)

వన్‌టౌన్ పీఎస్‌లో సింహాద్రి ప్రసాద్‌పై బొచ్చుడు కేసులు

బాధితులు పెరుగుతుండడంతో రౌడీషీట్ తెరచిన పోలీసులు

ఎమ్మెల్యే వాసుపల్లి అండతో చెలరేగిపోతున్నారంటూ ఆరోపణలు

విశాఖ(క్రైం), న్యూస్‌లీడర్ : జన్మభూమి గ్రామ సభ సాక్షిగా రాష్ట్ర హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్పకు ఒక రౌడీషీటర్ బాడీగార్డ్‌గా వ్యవహరించడం సర్వత్రా చర్చనీయాంశం అయింది. నిన్నటి వరకు అటు పోలీసులను, ఇటు నగర ప్రజలను ముప్పుతిప్పలు పెట్టి, అష్టకష్టాలు పాలు చేసి పోలీస్‌స్టేషన్‌లో రౌడీషీటర్‌గా నమోదైన వ్యక్తి ఏకంగా పోలీసు మంత్రికే రక్షకుడైపోయారు. పోలీసులను సైతం పక్కనపెట్టి గ్రామసభ వేదికపై హోంమంత్రి,స్థానిక ఎమ్మెల్యే వెనుక రక్షణగా నిలవడం గమనార్హం. రాష్ట్ర హోంమంత్రి అంటే అషామాయిషీ కాదు. ముఖ్యమంత్రి తరువాత అత్యంత బలమైన సెక్యూరిటీ కలిగి వున్న మంత్రిత్వశాఖ హోంశాఖే. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ వంటి మావోయిస్టు ప్రభావిత ప్రాంతంలో ఆయనకు మరింత రక్షణ అవసరం. అయితే తొలి నుంచి రాష్ట్ర హోంమంత్రి చినరాజప్ప రక్షణ విషయంలో రాష్ట్ర పోలీసులు అంతగా పట్టించుకోకపోవడం, పలుసార్లు మంత్రి చినరాజప్ప సైతం అలకబూనిన సంగతి తెలిసిందే. అయితే తాజాగా విశాఖనగరంలో హోంమంత్రి చినరాజప్ప రక్షణ విషయంలో పోలీసులు డొల్లతనం ఒక్కసారిగా బయట పడింది. విశాఖనగరంలోని దక్షిణ నియోజక వర్గం పరిధిలోని సోమవారం ఉదయం ఏర్పాటు చేసిన జన్మభూమి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప హాజరయ్యారు. ఈసభకు స్థానిక ఎమ్మెల్యే, నగర టీడీపీ అధ్యక్షులు వాసుపల్లి గణేష్‌కుమార్ వ్యవహరించారు. అయితే ఈ సభలో పలువురు నాయకులు ,అధికారులు సైతం వేదిక కిందనే వున్నా వేదికపై వున్న హోంమంత్రికి వెనుకన వున్న ఒక వ్యక్తిని చూసి ప్రజలంతా ఖంగారు పడ్డారు. బాడీగార్డ్‌గా నిలబడిన ఆ వ్యక్తి నగరంలో పేరుమోసిన రౌడీషీటర్ సింహాద్రి ప్రసాద్. ఈయనపై నగరంలోని అనేక కేసులున్నాయి. కైలాసపు రంలో డబుల్ మర్డర్ కేసులో నిందితుడు.రియల్ ఎస్టేట్ వ్యాపారం, బెదిరింపులు తదిత రాలతో జనాన్ని భయభ్రాంతులు చేసి పోలీస్‌స్టేషన్‌లు, జైలు ,కోర్టు చుట్టూ తిరిగుతున్నాడు. ఈయన వేధింపులు భరించలేక అనేక మంది బాధితులు పోలీస్‌స్టేషన్‌లలో తరుచూ ఫిర్యాదులు చేస్తుండడం, బాధితుల సంఖ్య అధికం కావడంతో వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో సింహాద్రి ప్రసాద్‌పై రౌడీషీట్ కూడా తెరిచారు. అయితే రౌడీషీటర్‌గా ముద్రపడిన సింహాద్రి ప్రసాద్ వన్‌టౌన్ ప్రాంతంలోనే స్వేచ్ఛగానే తిరుగుతున్నాడు. అధికారపార్టీ అండదండలు చూసుకొని బరితెగించి తిరుగుతున్నట్లుగా ఆరోపణలు వున్నాయి. మరీ ముఖ్యంగా స్థానిక ఎమ్మెల్యే, నగర టీడీపీ అధ్యక్షుడు వాసుపల్లి గణేష్‌కుమార్ అండదండలు ఆయనుకున్నట్టు ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో వాసుపల్లి గణేష్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సభలో సాక్షాత్తూ హోంమంత్రి చినరాజప్పకు బాడీ గార్డుగా రౌడీషీటర్ వుండడంతో అంతా అవాక్కయ్యారు. ఈ గ్రామ సభ కూడా నగర పోలీస్ కమిషనరేట్‌కు సమీపంలోనే జరగడం, హోంమంత్రి హాజరుకావడంతో పలువురు పోలీస్ అధికా రులు కూడా అక్కడే వున్నప్పటికీ, వేదికపై హోంమంత్రి వెనుకన రౌడీషీటర్ వున్న విషయం తెలిసినప్పటికీ, వారించే సాహసం చేయలేకపోవడం గమనార్హం. దీంతో ఆ సభకు హాజరైన ప్రజలంతా ముక్కున

మిగతా 2లో

ఇ-చలానాతో ఇష్టారాజ్యం



బయటకు రాకుండానే వాహనాలపై ఫెనాల్టీలు • నిబంధనలు పాటిస్తున్నా తప్పుచేసినట్లేనట

లబోదిబోమంటున్న వాహనచోదకులు • పోలీసులు లక్ష్యాలు చేరుకునేందుకు ఇదో ఎత్తుగడా .. ?





విశాఖపట్నం/విజయనగరం, న్యూస్‌లీడర్ : చట్ట వ్యతిరేకంగా నడుచుకునే వారిని, నిబంధనలను ఉల్లంఘించిన వారిని శిక్షించాలనుకోవడం తప్పుకాదు. కానీ ప్రస్తుతం పోలీసులు అమలు చేస్తోన్న ఇ-చలానా విధానం లోపభూయిష్టంగా, వాహనచోద కులను ఇబ్బందులుపాలు చేసేలా తయారు చేస్తోంది. తప్పు చేయనివారిని సైతం "ఆన్‌లైన్"లో తప్పు చూపించే ఈ ప్రక్రియతో వాహనచోదకుల్లో అయోమయానికి గురిచేస్తోంది. ప్రజలతో సత్సంబంధాలను కొన సాగిస్తున్నామని ప్రకటనలిచ్చే పోలీసు ఉన్నతాధికారులు మరి ఇ-చలానా పేరుతో మానసికంగా వేధించడం ఎంతవరకు సబబు అన్న ప్రశ్నలు సర్వత్రా ఎదురౌతున్నాయి. ఎక్కడ పడితే అక్కడ నచ్చినరీతిలో ఫోటోలు తీసేసి చెల్లిస్తారా... చస్తారా అనడం సరికాదు. ఈ చర్యలు ఏ చట్టపరిధిలోకి వస్తాయి. చట్టాలు అమలు చేయాల్సిన పోలీసులు చట్టాన్నే చేతిలోకి తీసుకుంటే ఎలా అన్నది ఆలోచిం చాలన్న వాదన వినిపిస్తోంది. మహావిశాఖ నగరం, విజయనగరం మున్సిపాల్టీల్లో పోలీసులు అమలు చేస్తున్న ఇ-చలానా వ్యవహారం వాహనదారులకు ముచ్చెమటలు పట్టిస్తోంది. వాహనంపై ప్రయాణించాలంటేనే భయపెట్టిస్తోంది. ఇ-చలానా ఉద్దేశ్యం ఏమో గానీ వాహనదారులను మాత్రం పలు ఇక్కట్లకు గురిచేస్తోందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇ చలానా విధానం మంచిదైనా అమలు చేస్తోన్న ప్రక్రియే పలు అనుమానాలకు తావిస్తోంది. ముఖ్యంగా ట్రాఫిక్ పోలీసులకు కేసుల విషయంలో లక్ష్యాలుంటాయి. ఈ నేపథ్యంలో రహదారులపై ఎక్కడపడితే అక్కడ అటకాయించి కేసులు నమోదు చేస్తూ లక్ష్యాలు అధిగమిస్తున్నారు. అయితే ఇప్పుడు ఇ- చలానా వారికి అనుకూలంగా మారిందా ? అన్న అనుమనాలు వ్యక్తమౌతున్నాయి. తమ లక్ష్యాలను చేరుకోవడానికి తప్పు చేయనివారిపై కూడా ఫైన్ వేస్తూ అధికారుల మెప్పుకోలు కోసం తాపత్రయం పడుతున్నట్టుతెలుస్తోంది.

ఏంటీ ఇ-చలానా?

సాధారణంగా వాహనదారులు చేసే తప్పిదాలకు ట్రాఫిక్ పోలీసులు అక్కడికక్కడే అపరాధరుసుంను వసూలు చేస్తుంటారు. తప్పిదం పదే పదే చేసినట్లయితే చిన్న కేసులు నమోదు చేసి బెంచ్ కోర్టులో హాజరుపరుస్తారు. ఇది సాధారణంగా మోటారు వాహనాల చట్టంలోని నియమ, నిబంధనల

మిగతా 2లో

గుజరాత్ బెల్లమే బాబుకు రుచి

చంద్రన్న కానుకకు మోదీ సరుకు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : తెల్లారిలేస్తే ప్రధాని నరేంద్ర మోడీని తిట్టడమే కాదు, గుజరాత్‌పైన సైతం విరుచుకుపడే ముఖ్యమంత్రి చంద్రబాబుకు అక్కడ బెల్లం మాత్రం బాగా నచ్చేసింది. సంక్రాంతికి చంద్రన్నకానుక పేరిట తెల్లరేషన్ కార్డుదారులకు ఇస్తున్న సరుకులలో బెల్లాన్ని గుజరాత్ నుంచి బెత్తాయించి తెప్పించడంపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. ఓ వైపు ఏపీలో ఎక్కడా బెల్లం లేనట్లుగా పనిగట్టుకుని మరీ గుజరాత్ బెల్లం దిగుమతి చేసుకోవడం వెనుక మతలబు ఏంటని విపక్షాలు నిగ్గదీస్తున్నాయి. మోదీ చుట్టూ గుజరాత్ మనుషులే ఉన్నారని, అభివృద్ధికి కేంద్రం నిధులన్నీ అక్కడే ఖర్చుపెడుతోందని నానా యాగీ చేసే చంద్రబాబు ఏపీ నిధులను సైతం గుజరాత్‌కే దోచిపెట్టడంలోని ఆంతర్యం ఏంటని గుస్సా అవుతున్నారు. ఏపీలో అనకాపల్లి బెల్లానికి నంబర్ వన్ స్థానం ఉందని, ఇక్కడ బెల్లం కొనుగోలు చేయడం ద్వారా రైతులకు వెన్నుదన్నుగా ఉండాల్సిన ప్రభుత్వం ఖజానా సొమ్మును వేరే రాష్ట్రానికి ఖర్చు చేయడమేంటని కూడా ప్రశ్నిస్తున్నారు. దీని మీద విశాఖ

మిగతా 2లో

హిందుత్వపై దాడి.. లౌకికవాదమా?



శబరిమల : నిజంగా అయ్యప్ప గుళ్లలో మహిళలపై వివక్ష ఉంటుందా..? ఉండదు... కేవలం శబరిమలలో మాత్రమే రుతుపడతుల ప్రవేశానికి నిషేధం ఉంది... అదీ ఆ ఆలయం పెట్టుకున్న కట్టుబాటు... దాన్ని మొత్తం గుళ్లలోనూ హిందూ మహిళలపై వివక్ష అన్నట్టుగా మాట్లాడటం ఓ మూర్ఖత్వం... నిజానికి ఏ గుడయినా సరే కుటుంబంతో, ప్రత్యేకించి ధర్మపత్నితో వచ్చి పూజించాలనే కోరుకుంటుంది... సతీసమేతస్య... ఇక గుళ్లలో హిందూ మహిళలపై వివక్ష ఏమున్నది ఇక్కడ..? హక్కుల ప్రస్తావన ఏమున్నది..? మరి ఆ గుళ్లోనే ఎందుకలా..? ఒక్కో గుడిలో ఒక్కో రకమైన పద్ధతి ఉంటుంది.. అది ఏళ్లుగా ఆచరణలో ఉంటుంది. ఆయా గుళ్లకు వెళ్లే భక్తజనం నమ్మి ఆమోదిస్తేనే కదా అది అలా కొనసాగుతూ ఉన్నది. ఒక గ్రామదేవత గుళ్లో ఒక పూజ పద్ధతి ఉంటుంది. ఒక శివాలయంలో మరో పద్ధతి ఉంటుంది. ఒక వైష్ణవాలయంలో పూజ ఇంకో రకంగా ఉంటుంది... ఇప్పటికీ అనేక గుళ్లల్లో జంతు బలులు సాగుతూనే ఉన్నాయి. కోర్టులు వద్దన్నా యని మరి ఎక్కడా వాటిని ఆపటానికి ఏ ప్రభుత్వమూ ప్రయత్నించడం లేదెందుకు..? గుడి ముందు కల్లు లేదా సారాయి సార పోస్తారు. బోనాలు. శివాలు... అనేకరకాలు... భక్తి అనేక రూపాలు... విశ్వాసానికి అనేకకోణాలు. కొన్ని గుళ్లల్లో పురుషులకే ప్రవేశం లేదు. కొన్ని గుళ్లలోకి సంప్రదాయ దుస్తులు లేకపోతే రానివ్వరు.. కొన్ని గుళ్లలోకి ఇతర మతస్థులను రానివ్వరు. మరి ఈ శబరిమల తీర్పునే అమలు చేసేస్తామంటూ సోకాల్డ్ సీపీఎం ప్రభుత్వం ఎందుకంతగా పట్టుబట్టి, లక్షల మందితో మానవహారాలు పెట్టి, పోలీసు రక్షణతో దొంగచాటుగా మహిళల్ని గుళ్లో ప్రవేశపెట్టడం దేనికి? జస్ట్, తన సహజ ప్రవృత్తి... సూడో సెక్యులరిజం... నిజంగా మహిళలపై వివక్ష, అన్యాయాలపై పోరాడలేక, హిందుత్వపై దాడినే లౌకికవాదమనే మూర్ఖభ్రమల్లోనే పడి కొట్టుకుంటున్నది గనుక... హిందూమతం

మిగతా 2లో

కర్నూల్‌లో వాయు ప్రయాణం



మంగళవారం ప్రారంభమవుతున్న కర్నూలు ఎయిర్‌పోర్టు

కర్నూలు : రికార్డు స్థాయిలో కేవలం ఏడాదిన్నర వ్యవధిలోనే కర్నూలు ఎయిర్‌పోర్ట్ నిర్మాణం పూర్తయింది. ఓర్వకల్లులో నిర్మించిన ఈ విమానాశ్రయాన్ని ఏపీ సీఎం చంద్రబాబు మంగళవారం ప్రారంభించనున్నారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లులో రూ.110 కోట్ల వ్యయంతో 1,010 ఎకరాల విస్తీర్ణంలో దీన్ని నిర్మించారు. 3సీ కేటగిరికి చెందిన ఈ విమానాశ్రయాన్ని రికార్డు స్థాయిలో 18 నెలల్లో పూర్తి చేసినట్లు మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ ముఖ్య కార్యదర్శి అజయ్‌జైన్ తెలిపారు. భారీ కార్గో విమానాలు సైతం నిర్వహించే సామర్థ్యంతో ఈ విమానాశ్రయం నిర్మించినట్టు తెలియజేశారు. రెండు కిలోమీటర్ల రన్‌వేతో పాటు విమానాల పార్కింగ్‌కు 4 యాప్రాన్‌లు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. రాయలసీమను ఆధునిక, అభివృద్ధి చెందిన ప్రాంతంగా మార్చడంలో ఓర్వకల్లు విమానాశ్రయం కీలక పాత్ర పోషిస్తుందని అజయ్ జైన్ అభిప్రాయపడ్డారు.

ఈ ప్రాంతంలో అపారమైన ఖనిజ సంపదలు ఉన్నందున కచ్చితంగా అంతర్జాతీయ పెట్టుబడులను సైతం ఆకర్షిస్తుందన్న ఆశాభావాన్ని ఆయన

మిగతా 2లో

జగమే మాయ!



మంత్రి అఖిల అలజడి

గన్‌మెన్లను వెనక్కు పంపిన ఎమ్మెల్యే భూమా



నంద్యాల : గన్‌మెన్లను వెనక్కు పంపిన నంద్యాల ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి. మంత్రి అఖిల ప్రియకు బ్రహ్మానందరెడ్డి సంఘీభావం. తనిఖీలు పేరుతో టీడీపీ కార్యకర్తల్ని వేధిస్తున్నారంటున్న మంత్రి. గన్‌మెన్లను వెనక్కు పంపి ఐదు రోజులు నుంచి సెక్యూరిటీ లేకుండానే పర్యటనలకు వెళుతున్న మంత్రి. ఐదు రోజులుగా మంత్రి భూమా అఖిలప్రియ నిరసన సెక్యూరిటీ లేకుండానే నియోజకవర్గంలో పర్యటనలు టీడీపీ

మిగతా 2లో

సంచలన వార్తాపత్రిక
లీడర్ క్లాసిఫైడ్స్

విశాఖపట్నం | మంగళవారం 8-1-2019







ఇష్టారాజ్యం

(మొదటిపేజీ తరువాయి)

ఉల్లంఘనలు ఈ కోవలోకి వస్తాయి. రాంగ్ పార్కింగ్, వన్ వే డ్రైవింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, ట్రిపుల్ డ్రైవింగ్, నంబర్ ప్లేట్ లేకపోవడం తదితర అంశాలు ఉంటాయి. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పెరిగిన దరిమిల పోలీస్ వ్యవస్థలో పలు మార్పులు చోటు చేసుకున్నాయి. ఆ మార్పుల్లో ఈ చలానా ఒకటి. అంటే పోలీస్ కానిస్టేబుళ్ల చేతికి సెల్‌ఫోన్‌లు ఇస్తున్నారు. వారు పట్టణంపరిధిలో, రహదారుల వెంట కలియతిరుగుతూ పై నిబంధనలను ఉల్లంఘించిన వారిని గుర్తించి వాహనం నంబర్‌ను ఫోటో తీయడం ద్వారా ఇ-చలానాను సిద్ధం చేస్తారు. విశేషమేంటంటే ఈ విషయం చరవాణిలో సమాచారం అందేంతవరకు సదరు వాహనయజమానికి తెలియదు. ఇ-చలనాలో పేర్కొన్న అపరాధ రుసుంను మీ సేవలో చెల్లించాలి .ఇలా మూడు అవకాశాలు ఇస్తారు. ఈ మూడు అవకాశాల్లో అపరాధ రుసుం చెల్లించకపోతే వాహనాన్ని సీజ్ చేస్తారు.వాహనదారుని డ్రైవింగ్ లైసెన్స్‌ను స్వాధీనం చేసుకుంటారు. ఇందుకోసం అక్కడక్కడా ఆకస్మికంగా వాహనాలను తనిఖీ చేస్తారు. వాహన నంబర్ ప్లేటును స్కాన్ చేసినవెంటనే ఎన్ని ఇ-చలానాలు పెండింగ్‌లో ఉన్నదీ తెలుస్తుంది. దానిని బట్టి పోలీసులు చర్యలు చేపడతారు.

ఇదెక్కడి చోద్యం...!

అంతా బాగుంది కానీ అమలు విధానమే ఆందోళనకరంగా ఉందని పలువురు వాహనదారులు గగ్గోలు పెడుతున్నారు. ఎందుకంటే సెల్‌ఫోన్‌లను కానిస్టేబుల్ స్థాయివారికి ఇస్తున్నారు. వారికున్న అవగాహన చాలా తక్కువ. వారికి ఇచ్చిన సూచనమేరకు ఎక్కడ వాహనం కనపడితే అక్కడ ఫోటోలు తీసి పంపించేస్తున్నారు. విజయనగరం పట్టణం పరిధిలో ఇంతవరకూ నిర్దిష్టంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ ఏర్పాట్లు చేయలేదు. పాదచారులు నడిచేందుకు ఫుట్‌పాత్‌లు లేవు. ట్రాఫిక్ నియమాలకు సంబంధించి గుర్తింపులు లేవు. వాహనాల పార్కింగ్‌కు స్థలాలు లేవు. ఎక్కడ వాహనం నిలిపి ఉంచాలో తెలియదు. సూచన బోర్డులు కనిపించవు. అలాంటిది ఎక్కడ పెట్టినా అది తప్పే అవుతుంది.ఒక వ్యక్తి తన కుటుంబంతో షాపింగ్‌కు వచ్చి లోపలికి వెళ్లిన తరువాత బయట ఏం జరుగుతుందో తెలియదు. షాపు ముందు ఉన్న స్థలంలోనే తన వాహనాన్ని పార్కింగ్ చేస్తారు. ఈలోగా కానిస్టేబుల్ వచ్చి ఆ వాహనాన్ని ఫోటో తీసి పంపుతారు. సరైన సౌకర్యాలు కల్పించకుండా, ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు తీసకోకుండా ఇ-చలానా అమలు చేయడమేంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. దీనికి తోడు ఇ-చలానా పేరున చరవాణీలకు వస్తున్న సమాచారం మరింత ఆశ్చర్యకరంగా ఉంటున్నాయి. విజయనగరానికి చెందిన పరంధామయ్య (పేరుమార్చాం)ఇల్లు, కార్యాలయానికి తప్ప మరెక్కడికీ వెళ్లరు. ఆయనకి ఇ-చలానా సమాచారం వచ్చింది. పలనా స్థలంలో మీ వాహనాన్ని రాంగ్ పార్కింగ్ చేసారని ఆ చలానా సారాంశం. అక్కడకి ఆయనెప్పుడెళ్లాడో పోలీసులకే తెలియాలి. దీనిపై లీడర్ పలువురిని ప్రశ్నించినప్పుడు పేరు చెప్పడానికి ఇష్టపడనివారు పోలీసులతో ఎందుకొచ్చిందండీ, మా కర్మంతే అంటూ ఇ-చలానా అమలు తీరుపై తీవ్ర నిరసన వ్యక్తపరిచారు. అసలు ఆ ఊసు చెప్పడానికే భయపడిపోతు న్నారు.కానీ క్రమంగా వాహనదారుల్లో తీవ్ర అసంతృప్తి ఏర్పడుతోంది.

మంత్రి అఖిల అలజడి

(మొదటిపేజీ తరువాయి)

కార్యకర్తల్ని పోలీసులు వేధిస్తున్నారని ఆరోపణలు కర్నూలు జిల్లా ఆళ్ల గడ్డ 'కార్డన్ సెర్చ్' పంచాయితీ మరింత ముదురుతోంది. తనిఖీల పేరుతో టీడీపీ కార్యకర్తల్ని పోలీసులు వేధిస్తున్నారంటూ మంత్రి అఖిలప్రియ గన్‌మె న్లను వెనక్కు పంపిన సంగతి తెలిసిందే. తాజాగా అఖిలకు నంద్యాల ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి కూడా మద్దతు పలికారు. మంత్రికి సంఘీ భావం తెలుపుతూ తన గన్‌మెన్లలను బ్రహ్మానంద రెడ్డి వెనక్కు పంపారు. సోమవారం ఎమ్మెల్యే ఈ నిర్ణయం తీసుకున్నారు.

పెద్ద రౌడీ రక్ష

(మొదటిపేజీ తరువాయి)

వేలేసుకున్నారు. అధికారిక కార్య క్రమంలో రౌడీషీటర్ దర్పాన్ని చూసి అంతా నిర్ఘాంతపోయారు. పోలీస్ స్టేషన్‌లో పోలీసుల ముందు చేతులు కట్టుకొని, తలదించుకునే రౌడీషీటర్ సాక్షాత్తూ హోంమంత్రి వెనుకన తలెత్తుకొని నిల్చోవడం విశేషం. హోంమంత్రి ,ఎమ్మెల్యే వద్ద తన పలుకుబడి ఇదీ అని ఇక్కడి పోలీసులకు, ప్రజలకు తెలియ చెప్పడానికే రౌడీషీటర్ ఇలా వ్యవహరించాడా ? లేదా అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి హోంమంత్రికి ఇక్కడ బలమైనరక్షణ ఇస్తాడని భావించి రౌడీషీటర్‌ను పెట్టారా ?అన్న అనుమానాలు వ్యక్తమౌతున్నాయి.ఏది ఏమైనా హోంమంత్రి చినరాజప్ప రక్షణ విషయంలో మన పోలీసులు ఎంత సీరియస్‌గా వున్నారో ? దీన్ని బట్టి తెలుస్తోంది. దొంగలు, హంతకులు, రౌడీషీటర్లు పెద్దమనుషుల్లా సమాజంలో ఎలా చలామనీ అయి పోతున్నారన్నది ఇదో మచ్చుతునక.దీనిపై ప్రభుత్వం, మన పోలీస్‌యంత్రాంగం ఏం సమాధానం చెబుతుందో వేచి చూడాలి మరి..!

గుజరాత్ బెల్లమే బాబుకు రుచి

(మొదటిపేజీ తరువాయి)

జిల్లా జనసేన పార్టీ భగ్గుమంటోంది. అచ్యుతాపురం మండల కేంద్రంలో జనసేన పార్టీ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడిన యలమంచిలి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు సుందరపు విజయ్‌కుమార్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రన్న సరుకుల నిమిత్తం గుజరాత్ రాష్ట్రంనుంచి బెల్లం రప్పించి పంపిణీ చేయడం దౌర్భగ్యమని విమర్శించారు. అనకాపల్లి ప్రసిద్ధి చెందిన బెల్లం తయారీలో రాష్ట్రంలో నెంబర్ 1 స్థానంలో ఉండగా అనకాపల్లి మార్కెట్‌లో బెల్లం కొనుగోలు చేయకుండా పొరుగు రాష్ట్రం నుంచి బెల్లం రప్పించడమేంటని ప్రశ్నించారు.

అనకాపల్లికిచెందిన రైతులు వివిధ ప్రాంతాల నుంచి బెల్లం తయారై అనకాపల్లి మార్కెట్‌లో అతి తక్కువ ధరలకు అందిస్తున్నా అనకాపల్లి బెల్లం మార్కెట్ వదిలేసి ముఖ్యమంత్రి గుజరాత్‌లో కొనుగోలు చేయడం ప్రజలకి తీరని లోటని ఆయన అన్నారు. ఈ విషయంలో ప్రజలు, రైతు కుటుంబాలు నానా ఇబ్బందులు పడుతున్నారని రైతు కుటుంబాలను ఆదుకోవాల్సిన అవసరం ముఖ్యమంత్రికి ఉందన్న కనీస బాధ్యతను కూడా విస్మరించడం దారుణమని అన్నారు. అనకాపల్లి బెల్లం . రైతులను ఆదుకోకపోతే జనసేన పార్టీ తరపున ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. మొత్తానికి మోడీతో ఫైటింగ్ చేస్తున్నట్లుగా ఫోజులు పెడుతున్న చంద్రబాబుకు ఆయన గుజరాత్ రాష్ట్రం అంటే చాలా తీపి అని బెల్లం సాక్షిగా రుజువైపోయిందంటున్నారు.

లౌకికవాదమా?

(మొదటిపేజీ తరువాయి)

అంటే దానికి అంటరానిది.. ఇతర మతాల జోలికి పోతే అది సెక్యులరిజానికి తీవ్ర విఘాతం. హిందువులు అసలు కమ్యూనిస్టుల దృష్టిలో మనుషులే కారు.. అటు బీజేపీ శబరిమల వివాదంతో ఎలా బలపడాలని ప్రయత్నిస్తున్నదే... దానికి కౌంటర్గా, దూకుడుగా, కోట్ల భక్తగణం విశ్వాసాలతో నిమిత్తం లేకుండా, మనోభావాల్ని కాలరాయడం ఇది. అసలు అయ్యప్ప కొండపై కనిపించే మకరజ్యోతి దర్శనమే మ్యాన్ మేడ్... అయినా సరే కోట్ల మంది వెళ్తూనే ఉన్నారు. దర్శించుకుని పులకిస్తూనే ఉంటారు.. అల్టిమేట్గా భక్తగణంలో దేవుడి ఉనికి పట్ల, మతం పట్ల, మానవధర్మం పట్ల, మ్యాన్ మేడ్ కమర్షియల్ లీలల పట్ల శాస్త్రీయ అవగాహన పెరగాలి, ఆవైపుగా ప్రభుత్వాలు, మేధోసమాజం ప్రయత్నించాలే తప్ప... పట్టుబట్టి, కక్షగట్టి మరీ ఇలా హిందూ విశ్వాసాలపై ప్రభుత్వమే దాడికి దిగడం, అదేదో విజయంగా విర్రవీగడం అనవసరం... మరి సుప్రీం కోర్టు చెప్పింది కదా..? సుప్రీంకోర్టులోని కొందరు వ్యక్తులు' ఓ తీర్పు వెలువరిస్తే అది అల్టిమేట్ ఏమీ కాదు. వాళ్లెవరికీ హిందూ విశ్వాసాలపై అవగాహన కూడా లేదు. అదే సుప్రీంకోర్టు బెంచులోని మహిళ జడ్జి నిష్కర్షగా తన అభిప్రాయాన్ని చెప్పింది... ఇలాంటి పర్టిక్యులర్ విశ్వాసాల్లో న్యాయస్థానాలు జోక్యం చేసుకోవడం కరెక్టు కాదని..! సోకాల్డ్ యాక్టివిస్టులను భక్తుల ముసుగుల్లో గుళ్లలోకి ప్రవేశపెట్టడమనే దుందుడుకు చర్యలు దేనికి..? ఒక మార్కండేయ కట్జూ, ఒక తస్లీమా నస్రీన్ సూటిగా ప్రశ్నిస్తున్న తీరు కూడా ఇంట్రస్టింగు... ఒక గుడి మిమ్మల్ని రానివ్వడం లేదంటే, దాన్ని మీరు వదిలేయండి... వివక్షకు విరుగుడు అదే... లక్షల మంది మానవహారంగా ఏర్పడి సుప్రీం తీర్పు అమలు చేయాలంటూ నినదించారు సరే.. అది పక్కా సర్కారు స్పాన్సర్డ్... మరి అంతకుముందు లక్షల మంది మానవహారాలుగా ఏర్పడి శబరిమలను కాపాడండీ అని నినదించారు. వాళ్లూ మహిళలే కదా.. మరి వాళ్ల కోరికలకు ప్రభుత్వం ఇచ్చిన విలువ ఏమిటి..? వాళ్లంతా బీజేపీ వాళ్లుగా కనిపించారా..? అందుకే రాట్ వీల్లేదంటూ దొంగచాటుగా వాళ్ల మనోభావాల్ని దెబ్బతీయాలా..? ఓ అయ్యప్ప గుళ్లోకి, ఓ శనీశ్వరుడి గుల్లోకి మహిళలు వెళ్లగలిగితే ఇక వాళ్లకు సమానహక్కులు వచ్చేసినట్టేనా..? అదేమైనా లింగ సమానత్వానికి తిరుగులేని ప్రతీకా..?

కర్నూల్‌లో వాయు ప్రయాణం

(మొదటిపేజీ తరువాయి)

వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కర్నూలు నుంచి విజయవాడ, విశాఖపట్నం, బెంగళూరు, చెన్నై తదితర నగరాలకు ప్రయాణించవచ్చని అన్నారు. విజయనగరం జిల్లా భోగాపురం, నెల్లూరు జిల్లా దగదర్తిలో గ్రీన్‌ఫీల్డ్ విమా నాశ్రయాల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేశామని, కుప్పంలో చిన్న విమా నాశ్రయం అభివృద్ధి చేస్తున్నామని ఆయన తెలిపారు. పలు జిల్లా కేంద్రాల్లో హెలీప్యాడ్లను అభివృద్ధి చేయను న్నట్లు ఆయన వివరించారు. సోమవారం ఉదయం అధికారు లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన సీఎం చంద్రబాబు.. 2022 నాటికి విమానాయ రంగంలో పెట్టుబడులకు ఏపీ గమ్యస్థానంగా మారుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు.

లోక్‌సత్తా రాష్ట్ర నూతన కార్యవర్గం ఎంపిక

విశాఖపట్నం,న్యూస్‌లీడర్: లోక్‌సత్తా రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని నియమిస్తూ పార్టీ జాతీయ అధ్యక్షుడు జయప్రకాష్‌నారాయణన్ ప్రకటించారు. ఈ మేరకు విజయ వాడ బెంజిసర్కిల్‌లో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన నియామక వివరాలు తెలియచేశారు. రాష్ట్ర నూతన అధ్యక్షునిగా డీవీవీఎస్ వర్మ, ప్రధాన కార్యదర్శిగా అల్లు శివా రమే ష్‌రెడ్డి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా భీశెట్టి బాబ్జి, బి. వజీరు, ఇతర కార్యవర్గాన్ని నియమిస్తూ లోకసత్తా అధినేత జయప్రకాష్‌నారాయణ ఉత్తర్వులు జారీచే శారు.ఈ సందర్భంగా జయప్రకాష్ నారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో త్వరలోనే కార్యవర్గాలు ఏర్పాటుచేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ ఏడాదే ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో కార్యకర్తలు,నాయకులు పార్టీ పటిష్టతకు, రానున్న ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం జయప్రకాష్ నారాయణకు కృతజ్ఞతలు తెలిపారు. తమపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా వున్న పలువురు లోక్‌సత్తా నాయకులు పాల్గొన్నారు.



File No.REV-ULCOSLM(NOC)/383/2018-SA2(ULC2)-VSKPCO

ఎస్.ఎల్. నెం. 3137 /2018/సీ.స. జిల్లా కలెక్టర్‌వారి కార్యాలయము

తేది : 26-12-2018 విశాఖపట్నం

పత్రికా ప్రకటన

విశాఖపట్నం నగర కాపురస్తులు శ్రీమతి పాగిరి కృష్ణ వేణి (భర్త : నరసింగ రావు) ఈ క్రింది పట్టికలో తెలిపిన భూమికి (NOC) నిరభ్యంతర ధృవీకరణ పత్రము మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

గ్రామము పేరు	సర్వే నంబరు	విస్తీర్ణము (చ.గజాలు)
మద్దిలపాలెం	22/5B	1179.65

పైన తెలిపిన భూమికి "నిరభ్యంతర ధృవీకరణ పత్రము" (NOC) మంజూరు చేయుటకు ఎవరికయినా ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో, ఈ ప్రకటన అందిన 15 దినములలోగా శ్రీ జాయింట్ కలెక్టర్ మరియు కాంపిటెంట్ అథారిటీ, అర్బన్ ల్యాండ్ సీలింగ్, కలెక్టర్ కార్యాలయం, విశాఖపట్నం వారికి లిఖిత పూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.


G. SRIJANA
జిల్లా జాయింట్ కలెక్టర్
మరియు కాంపిటెంట్ అథారిటీ
అర్బన్ ల్యాండ్ సీలింగ్, విశాఖపట్నం

సిడ్నీలో 'రివేంజ్' డ్యాన్స్ చేసిన టీమిండియా..!

టెస్టు సిరీస్ ఆరంభం నుంచి భారత క్రికెటర్లు మైదానంలో అప్పుడప్పుడూ డ్యాన్స్ చేస్తూ అభిమానుల్లో ఉత్సాహం నింపుతున్నారు. కానీ.. ఇటీవల తనని డ్యాన్స్‌తో గేలి చేసిన ఆసీస్ అభిమానులకి పంత్ తాజాగా అదే డ్యాన్స్‌తో బదులిచ్చాడు. ఆస్ట్రేలియా గడ్డపై తొలిసారి టెస్టు సిరీస్‌ని కైవసం చేసుకున్న భారత్ జట్టు సిడ్నీ స్టేడియాన్ని కాసేపు డ్యాన్స్‌తో హోరెత్తించింది. సిడ్నీ వేదికగా జరిగిన ఆఖరి టెస్టు మ్యాచ్ వర్షం కారణంగా ఈరోజు డ్రాగా ముగియగా.. నాలుగు టెస్టుల సిరీస్‌ని టీమిండియా 2-1తో చేజిక్కించుకున్న విషయం తెలిసిందే. దాదాపు 72 ఏళ్ల నిరీక్షణ తర్వాత ఆసీస్‌లో టెస్టు సిరీస్ గెలవడంతో భారత్ క్రికెటర్లు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. మ్యాచ్ ఆరంభం నుంచి భారత్ జట్టుకి మద్దతు తెలుపుతున్న 'భారత్ ఆర్మీ', అభిమానులు కేకలు, చప్పట్లతో ఆటగాళ్లలో ఉత్సాహం నింపగా.. తనని డ్యాన్స్‌తో ఇటీవల గేలి చేసిన ఆస్ట్రేలియా అభిమానులకి అదేరీతిలో బదులిస్తూ రిషబ్ పంత్ తొలుత కాలు కదిపాడు. ఆ తర్వాత.. వరుసగా కెప్టెన్ కోహ్లి, వైస్ కెప్టెన్ రహానె అతడ్ని అను కరించగా.. ఆఖరికి టీమిండియా మొత్తం ఆ డ్యాన్స్‌తో అభిమానుల్ని అల రించింది. అయితే.. అందరితో పోలిస్తే పుజారా మాత్రం.. ఎక్కువగా ఆ డ్యాన్స్ చేసేందుకు ఉత్సాహం చూపలేదు. కానీ.. సిరీస్‌లో టాప్ స్కోరర్‌గా నిలిచిన పుజారాకి 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్', 'మ్యాన్ ఆఫ్ ద సిరీస్' అవార్డులు లభించిన విషయం తెలిసిందే.

మహాత్ముని కలలను నిజం చేసిన స్వచ్ఛభారత్

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: మహాత్ముడు కలలు కన్న స్వచ్ఛ భారతాన్ని ప్రధాని నరేంద్రమోడీ ఆచరణలో అమలుచేసి చూపిస్తున్నారని శాసనమండలి సభ్యుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. నగరంలో సోమవారం స్వచ్ఛభారత్ మిషన్‌పై రీజనల్ అవుట్ రీచ్ బ్యూరో కేంద్ర సమాచార ప్రసార శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, దేశంలో పారిశుద్ధ్య శాతం 2014లో 35 శాతం ఉంటే దానిని 75 శాతంగా పెంచిన ఘనత మోడీదేనని అన్నారు. అదే విధంగా దేశంలో 530 జిల్లాలలో 73 లక్షల 18 వేల 613 సామూహిక మరుగుదొడ్లను, 8 కోట్లకు పైగా వ్యక్తిగత మరుగుదొడ్లను కేంద్రంలోని మోడీ నాయకత్వంలో నిర్మించడం జరిగిందని చెప్పారు. అధ్యక్షత వహించిన రీజనల్ అవుట్‌రీచ్ బ్యూరో కేంద్ర సమాచార, ప్రసార శాఖ సహాయ సంచాలకులు శ్రీనివాస మహేష్ మాట్లాడుతూ, 60 వేల కోట్ల రూపాయలను వెచ్చించి దేశవ్యాప్తంగా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని అన్నారు. ప్రతీ విద్యార్థి స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో పాలుపంచుకోవాలని కోరారు.



ఎన్ఎస్ఎస్ ఏయూ శిక్షణా శిబిరం కో-ఆర్డినేటర్ ఎన్ఎడి పాల్ మాట్లాడుతూ, గాంధీ ఆధ్వర్యంలో ప్రారంభమైన ఎన్ఎస్ఎస్ ఇప్పటి స్వచ్ఛభారత్‌లో పాలుపంచుకోవడం ఆనందకరమని అన్నారు. స్వచ్ఛ భారత్ ర్యాలీని ప్రారంభించిన శాసనమండలి సభ్యుడు గాదె శ్రీనివాసులునాయుడు మాట్లాడుతూ, దేశంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ఓ ఉద్యమంగా చేపట్టిన ఘనత నరేంద్రమోడీదేనని అన్నారు. ఈ సందర్భంగా జరిగిన చర్చలో ఐసిడిఎస్ స్పెషల్ ఆఫీసర్ సునంద, చీఫ్ మెడికల్ అధికారి డాక్టర్ కె హేమంత్, జయరాం, సత్యనారాయణ, స్వచ్ఛభారత్ అంబాసిడర్ పిఎల్‌కె మూర్తి తదితరులు పాల్గొన్నారు.

సంచలన వార్తా పత్రిక
లీడర్ విశాఖపట్నం సిటీ

ఫిబ్రవరి 12న హస్తినలో వివేకానందుని జయంతోత్సవాలు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: భారతీయతను ప్రపంచానికి చాటిన ఆధ్యాత్మిక, తాత్వికవేత్త స్వామి వివేకానంద 156వ జయంతి వేడుకలను దేశరాజధాని న్యూఢిల్లీలోని లోక్‌కళామంచ్ ఆడిటోరియంలో ఫిబ్రవరి 12న ఘనంగా నిర్వహించనున్నట్టు శిఖరం ఆర్ట్స్ థియేటర్స్ వ్యవసాపక కార్యదర్శి జి కృష్ణ తెలిపారు. విద్య, వైద్య, న్యాయ, సంఘసేవ, రాజకీయ, కళారంగాల్లో రాణిస్తున్న వారు ఈ అవార్డులకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అంతేకా కుండా సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనకు నృత్య కళాకారులనుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామన్నారు. ఈనెల 20లోగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 9494 523 562, 8464 097 221 నెంబర్లను సంప్రదించాలన్నారు.

విశాఖపట్నం | మంగళవారం 8-1-2019

8,9 తేదీలలో దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయాలి

యూనియన్ ప్రధాన కార్యదర్శి అప్పలరాజు



మాట్లాడుతున్న డి.అప్పలరాజు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆటో కార్మికులకు నష్టదాయకమైన ఎంవీ యాక్ట్ సవరణ బిల్లును రద్దు చేయాలని, పెంచిన ఆర్టీఓ చలాన చార్జీలు తగ్గించాలని, ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఆర్టీఓ, ఆర్టీసీ, పోలీస్ అధికారుల దాడులు ఆపాలని, నగరంలో ఆటోలకు పార్కింగ్ స్థలాలను కేటాయించాలని డిమాండ్ చేస్తూ 2019 జనవరి 8,9 తేదీలలో దేశవ్యాప్త సమ్మెలోకి వెళుతున్నాయి. ఈ సమ్మె ప్రచారం నిమిత్తం ఈరోజు రైల్వే స్టేషన్ ఆటో స్టాండ్ వద్ద సమావేశం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ ప్రధానకార్య దర్శి డి.అప్పలరాజు మాట్లాడుతూ నగరంలోని వేలాది మంది ప్రయాణీకులను ప్రతిరోజు సురక్షితంగా వారి వారి గమ్య స్థానాలకు చేరవేస్తున్నాం. స్కూల్ పిల్లలు, రోగులు, వృద్ధులు, మహిళలు ఇలా అన్ని తరగుతుల వారికి కోరిన చోటికి అతితక్కువ చార్జీలతో తీసుకువెళ్ళి మన సేవలు అందిస్తున్నాం. ప్రతిరోజు ఉదయం నుండి రాత్రి వరకు రెక్కలు ముక్కలు చేసుకొని సంపాదించిన సొమ్మును ఫైన్‌ల రూపంలో కాజేస్తున్నారు. కేంద్రంలో ని బీజేపీ, రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వాలు కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం తప్ప మన సంక్షేమం చూడటం లేదు. కార్పొరేట్ కంపెనీలైన ఓలా, ఊబర్ లాభాల కోసం ఆటో కార్మికులను బలి చేస్తున్నారు. ప్రమా దాలకు ఆటోలు కారణమట. ఎం.వి.యాక్టు సవరణ బిల్లు తెచ్చి మన మెడకు ఉరిబిగించే పనిలో ఉన్నారు. ఈ బిల్లు కనుక పార్లమెంట్‌లో అమలు అయితే ఆటో రంగానికి ముప్పు తప్పదు. కావున ప్రజా ఉద్యమాలు ద్వారా ఈ బిల్లును తిప్పికొట్టాలన్నారు కార్మిక, ఉద్యోగ, రైతు సమస్యలు పరిష్కారానికికై జరుగుతున్న ఈ దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని వీరు విశాఖ కార్మిక, ఉద్యోగులకు విజ్ఞప్తి చేసారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ కార్మిక వ్యతిరేక విధానాలు వీడకుండే రాబోయే ఎన్నికల్లో తగు గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

నగరమంతా స్వచ్ఛత ప్రతిబింబించేలా పారిశుద్ధ్యం

కమిషనర్ హరినారాయణన్



అధికారులకు సూచనలు ఇస్తున్న జీవీఎంసీ కమిసనర్ హరినారాయణన్

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : జీవీఎంసీ పరిధిలోని విశాఖ నగరమంతా స్వచ్ఛత ప్రతిబింబించేలా పారిశుధ్య పనులు నిర్వహించాలని కమిషనర్ హరినారాయణన్‌ఆదేశించారు. రెండవ జోన్ 13, 14, 15 వార్డులలో సోమవారం పర్యటించి పలు సూచనలు చేశారు. ప్రభుత్వ కంటి ఆసుపత్రి గెడ్డ, దుర్గాగణపతి దేవాలయం ప్రక్కనున్న కాలువ, శాంతిపురం గెడ్డ, గురుద్వార కూడలి గెడ్డ, గురుద్వార కూడలి ప్రజామరుగుదొడ్లను పరిశీలించారు. గెడ్డలలో మురుగు నీరు నిల్వ ఉండకుండా చూడాలని, చెత్తా చెదారాలు లేకుండా గెడ్డలను పరిశుభ్రం చేయాలని పేర్కొన్నారు. రోజువారి పారిశుధ్యం నిర్వహించే విధంగా పారిశుధ్య లోపాలు లేకుండా నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని కోరారు. మరుగుదొడ్లను నిబంధనల ననుసరించి నిర్వహించాలని స్వచ్ఛ సర్వేక్షణ్ బృందాలు పరిశీలనకు సంసిద్ధం చేయాలని ఆదేశించారు. స్వచ్ఛ సర్వేక్షన్ 2019 నిబంధనలు, సూచనలు మేరకు అన్ని కార్యక్రమాలు నిర్వహించామని, ప్రత్యక్ష పరిశీలన లో విజయం సాధించేలా చర్యలు తీసుకోవాలని కోరగా డస్ట్‌బిన్ ఫ్రీ వార్డులుగా తీర్చిదిద్దడానికి కార్యాచరణ రూపొందించాలని పేర్కొన్నారు. పర్యటనలో అసిస్టెంట్ కలెక్టర్ కె.దినేష్‌కుమార్, రెండవ జోనల్ కమిషనర్ పి.నల్లనయ్య, ఇ.ఇ వెంకటి, డి.ఇ శ్రీనివాస్, ఏ.ఇ శ్రీధర్, శానిటరీ సూపర్‌వైజర్ శ్యామ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు క్రిష్ణమూర్తి, నాయుడు తదితరులు పాల్గొన్నారు

8న నగరానికి కపిల్‌దేవ్ రాక

యువతను ప్రోత్సహించడమే లక్ష్యం
వైసీపీ నేత ఎంవీవీ సత్యన్నారాయణ



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎంవీవీ సత్యనారాయణ

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: యువతను క్రీడా రంగంలో ప్రోత్సహించేందుకు తమవంతు కృషిచేస్తున్నట్లు వైసీపీ నగర పార్టమెంట్ ని యోజకవర్గ సమన్వయకర్త ఎంవీవీ సత్యనారా యణతెలిపారు. గత40రోజులుగా టీ10 చాం పియన్‌షిప్ పేరిట నగరవ్యాప్తంగా వున్న ఏడు నియోజక వర్గాల్లో క్రికెట్ పోటీలు నిర్వహించిన విష యం విదితమే. ఈపోటీలు విజేతలు ప్రకటించేం దుకు, ట్రోఫీ అందించేందుకు ఇండియన్ క్రికెటర్ ము ఖ్య అతిధిగా హాజరవుతున్న వివరాలు తెలుపుతూ సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత డిసెంబరు ఒకటవ తేదీనుంచి ఈనెల 6వ నిరవదికంగా 7నియోజక వర్గాల్లో 500 మ్యాచ్‌లు నిర్వహించామన్నారు. ఈ పోటీలలో తూర్పుని యోజకవర్గం టీం ప్రధమంగా, పశ్చిమ,బీ మిలీ, గాజువాక టీంలు వరుసగా 2,3,4 స్థా నాలు కైవసంచేసుకున్నాయన్నారు. గెలుపొం దిన విజేతలకు ఈనెల 8వతేదీన గురజాడకళాక్షేత్రంలో కపిల్‌దేవ్ చేతులమీదుగా నగదు బహుమతి,ట్రోఫీ ప్రధానం జరుగుతుందన్నారు.స్వామి స్వరూపనంద, వైసీపీ నేతలు విజయసాయిరెడ్డి, బొత్స సత్యనారాయణ స్థానిక నియోజకవర్గాల వైసీపీ సమన్వ యకర్తలు అధికసంఖ్యలో క్రీడాభిమానులు పాల్గొం టు న్నారని తెలిపారు. క్రికెట్‌తో పాటు వచ్చేసంవత్సరం నుంచి కబాడీ పోటీలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రి కాగానే నగరవ్యాప్తంగా వున్న క్రీడా మైదానాలు అభివృద్ధి చేస్తామన్నారు.

జనసేనానితో ఉత్తరాంధ్ర నాయకుల భేటీ

జిల్లాల వారీగా పార్టీ పరిస్థితిపై ఆరా



జిల్లా నాయకులతో మాట్లాడుతున్న పవన్ కల్యాణ్

విశాఖపట్నం, న్యూస్ లీడర్: జనసేన అధ్యక్షులు పవన్ కల్యాణ్ విజయవాడలో రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన ముఖ్యనాయకులతో బేటీ అవుతున్నసంగతి తెలిసిందే. ఈమేరకు ఉత్తరాంధ్ర జిల్లాలైన విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలలకు చెందిన నాయకులతో కూడా వేర్వేరుగా సమావేశాలు ఏర్పాటుచేశారు. ఈమేరకు విశాఖ జిల్లా నుండి జనసేన నాయకులు బొలిశెట్టి సత్యనారాయణ, పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశాఖ అర్బన్, రూరల్ జిల్లాలో పార్టీ పరిస్థితిని వివరించారు.జిల్లాలో పార్టీకి మంచి ఆదరణ వుందని, ఇటీవల జనసేనపార్టీలోకి పలు ప్రాంతాల నుండివచ్చినవారి చేరికతో పార్టీ మరింత బలో పేతం అయిందని వివరించారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత తీసుకు వెళ్తున్నట్టు తెలిపారు.అలాగే రానున్న ఎన్నికల్లో పార్టీపరంగా అవలంభించాల్సిన వ్యూహాలు గురించి చర్చించారు. ఒక వైపు ప్రభుత్వ వ్యతిరేక విధానాలు ఎండగడుతునే, మరో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషిచేసే దిశగా అడుగులు వేయాలని ఈ సందర్భంగా పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ జిల్లా నాయకులను కోరారు. విజయనగరం జిల్లాకు చెందిన నాయకులు కూడా పలు విషయాలు పవన్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కారణంగా అధికారుల పాలనను రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసేన నాయకులు పాల్గొన్నారు.

బెల్లం రైతులను ఆదుకోవాలి

సీపీఎం నేత నర్సింగరావు




విశాఖపట్నం,న్యూస్‌లీడర్: చెరుకు పం డించి బెల్లం తయారుచేస్తున్న రైతుల ను వ్యాపా రస్తులుగా పరిగణిస్తున్న ప్రభుత్వ విదానాన్ని విడనాడి బెల్లం రై తులను ఆదుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు సిహెచ్ నర్సిం గరావు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం తూర్పుప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఆద్వర్యంలో ప్రధానకార్యాల యంలో ప్రజాభిప్రాయసే కరణ కార్యక్ర మాన్ని ఏర్పాటు చేశారు. ఈసమావేశా నికి తమ నిరసన తెలుపుతూ వినతి పత్రం ఇవ్వడానికి వచ్చినరైతులకు సంఘీబావం తెలుపుతూ ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లో ఉత్తరాంధ్రా, చిత్తూరు, ఉభయగాదావరి జిల్లాల్లో రైతులు విస్తారంగా చెరుకు పండిస్తున్నాం న్నారు. అయితే విద్యుత్ రాయితీల విషయంలో ప్రభుత్వం బెల్లం క్రషర్లను పరిశ్రమలుగా బావించి ఫిక్సిడ్ చార్జ్ కిలోవాట్‌కు రూ.30, యూనిట్ చార్జ్‌రూ.3. 70పైసలు గా వసూలుచెయ్యడం దారుణమన్నారు. హార్టీకల్చర్ రైతులకు జీవో39 జారీచేసి మొ త్తం బకాయిలు మాఫీ చేస్తూ, ఉచిత విద్యుత్ఇస్తూ జారీ చేసింది. ఇదే పద్దతిలో బెల్లం రైతులను కూడా ఆదుకో వాలన్నారు. బెల్లం రైతులతో నినాదాలు చూస్తూ ర్యాలీగా వెళ్ళి ఏపీ ఎలక్ట్రసిటీరెగ్యులర్ కమీషన్ చైర్మన్ భవానిప్రసాద్‌కు వినతిపత్రం అందించారు. ఈప్రజాభి ప్రాయసేకరణలో వక్తలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డు శ్వేతపత్రంలో విద్యుత్ అంశంపై పొందుపరిచిన అంశాలు తప్పుగా అభివర్ణించారు. ఎల్ఈడి బల్బుల వాడకంలో మిగులు విద్యుత్, నగదు ఆదా, బల్బుల పంపిణీ తదితర అన్ని అంశాల్లో ప్రభుత్వం అసత్యాలు చెబుతోందన్నారు. ఈకార్యక్రమం లో శోభా హైమావతి, సభ్యులు పి రఘు, పి రామ్ మోహ న్ అధికసంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు.

9న కాపు కళ్యాణ మండపానికి శంకుస్థాపన




గోపాలపట్నం, న్యూస్‌లీడర్: 66వ వార్డు పద్మనాభనగర్‌లో ప్రభుత్వవిప్ విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే సహకారంతో ఏర్పాటు చేస్తున్న కాపు తెలగ బలిజ కళ్యాణ మండపానికి శంకుస్థాపన చేయడానికి రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావు పార్లమెంట్ సభ్యులు అవంతి శ్రీనివాసరావు శాసనసభ్యులు పంచకర్ల రమేష్‌బాబు స్థానిక శాసనసభ్యులు పి గణబాబు పాల్గొంటారని గోపాలపట్నం శ్రీ కృష్ణదేవరాయ కాపు తెలగ బలిజ సేవా సంఘం సభ్యులు విలేకర్ల సమావేశంలో తెలియజేశారు. కార్యక్రమానికి నగర సోదరులు అందరూ తమ కుటుంబ సభ్యులతో హాజరు కాగలరని తెలిపారు. అనంతరం జరుగు కార్యక్రమాలను సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు గండ్రెడ్డి పెదబాబు, కార్యదర్శి కంపర సత్తిబాబు, మేడిది రాజశేఖర్, వలిరెడ్డిశ్రీను, నవీన్, కంపర చినకోటి, కంచిపాటి నాగరాజు, మజ్జారి శ్రీను, టిడిపి అధ్యక్షుడు నారిపిన్ని సత్తిరాజు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా యోగా అసోసియేషన్ అధ్యక్షురాలిగా శిష్టా శ్రీలక్ష్మి



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: జిల్లా యోగా అసోసియేషన్ ఎన్నికలు సోమవారం మహారాణి పేట కార్యాలయంలో నిర్వహించారు. ఈఎన్నికల్లో శిష్టా శ్రీలక్ష్మి అధ్యక్షురాలిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అంతేకాకుండా గౌరవ అధ్యక్షుడిగా కె.ఎ.రాజు. ప్రధాన కార్యదిర్శగా ఎం.కిరణ్‌కుమార్, ఉపాధ్యక్షుడిగా రవిశ్రీనివాస్, రాపర్తి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శులు గా జి.రమణమూర్తి, యు.రామారావు, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా సిహెచ్.వి. రమేష్, ఎన్.శ్రీనివాసరావు, కోశాధికారిగా జెడి చక్రవర్తి ఎన్నికయ్యారు. అనంతరం శ్రీలక్ష్మి సభ్యులందరికి ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో యోగా ప్రాచుర్యానికి తనవంతు కృషి చేస్తానని చెప్పారు.

గౌరీ సేవా సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



గోపాలపట్నం, న్యూస్‌లీడర్: 66వ వార్డు కొత్తపాలెం గౌరీ సేవా సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయింది. అధ్యక్షుడిగా పి రమేష్, కార్యదర్శిగా ఎస్ రవి, ఇతర సభ్యులు ఎన్నుకోబడ్డారు. ఎన్నికైన నూతన కార్యవర్గం ఎమ్మెల్యే గణబాబుని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. వారిని అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు బొడ్డేటి విజయ్ కుమార్, దేశం నాయకులు దాడి వెంకట రమేష్, స్థానిక నేతలు పాల్గొన్నారు.

రజకులను ఎస్సీలో చేరుస్తాం

రాష్ట్ర బీసీ అధ్యయన కమిటీ అధ్యక్షుడు జంగా కృష్ణమూర్తి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జంగా కృష్ణ మూర్తి

ఎన్ఏడీ,న్యూస్‌లీడర్ రజకులను ఎస్సీల్లో చేరుస్తామని రాష్ట్ర బీసీ అధ్యయన కమిటీ అధ్యక్షుడు జంగా కృష్ణ మూర్తి పేర్కొన్నారు .ఈ మేరకు సోమవారం స్థానిక జీవీఎంసీ 67 వార్డ్ రజక కాలనీ లో పర్యటించారు .ఈ సందర్భంగా విరివిగా కాలనీలో ప్రతి గడప గడపకు వెళ్లి రజకుల యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు .ఈ సందర్భముగా అయన మాట్లాడుతూ నాలుగున్నరేళ్లలో చంద్రబాబు దోపిడీ 6.17 లక్షల కోట్లు చేసారని అన్ని కులాలవారికి అన్యాయాయం చేసారని ఎద్దేవా చేశారు .రాష్ట్రంలో సీఎం చంద్రబాబు పాలనలో సాగించిన అక్రమాల విలువ మొత్తం కోట్లు దాటిపోయిందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత ఇటీవల కుండబద్దలు కొట్టినట్లుగా చెప్పారన్నారు .ఇప్పటికే ఈ అధ్యయన కమిటీ ద్వారా రాష్ట్రంలో సందర్శించి రజకుల్లో బీసీల్లో సమస్యలు గుర్తించామని వాటి సత్వర పరిరక్షణ కొరకు పార్టీ అధినేత జగన్మోహన్రెడ్డి ద్రృష్టికి తీసుకెళ్లి వైఎస్సార్ సీపీ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే వారి సమస్యలను వెనువెంటనే పరిష్కరిస్తామని పేర్కొన్నారు .ముఖ్యముగా రజకులను ఎస్సీలో చేర్చి వారికీ వారి పిల్లలకు .ఉచిత విద్య ఉచిత వైద్య సౌకర్యం కల్పిస్తామని .పేదవారి పిల్లలు బడికి వేళ్ళు పిల్లలకు ఏడాది కి 15 వేలు ఇస్తామన్నారు.ఈ సందర్భంగా రజకులు బిసి సంఘాల నేతలు బిసి అధ్యాయన కమిటీకి పూల మాలతో సత్కరించి అభినందించారు .ఈ కార్యక్రములో మాజీ మంత్రి హెచ్‌బి నర్సిగౌడ్ మాజీ ఎంపీ చిమట సాంబు అవ్వారు ముసలయ్య సుగు మంచుపల్లి రంగన్న తొండ మల్ల పుల్లయ్య అంగేరేకుల అది సేసు పక్కి దివాకర్ సమన్వయ కర్త ,కర్ణాట ప్రభాకర్ లోగిడి జయన్న, కుందుర్తి గురవాచారి ,వార్డుల అధ్యక్షులు చుక్క ప్రసాదరెడ్డి, జియ్యాని శ్రీధర్ , దొడ్డి కిరణ్ ,వైస్సార్సీపీ నగర ప్రచార కార్యదర్శి బి ఎస్ కృష్ణ (ఆల్ఫాకృష్ణ),దొడ్డి సతీశ్ , పేడాడ అధిక సంఖ్యలో మహిళలు స్థానికులు పాల్గొన్నారు .

ప్రమాద బాధితులకు మెరుగైన వైద్యం అందించాలి

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ పరవాడ జవహర్‌లాల్ నెహ్రూ ఫార్మాసిటీ (జెఎన్‌పిసి) లారస్ ల్యాబ్ యూనిట్ -1లో ఆదివారం రాత్రి జరిగిన ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపి, తీవ్ర గాయాలపాలై ఆసుపత్రిలో ఉన్న 6 గురికి మెరుగైన వైద్యం అందించాలని సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ (సిఐటియు)జిల్లా నాయకులు వి.వి.శ్రీనివాసరావు జిల్లా ప్రధాన కార్యదర్శిజి.కోటేశ్వరరావు డిమాండ్ చేసారు అత్యంత ఆధునికత, భద్రతను పాటిస్తున్నామని చెబుతున్న లారస్ ల్యాబ్‌లో ప్రమాదాలు జరగభద్రతా ప్రమాణాల డొల్లతనాన్ని తెలియజేస్తోంది. ఈ ప్రమాదంలో గేదెల సురేష్, కిమిడి సత్యన్నా రాయణలు తీవ్ర గాయాలు కాగా, బత్తుల శేఖర్, పెద్దాడ గోవింద్, చక్కారు పవన్ కుమార్‌లకు కాలిన గాయాలతో గాజువాక, షీలానగర్‌లోని ప్రైవేటు ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నారు. గతంలో ఇదే ఫార్మా కంపెనీలో రియాక్టర్ పేలి ఒక కార్మికుడు మృతి చెందాడు. జెఎన్‌పిసిలో ఏదో ఒక పరిశ్రమలో ప్రమాదాలు జరగడం నిత్యకృత్యంగా మారింది. ఈ ప్రమాదాల్లో కార్మికులే క్షతగాత్రులుగా మారుతున్నారు. ప్రమాదం జరిగినప్పుడు తూ. తూ మంత్రంగా వైద్యం చేయించి తరువాత కార్మికులను గాలికొదిలేస్తున్నారు. అనేక మందికి కార్మిక సంఘాలు కలుగజేసుకుంటే గానీ సరైన వైద్యం కూడా అందించడంలేదు. యాజమాన్యాలు ప్రమాణాలు, తీసుకోవల్సిన జాగ్రత్తలు తీసుకోకపోవడం, నాశిరకం మిషనరీ తదితరాలు కూడా కొన్ని ప్రమాదాలకు కారణమని నేవేదికలు తెలిపినా వీటిపై ప్రభుత్వంగానీ, యాజమాన్యం గానీ సరైన చర్యలు తీసుకోవడంలేదు. దీంతో నిత్యం ప్రమాదాల మయంగా ఫార్మాసిటీ తయారయ్యింది. గత వారంలో ఇదే ఫార్మాసిటీలో ఫెలాంక్స్ కంపెనీలో భారీ పొగతో విషవాయువులు విడుదలైతే చుట్టుప్రక్కల ఉన్న తానాం, తాడి, తదితర గ్రామాల ప్రజలు భయాందోళనతో పరుగులు తీశారు. ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ తక్షణమే ఈ ప్రమాదంపై సమగ్ర విచారణ జరపాలని, తీవ్ర గాయాల పాలైన ఆరుగురు కార్మికులకు తొందరగా కోలుకునే విధంగా మెరుగైన వైద్యం అందించాలని, ఈ కాలంలో పూర్తి జీతాలు చెల్లించాలని, యాజమాన్యం భద్రతా చర్యలు పాటించాలని సిఐటియు విశాఖ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది

బాలల హక్కులకు విఘాతం కలిగించ వద్దు

జిల్లా సీనియర్ సివిల్ జడ్జి దామోదరరావు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: బాలల హక్కులను కాలరాసే అధికారం ఎవ్వరికి లేదని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, జిల్లా సీనియర్ సివిల్‌న్యాయమూర్తి ఎస్. దామోదరరావు అన్నారు. నగరంలోని 72వవార్డు వెంకటాద్రినగర్‌లో కన్నతల్లి సుజాత, సవతి తండ్రి కిరణ్‌కుమార్ చేతిలో హింసించబడి తీవ్రగాయాలతో కెజిహెచ్ పిల్లలవార్డులో చికిత్సపొందుతున్న పదకొండేళ్ల కుమార్తెను జిల్లా న్యాయసేవాధికార సంస్థ, కార్యదర్శి, న్యాయమూర్తి దామోదరరావు, సీఆర్‌పిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు గొండు సీతారాం, జిల్లా ఫోరం, మానసిక సలహామండలి కన్వీనర్ డాక్టర్ బి రమేష్, జిల్లా అధ్యక్షుడు పి సత్యకుమార్, రాష్ట్రకార్యవర్గ సభ్యురాలు బి శకుంతల తదితరులు సోమవారం ఆసుపత్రిలో బాలికను కలిసి పరామర్శించారు. అనంతరం కెజిహెచ్ ఆర్ఎంఓ డాక్టర్ కెఎస్ఎల్‌జి శాస్త్రి, పిల్లల విభాగ వైద్యులు వేణుగోపాల్‌నుంచి బాలిక ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి దామోదరరావు మాట్లాడుతూ పిల్లల స్వేచ్ఛను హరించడం దుశ్చర్యగానే భావిస్తారన్నారు. తల్లిదండ్రులు కొన్ని చర్యలను విడనాడాలన్నారు. లేకుండే శిక్షలు తప్పవని గుర్తుచేశారు.పిల్లలను పెంచే భారాన్ని చేపట్టలేకపోతే చైల్డ్‌లైన్, చైల్డ్‌రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం, డిఎస్ఎస్ఎ స్త్రీ శిశు సంక్షేమ శాఖ దృష్టికి తీసుకొస్తే పరిశీలన జరిపి పెంపకం బాధ్యతను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే అవకాశముందన్నారు. సీఆర్ పిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు గొండు సీతారాం మాట్లాడు తూ సవతి తండ్రి, కన్నతల్లి చేతి లో రక్తమోడేలా కర్రతో కొట్టి చిత్రవధలకు గురిచేసిన బాలి కను దృష్టిలో ఉంచుకుని హత్య కేసుగా భావించి, పోలీసులు కఠిన శిక్షలు పడేలా వివి ధ సెక్షన్లు నమోదు చేయాలని డిమాండ్ చేసారు. బాలిక అమ్మమ్మకు ఓదార్చారు., బా లికను మానసిక వైద్యుల పర్యవేక్షణలో ధైర్యాన్ని నూరి పోసే చర్యలు తీసుకుంటామన్నారు. సీఆర్‌పిఎఫ్ మహిళా కో కన్వీనర్ జి.స త్యవతి, ఉపాధ్యక్షుడు తిర్లంగి హరి, ప్రధాన కార్యదర్శి జి.వి.కుమార్, కార్య దర్శి కె.ఎల్లయ్య, సహాయ కార్యదర్శి పాలకొల్లు శేఖర్, కె.రుక్మిణి తదితరులు పాపను పరామర్శించారు.

రంపా ఎయిర్‌కాన్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి


యూనియన్ ప్రధాన కార్యదర్శి సింహాచలం



ధర్నా చేస్తున్న కాంట్రాక్ట్ వర్కర్లు

విశాఖపట్నం,న్యూస్‌లీడర్: రైల్వే కాంట్రాక్టు వర్కర్ల కష్టాన్ని దోచేస్తున్న రంపాఎయిర్‌కాన్ సంస్థ యాజమాన్యంపై చర్యలు తీసుకుని వర్కర్లకు న్యాయం చేయ్యాలని ఈస్ట్‌కోస్ట్ రైల్వే కాంట్రాక్టు వర్కర్ల యూనియన్ ప్రధానకార్యధర్శి ఎన్ సింహాచలం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సిఐటియూ ఆద్వర్యంలో పందిమెట్ట సెంట్రల్ లేబర్ ఆఫీసు వద్ద నిరసన వ్యక్తంచేసి అనంతరం అధికారులకు వినతి పత్రం ఇచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కాంట్రాక్టరు జిఎస్అండ్ఐఎస్ 2017 డిసెంబరు నెల వేతనాలు ఇవ్వకపోగా, ప్రస్తుత కాంట్రాక్టరు రంపాఎయిర్‌కాన్ యాజమాన్యం 2018 నవంబరు, డిసెంబరు నెలల జీతాలు చెల్లించలేదన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి న్యాయం చేయ్యాలని కోరారు. ఈకార్యక్రమంలో జీవీజీ రాజు,హరనాథ్, జి రామారావు తదితరులు పాల్గొన్నారు.

పది విద్యార్థులకు ఆల్‌ఇన్‌వన్ పంపిణీ



విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న సభ్యులు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు సమీస్తున్న తరుణంలో విద్యార్థుల సౌకర్యార్ధం ఆల్‌ఇన్‌వన్ పుస్తకాలను మనం సమాజ సేవాసమితి, శ్రీవెంకటేశ్వర బుక్‌డిపో సంయుక్త ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ పుస్తక పంపిణీ కార్యక్రమాన్ని అల్లిపురం దేవాంగుల వీధిలో వున్న శ్రీనిధి ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఆవరణలో పంపిణీ గావించారు. ఈసందర్భంగ మనం సమాజ సేవాసమితి అధ్యక్షులు చామన విశ్వేశ్వరరావు మాట్లాడుతూ గడచిన ఐదు సంవత్సరాలుగా చేస్తున్న సమాజ సేవా కార్యక్రమాలు వివరించారు. డాబాగార్డెన్స్ శ్రీ వెంకటేశ్వర బుక్‌డిపో అధినేత తవ్వా వెంకట రమణమూర్తి మాట్లాడుతూ మనం సమాజసేవా సమితి విద్యార్ధులకు చేస్తున్నసహాయ సహకారాలకు అండగా వుంటున్నామని చెప్పారు. సుమారు 50మంది విద్యార్ధులకు ఈ ఆల్ ఇన్ వన్ పుస్తకాలు పంపిణీ చేసినట్టు వివరించారు. హెచ్ హరిలక్ష్మి, ఎం, రవీంద్రనాద్, డి హరనాథ్ విద్యార్ధులకు దిశ నిర్దేశం చేశారు. శ్రీనిధి ఇంగ్లీష్ మీడియం స్కూల్ అధినేత పిళ్లారాము మాట్లాడుతూ 'మనం' సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎల్ కళ్యాణి, ఈశ్వరరావు, శ్రీనివాస్, పెద్దసంఖ్యలో విద్యార్ధులు పాల్గొన్నారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్

ఎడిటోరియల్

పంచాంగం

శ్రీ విళంబి నామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంత ఋతువు, పుష్య మాసం, శుక్ల పక్షం

విదియ ప.11-54 వరకు
శ్రవణం రా.11-41 వరకు
వర్జ్యం (మర్నాడు సూ.ఉ.ముందు)
తె.4-12 నుండి 6-01 వరకు
దు.ము: ప. 8-41 నుండి 9-35 వరకు
పు.దు.ము. రా. 10-40 నుండి 11-46 వరకు
రా.కా. మ. 2-42 నుండి 4-24 వరకు

దొందూ దొందే

క్రమక్రమంగా ఆంధ్రప్రదేశ్‌లో 'రాజకీయ రణరంగం' పతాక స్థాయికి చేరుతోంది. రాజకీయాల్లో ఎత్తులు, పై యెత్తులు మామూలే. కానీ, ఇక్కడ పరిస్థితులు మారిపోయాయి. రోజురోజుకీ వాతావరణం ఉద్రిక్తంగా మారుతోంది. ముందు ముందు దాడులు, ఎదురుదాడులతో రాజకీయం మరింత ఉద్రిక్తం కాబోతోంది. 'ఫినిష్ అయిపోతారు..' అంటూ చంద్ర బాబు చేసిన హెచ్చరిక, అంతకు ముందే 'ఆంధ్రప్రదేశ్‌లో అసలు సిసలు రాజకీయం మొదలవుతోంది..' అంటూ బీజేపీ జాతీయస్థాయి నేతలు చేసిన ప్రకటన.. వెరసి, కొత్త అనుమానాలకు తావిస్తుండడం గమనార్హం. ఎన్డీయే నుంచి టీడీపీ బయటకు వచ్చిన సమయంలోనే, బీజేపీ జాతీయస్థాయి నేతలు.. ఆంధ్రప్రదేశ్‌లో 'రాజకీయ రణ రంగం'పై సంకేతాలు ఇచ్చారు. అప్పటిదాకా టీడీపీతో అంటకాగిన బీజేపీ, అక్కడి నుంచే చంద్రబాబు సర్కార్‌పై అవినీతి ఆరోపణలు చేయడం షురూ చేసింది. మరోపక్క, అప్పటివరకూ బీజేపీపై ఈగ కూడా వాలనివ్వని టీడీపీ, ఆ తర్వాత నుంచే బీజేపీ నేతల్ని అడ్డుకోవడమూ మొదలు పెట్టింది. సార్వత్రిక ఎన్నికలకు రంగం సిద్ధమవుతున్న వేళ, రెండుపార్టీల మధ్యా యుద్ధ వాతావరణం కన్పిస్తోందంటే.. తెరవెనుక 'సూత్రధారులు' ఎంత పక్కాగా, ఈ రాజకీయ రణ రంగానికి స్క్రీన్ ప్లే రచించారో అర్థం చేసుకోవచ్చు.సాక్షాత్తూ ముఖ్యమంత్రి, 'ఫినిష్ అయిపోతారు' అని చెప్పడమంటే, చాలా తీవ్రంగా పరిగణించాల్సిన అంశం. రాష్ట్రాధినేత అయిన ముఖ్య మంత్రే అలా వ్యాఖ్యానించారంటే, రాష్ట్రంలో ప్రజల భద్రతకు భరోసా ఇచ్చేదెవరు.? చంద్రబాబు, బీజేపీతో విడిపోయాక.. టీడీపీ ఎంపీలు, ఢిల్లీలో ఆందోళనలు చేశారు. ఢిల్లీ పోలీసులు, సదరు ఎంపీల్ని అరెస్ట్ చేశారు కూడా. బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా, తిరుపతికి వస్తే, ఆయన కాన్వాయ్‌పై దాడికి యత్నించారు టీడీపీ నేతలు. ఏపీ బీజేపీ అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణపై పలుమార్లు దాడికి టీడీపీ కార్యకర్తలు యత్నించిన విషయం విదితమే.ప్రజాస్వామ్యంలో 'ఆందోళన - అడ్డగించడం' అనేది కూడా ఓ నిరసన మార్గమే. చంద్రబాబు కాన్వాయ్‌కి కాకినాడలో బీజేపీ నేతలు అడ్డుపడటం కూడా అలాంటిదే. కాన్వాయ్‌లోని అత్యంత భద్రతతో కూడిన బస్సులోంచి దిగి చంద్రబాబు, బీజేపీ నేతలతో పంచా యితీ పెట్టుకున్నారు, వార్నింగ్ కూడా ఇచ్చారు. అంటే, ఇక్కడ చంద్ర బాబు 'ఇన్‌టెన్షన్' క్లియర్‌గా కన్పిస్తోంది. చంద్రబాబు డైరెక్షన్‌లో, టీడీపీ నేతలే.. బీజేపీ ముఖ్య నేతలపై దాడులకు యత్నిస్తున్నారు.మొత్తంగా చూస్తే, ఇదంతా టీడీపీ - బీజేపీ కలిసి ఆడుతున్న 'డ్రామా'లా కన్పిస్తోంది తప్ప, రెండు పార్టీల మధ్యా నిజంగానే 'ఆధిపత్య పోరు' వుందనిపించదు. రెండు రాజకీయ పార్టీలూ ఆంధ్రప్రదేశ్‌లో అలజడి సృష్టించి రాజకీయ లబ్దిపొందాలని చూస్తున్న దరిమిలా, రాష్ట్ర ప్రజలు పరిస్థితుల్ని ఇప్పుడిప్పుడే మరింత లోతుగా అవగతం చేసుకుంటున్నారు.నాలుగేళ్ళలో అవినీతి జరిగితే, దానికి ఈ రెండు పార్టీలూ బాధ్యత వహించాల్సిందే.

రీడింగ్ రూమ్

తెనాలిలో అజోవిభో -సాహిత్య నాటక సంక్రాంతి



రామతీర్థ
9849200385

పెద్ద పండుగకి పది రోజులు ముందరే, తెనాలికి సాహిత్య నాటక సంక్రాంతి తీసుకువచ్చాయి అజోవిభో ఫౌండేషన్ 3 నుంచి 6 జనవరి వరకూ నిర్వహిస్తున్న సభలు, ప్రదర్శనలు. ఇరవై ఆరేళ్లుగా ఏక బిగిన, కొత్త కథలను నాటికలుగా మార్చి ప్రదర్శించే కళను ప్రోత్సహిస్తూ, అటు కథల నాటికీకరణను, అలాగే, వాటిని రంగస్థలానికి ప్రదర్శన యోగ్యంగా మలుచుకునే నాటక ప్రజ్ఞను గుర్తిస్తూ, అజోవిభో ఫౌండేషన్ ఔత్సాహిక నాటక సమాజాలకు, ఒక లక్ష్యంగా, ఒక ఆలంబనగా నిలుస్తున్నది. అప్పా జోశ్యుల సత్యనారాయణ గారి పూనిక స్థిరమైన ఎదు గుదలకు, సార్థక పరివ్యాప్తికి దారి తీసింది అన్నది ఈ పావు శతాబ్ది పై బడ్డ కృషి చెప్పే మాట. వారితో కలిసి ప్రతిభావంతమైన బృందాలు పని చేస్తున్నా, ఇవి ఇలా జరగాలి అన్న భీష్మ గరిమ వారికే చెందుతుంది. జీవన సాఫల్య పురస్కారం, విశిష్ట సాహితీ వేత్త గౌరవం, సరిలేరు నీకెవ్వరూ గుర్తింపు, ముచ్చటగా మూడు సాయంత్రాల సభా పర్వాలు కాగా, వెంటనే ప్రతి రోజూ, ఎంపిక చేసిన నాటికల ప్రదర్శన, అలాగే ఉదయం, సాయంత్రం అవార్డ్ స్వీకర్త కృషి వివరాలు, విశేషాలతో కూడిన సదస్సులూ, పలు కార్యక్రమ సంపన్నంగా, నాలుగు రోజులూ గడిచిపో వడం ఒక పద్ధతి. ముగ్గురి కృషి సమీక్షగా, విడుదల చేసే ఉత్సవ సంచిక, పుస్తక ఆవిష్కరణలు, సాహిత్య నాటక రంగాల ప్రముఖులను నుఒక్క చోట చేరుస్తాయి. ఈ సమన్వయాన్ని జాగ్రత్తగా నిర్వహిస్తున్నది ఈ ఫౌండేషన్.

ఈ ఏడాది డా. మొదలి నాగభూషణ శర్మ జీవన సాఫల్య పురస్కారం స్వీకర్త. రంగస్థలమే కేంద్ర బిందువుగా, నాటక దర్శకత్వం, నాటక రచన, నాటకీ కరణ, నాటకానువాదం, జరిపిన ప్రతిభావంతులు వీరు. ఎనభై రెండేళ్ల వయసులో, నాటక రంగానికి సంబం ధించి, నాటకం అయే సాహిత్యానికి సంబంధించి ప్రపంచ నాటక రంగాన్ని ఎరిగిన పుష్కలమైన వనరు శర్మ గారు. తన నాటకం "ప్రజానాయకుడు ప్రకాశం" తెలుగు విశ్వ విద్యాలయం పురస్కారం పొందగా, తన నాటక రంగ కృషికి "ఎన్టీఆర్ నాటక రంగ అవార్డ్" 2013లో వీరికి ప్రకటించారు. షేక్స్పియర్, మొదలుకుని బ్రెక్ట్ , తరువాతి ప్రయోగాత్మక పాశ్చాత్య రంగస్థలి పై వీరికి గల ధిషణ, ప్రదర్శనా పాటవం ఎన్నదగినది. సంస్కృత, ఇంగ్లీష్ నాటకాలకు దర్శకత్వం వహించిన భారతీయ నాటక ఒరవడి ఎరిగిన పెద్దలు. డెబ్బై పైగా వీరి నాటక రచనలు, అనువాదాలు, నాటకీకరణలు, ఉండగా, తెలుగు సాహిత్యం - గాంధీజీ ప్రభావం, లోచన మొదలగు వ్యాస సంపుటాలు వెలువరించి, నూరేళ్ళ తెలుగు నాటక రంగం, వ్యాస సంకలనానికి సంపాదకులుగా కూడా వ్యవహరించారు. నాటకంలో దర్శకుడు అంటే దేశికుడు ఒకప్పటి భారతీయ నాటక సాంప్రదాయంలో అని చెప్పే విశాల దృష్టి సంపన్నులు, నాటక కళా పారంగతులు శర్మ.

విశిష్ట సాహితీ వేత్త పురస్కారం అందుకుంటున్న నగ్నముని, తెలుగు సాహిత్యంలో చిరపరిచిత సృజన శీలి, కవిగా తన ప్రస్థానం మొదలై, దిగంబర కవిత్వోద్యమ ముఖ్యులుగా, విరసం వ్యవస్థాపక సభ్యుల్లో ఒకరుగా ఉన్నారు. నగ్నముని కథలు, తరువాత దేశవ్యాప్త ఎమర్జెన్సీలో విలోమ కథలు, దీవి సీమ తుఫాను విధ్వంసం పై "కొయ్యగుర్రం" దీర్ఘకవిత, అటుపై 'మాలపల్లి' నాటకీకరణ, 'కారణం' నాటక కర్తగా, 'ఆకాశదేవర' పెద్ద కథ రాసిన వారిగా, పౌర సమాజ స్వరంగా, ప్రఖ్యాతులు. 'గ్లోబల్ సందర్భంలో' అంటూ వీరి రచనలపై పరిశీలనలు వెలువడ్డాయి. ఎమర్జెన్సీ సంబంధిత సాహిత్యం అంటూ దేశ వ్యాప్తంగా వెలువడితే, అందులో నగ్నముని విలోమ కథలు ప్రముఖ స్థానంలో ఉంటాయి. కవిత్వ పరంగానూ విలక్షణ స్వరం అయిన ఆధునిక చింతనుడైన ఈ అక్షర సాధకుడికి ప్రకటితమైన పురస్కారం కూడా, నగ్నముని లాగే విలువైనది.

"సరిలేరు నీకెవ్వరూ", ఒక రంగంలో ప్రామాణికమైన ప్రతిభ, కృషికి, ఇచ్చే గుర్తింపు. చిత్రకళ ఆలోచనలను ఒక డైమెన్షన్ పెంచుతుంది. సంక్లిష్టమూ చేస్తుంది. భారతీయ సంప్రదాయం, దేవీ దేవతా మూర్తుల చిత్రాలు తమ వర్ణ కోణంలో ఎంతలా భిన్నంగా చెప్పగలిగితే అంత కొత్త గుర్తింపు వస్తుంది. ఆ కోవలో రాయన గిరిధర్ గౌడ్, చిత్రకళాశాస్త్రంలో విద్యాధికుడు, నిత్య సాధకుడు. బహుళ సంపన్నమైన భారతీయ సమాజం, చిత్ర కారుడికి, శాశ్వత ప్రేరణ. ఆ మూలాల పట్ల నిరతమైన శ్రద్ధ, ఆసక్తీ, గిరిధర్ ధారాచిత్ర వాహిక గా వేసిన దశావతారాలు, గ్రీష్మ గణపతి కోవలో ఆరు రుతువుల గణపతులు, బుద్ధ, అమ్మ వంటి చిత్ర చయనికల్లో గోచరిస్తాయి. అయితే ఒక చిత్రకారుడు, తనకంటూ వెతుక్కోవలసిన ఒక రంగుల అభివ్యక్తి వెతుకులాటలోనే ఉండాలి. అవి పికాసో వేసిన మ్యూరల్స్ లా ఒక యుద్ధ బీభత్స వర్ణాలుగా గుయెర్నికాలు కావచ్చు. ఉత్తమ కవితలకు ఉన్నత వర్ణతాండవాలు కావచ్చు. గిరిధర్ గౌడ్ కుంచే అద్దంలో కనిపించడానికి కొండంత కళా పూర్ణ ఆకాశాలు ఉన్నాయి. ఆ అంచనాలను ఆయనకు తెలిపిదే, ఈ గుర్తింపు పురస్కారం.

కథలో నాటకీయత (మెలోడ్రామా) ఇతివృత్తాన్ని దాటిన అతివృత్తంగా మారడం. సంభాషణల్లో పాత్రలు, తప్పులు పలకడం.(ఉదాహరణకు - 'హర్ష రుతువు' (సింహప్రసాద్ కథ కి నాటకీకరణ)లో పెద్ద కొడుకు పాత్ర - మేము ఎక్కువయామా ఈ పరాయి దానికన్న - అంటాడు - నిజానికి తాము తక్కువ అయామన్నది చెప్పాలని ఉద్దేశం).ఇలాంటివీ రెండు మూడు ఉన్నాయి ఈ ప్రదర్శనలో. రెండో నాటకం 'కిస్సా కుర్సీకా' (మంత్రవాది మహేశ్వర్ కథకి నాటికీకరణ) నటరాజ ప్రార్థనలో - కొత్తదనం కోసం పాడిన చరణంలో "కళాస్పదా" అని నటరాజ సంబోధన ఉన్నది. ఆస్పదుడు/ ఆస్పదురాలు అంటే అర్హమైన వారు అని అర్థం. భారతీయ సంప్రదాయం ప్రకారం, కళలకు మూలమే నటరాజు కాగా నటరాజుని కళలకు అర్హమైన వాడు అని సంబోధించడం అసంగతం. మూడో నాటిక 'కలుపుమొక్కలు' - (శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి ప్రఖ్యాత కథకి, అదే పేరుతో నాటికీకరణ) నాటకీకరణ చేసిన వారు తీసుకున్న స్వాతంత్ర్యాల మేరకు ప్రదర్శన బలహీన పడినా, శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి గారు, దశాబ్దాల కిందట రాసిన కథలో చూపిన బలం వల్ల ప్రదర్శనలో కాస్త నిలదొక్కుకున్నది. రెండో రోజు నాటికలలో "కొత్త దేహం" (జంధ్యం వెంకటేష్ బాబు కథకు డా. జి.వి.కె మూర్తి నాటికీకరణ) నాటిక, సొంత ఇల్లు లేని ఒకపల్లె / ఊళ్ళో అంత్యక్రియలు చేయాలి అంటే, మనిషి మరణించాక, ఆ శవాన్ని ఎవరూ తమ ఇంటికి తీసు కురానివ్వరు అన్న నమ్మకం పైన, నడిచిన కథా నాటిక. "ట్రోఫీ" అనే (కోకలూరి ఇనాక్ కథకు రావి నూతల ప్రేమ్ కిషోర్ నాటికీకరణ) నాటికలో ఒక క్రీడాకారిణి అయిన యువతి, శారీరకంగా తను బలవంతురాలు ఈ ఆటల వల్ల అని ఒక పక్క నాటకంలో ఎస్టాబ్లిష్ చేస్తూనే, ఆమె ఒకసారి రేప్ కు గురి అయితే, ఆ గర్భాన్ని తన ట్రోఫీ గా నిలుపుకుంటాను అని చెప్పే సెంటిమెంట్ కథ.

మూడో రోజు ప్రదర్శితం అయిన "దయ్యం", (పి.వి.సునీల్ కుమార్ కథకు శిష్టా చంద్ర శేఖర్ నాటికీకరణ) మొదటినుంచి మంచి టెంపోతో, పదునైన సంభాషణలతో నడిచింది. "నిర్జీవ నినాదం",(మూల కథ, నాటికీకరణ - అడపా సూరి బాబు)



నాటిక సాయుధ పంథా ద్వారా సమాజాన్ని మార్చే లక్ష్యం గల యువత, కుటుంబంలో ఉంటే, ఆ కుటుంబం పరిస్తితి ఏమిటి అనే దాని పై, అటువంటి వాడైన చదువుకున్న కొడుకు, కొంత విద్యావంతమైన అతని భార్య, వారిలో భర్తకి తండ్రి, భార్య కి తాతా అయిన పాత్ర ప్రధానంగా, ఒక పోలీసు పాత్రతో కూడా కలిపి వేగంగానే నడిచిన నాటకం ఇది.

ఆఖరి నాటిక 'అతీతం' (రామా చంద్ర మౌళి కథకి శిష్టా చంద్రశేఖర్ నాటికీకరణ) , చదువులు చదివిన బిడ్డలు కార్పొరేట్ కొడుకులుగా మారి, విదేశీ ఉద్యోగలో, ఏకంగా, అక్కడి పౌరసత్వాలే తీసుకుని, స్థిర పడి పోతే, ఇక్కడి తల్లి తండ్రుల అల్లాడే వేదన చెప్పే నాటిక. వీటిలో విశాఖ స్టీల్ ప్లాంట్ కళాకారుల సమర్పణ దయ్యం నాటకం ఉత్తమ నాటకంగా ఎంపిక చేశారు. రెండో ఉత్తమ నాటికగా నిర్జీవ నినాదం ఎం పిక కావడం జరిగింది. న్యాయ నిర్ణేతలుగా సాహి త్యవేత్త లు, ప్రతిమ, మధురాంతకం నరేంద్ర, , ఝా ర్ఖండ్ విశ్వవిద్యాలయం నాటక కలల విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ నరేశ్ వ్యవహరించారు.

శ్రేష్ఠుడు ఒక్కడే

పుత్రుడంటే పున్నామ నరకం నుండి రక్షించువాడని అర్థం. కొడుకు మాత్రమే వంశాన్ని ఉద్ధరిస్తాడు. పుత్రసంతతి లేకపోయినా బిడ్డ కొడుకు శ్రాద్ధ కర్మలు చేయడానికి అర్హుడే. బిడ్డ కొడుకుని 'దౌహిత్రుడు' అంటారు. ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది కూతుర్లు ఉన్నట్లయితే పెద్ద కూతురు కొడుకు చేత కర్మకాండలు జరిపించాలి. ఇలా కర్మకాండలు చేసినవారికి ఆస్తిలో కొంత భాగం ఇవ్వవలసి యుంటుంది. ఎవరూ లేనట్లయితే దత్తత తీసుకోవాలనుకుంటే సగోత్రికుడిని దత్తత తీసుకుంటేనే ఉత్తమం. పిల్లలు కలుగరనే ఉద్దేశ్యంతో దత్తత తీసుకున్న తర్వాత సంతానం కల్గినట్లయితే దత్తపుత్రుని బయటకు పంపివేయటానికి వీలులేదు.

ఇంకా ఒక ముఖ్య విషయమేమిటంటే సంసారిక జీవితం గడుపుతున్న పురుషుడు పన్నెండు రకాలుగా పుత్రులను పొందవచ్చును. ఇలా పొందిన పన్నెండు రకాల పుత్రులలో ఔరసుడు (వారసుడు) భ్రర్యకు పుట్టినవాడు) ముఖ్యుడు. మిగిలిన 11 రకాల పద్ధతులవల్ల పుట్టినవారంతా 'ఆపద్ధర్మ పుత్రులు'గానే భావించబడతారు. వీరంతా కూడా పుత్ర సమానులే.

- గురువులు, బంధువులు, తల్లిదండ్రుల సమక్షంలో అగ్నిసాక్షిగా వివాహమాడిన భార్యకు తనవల్ల పుట్టినవాడే 'ఔరసపుత్రుడు'.

- అశక్తతవల్లగానీ, అసమర్థతవల్లగానీ, అనారోగ్యంవల్లగానీ తాను సంతానోత్పత్తికి అనర్హుడయితే కుటుంబ పెద్దల అంగీకారంతో తన గోత్రపు వారివల్ల తన భార్యకు సంతానం కల్గినట్లయితే తప్పుకాదు. ఈ పుత్రుడిని 'క్షేత్రజపుత్రుడు'ని అంటారు.

- భార్యాభర్తలిద్దరూ ఇక తమకు సంతానం కలుగదని భావించి సగోత్రీకులయిన దంపతులనుండి బిడ్డను దత్తత తీసుకున్నట్లయితే ఆ బిడ్డను 'దత్తపుత్రుడు'గా భావిస్తారు.

- ఎవరైనా ఒక బిడ్డను కని అనాథగా వదిలివెళ్తే, ఆ బిడ్డను పెంచుకునట్లయితే అతనిని 'ఆపద్ధర్మ పుత్రుడు' అంటారు.

- పెండ్లికాకముందు తల్లిదండ్రులతో ఉంటున్నపుడు రహస్యంగా మరొకరి ద్వారా బిడ్డ కల్గినట్లయితే 'క్షేత్రజపుత్రుడు' అంటారు. భర్త చనిపోయిన స్త్రీకి పుట్టినవాడు కానీ, భర్త వదిలివేసిన స్త్రీకిగాని పుట్టినవాడు 'పునర్భవపుత్రుడు' అవుతాడు.

- ఏదయినా (ప్రమాదంవల్లగానీ, తల్లిదండ్రులు ఆత్మహత్యలు చేసుకోవడంవల్లగానీ వారికి దూరమయిన బిడ్డ (కొడుకు) లభించినపుడు వాడి 'స్వయం దత్తపుత్రుడు' అంటారు.

- దారిద్ర్యంవల్ల, పరదేశ ప్రయాణంవల్ల, చాలా మంది సంతతి ఉండడంవల్ల ఆ బిడ్డలను సాకలేక కన్న తల్లిదండ్రులే ఆ బిడ్డను అమ్మినట్లయితే అలాంటి పుత్రుడిని 'క్షతపుత్రుడు' అని అంటారు.

- బాల్యంలో ఉన్నప్పుడు, మైనర్‌గా ఉన్నపుడు, అమాయకత్వంవల్ల తెలిసీ తెలియని పరిస్థితుల్లో గర్భం దాల్చి బిడ్డను కనడంవల్ల ఆ విషయం వివాహానంతరం భర్తకు తెలిస్తే అతన్ని 'సహోఢపుత్రుడు' అంటారు. తన భార్య తనకు తెలియకుండా ఆమె మరొకరి బలాత్కారానికి, భయభ్రాంతులకు, ఆపదలకు లోనటంవల్ల ఆమె ప్రమేయం లేకుండానే గర్భం వచ్చి కొడుకుని కన్నట్లయితే ఆయన్ని 'గూఢోత్పాన్న పత్రుడు' అంటారు. ఒక వ్యక్తి తనకు పుత్రునిగా అంగీకరించపోయినా పుత్రస్థానాన్ని భర్తీ చేస్తూ, కన్న బిడ్డలా ప్రవర్తిస్తూ, అభిమాన, ఆత్మీయతలను ప్రదర్శించేవాడిని కూడా పుత్రునిగా స్వీకరించవచ్చును. ఇలాంటివాడిని క్షత్రియపుత్రుడు అంటారు కులాలు, వర్ణాలు వేరయివుండి వారికి జన్మించిన పుత్రుడు అనివార్య కారణాలవలన తల్లిదండ్రులచే వదలివేయబడితే ఆ బిడ్డను ఎవరైనా సాకుతుంటే ఆ బిడ్డను 'పరవశపుత్రుడు' అంటారు.

దిన ఫలాలు

మంగళవారం 8-1-2019

మేషం: ఆరోగ్యం పట్ల, వాహనాలు నడిపే విషయంలో అప్రమత్తంగా ఉండాలి. నూతన ప్రయత్నాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. వివాదాలకు దూరంగా ఉండాలి.

వృషభం: పాతమిత్రులతో కలిసి ఆనందంగా గడుపుతారు. దూరప్రాంతాల నుంచి కీలక సమాచారం అందుకుంటారు. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి.

మిథునం: అనుకోని సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. మిత్రులతో ఏర్పడిన వివాదాలను పరిష్కరించుకుంటారు.

కర్కాటకం: నూతన వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. సోదరులను కలిసి ఆనందంగా గడుపుతారు. పనులలో విజయం సాధిస్తారు. గృహ, వాహన యోగం సంభవం.

సింహ: చేపట్టిన పనులలో విజయం సాధిస్తారు. అనుకోని సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. ఆర్థికపరిస్థితి అనుకూలంగా ఉంటుంది. ఋణ ఒత్తిడి ఎదురైనా అధిగమిస్తారు.

కన్య: అనుకోని విధంగా ధన, వస్తులాభాలు పొందుతారు. జీవితభాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. భూ వివాదాలు తీరి లబ్దిపొందుతారు.

తుల: ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి. ఋణ బాధలు తీరి ఊరట చెందుతారు. శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

వృశ్చికం: దూరపు బంధువులతో ఏర్పడిన విభేదాలను పరిష్కరించుకుంటారు. ఆకస్మిక ప్రయాణాలు లాభసాటిగా సాగు తాయి. శ్రమ అధికంగా ఉంటుంది. ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

ధనుస్సు: ఉద్యోగులు పదోన్నతులు పొందుతారు. వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు. కొత్త పనులు చేపట్టి సకాలంలో పూర్తిచేస్తారు. ఋణాలు తీరి ఊరట చెందుతారు.

మకరం: ముఖ్యమైన పనులు నెమ్మదిగా సాగుతాయి. ప్రయాణాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. జీవితభాగస్వామి నుంచి సహాయసహకారాలు అందుతాయి.

కుంభం : ముఖ్యమైన నిర్ణయాలలో జీవితభాగస్వామి సలహాలు తీసుకుంటారు. కోపతాపాలకు దూరంగా ఉండటం ఉత్తమం. భూవివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి.

మీనం: ప్రముఖులను కలుసుకుంటారు. సంఘంలో గౌరవం పొందుతారు. విందువినోదాలు, శుభకార్యాలలో పాల్గొంటారు. ఆర్థికాభివృద్ధి సాధిస్తారు. భాగస్వామ్య వ్యాపారాలు విస్తరిస్తారు.

రైతుల కోసం యాప్..



మొక్కలు నాటడమంటే చాలామందికి ఇష్టంగా ఉంటుంది. కానీ, నాటిన తర్వాత ఎలా పెంచాలి? వాటి రక్షణ కోసం ఎలాంటి చర్యలు తీసుకోవాలి? ఏ రకం భూమిలో ఎలాంటి మొక్కలు పెట్టాలి? వంటి ప్రశ్నలకు చాలామందికి సమాధానం తెలియదు. అలాంటి వారికోసమే ఈ ఫారెస్ట్ ఆఫీసర్ ట్రీపిడియా అనే యాప్‌ను తయారుచేయించారు.

తమిళనాడుకు చెందిన ఐఎఫ్ఎస్ (ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్) అధికారిణి సుధారామన్ మొక్కలు నాటాలన్న తపన ఉన్న వారి కోసం ట్రీపిడియా అనే యాప్‌ను రూపొందించింది. గూగుల్‌లో మనకు ఎలాంటి సమాచారమైనా అందించే వికీపీడియాలాగ ఇది చెట్లు, మొక్కలకు సంబంధించిన పూర్తి సమాచారం అందించే యాప్ అన్నమాట. తమిళ నాడులో మొక్కలు నాటడం, వాటిని పెంచడం పట్ల చాలామందికి ఆసక్తి ఎక్కువగా ఉంటుందట. కానీ వాటి ఎదుగుదల విషయంలో సరైన అవగాహన లేక మధ్యలోనే వదిలేస్తున్నారట. దీనికి తోడు అక్కడి వాతావరణ పరిస్థితుల మీద కూడా అవగాహన లేకపోవడం మరో కారణం. దీన్ని చాలా సార్లు గమనించిన సుధారామన్ చక్కని పరిష్కారం ఆలోచించింది. బయో ఇంజినీరింగ్ చదివిన సుధారామన్ మొక్క నాటడం మొదలుకొని చెట్టులా ఎదిగే వరకు పూర్తి సమాచారాన్ని ఒకేచోట చేర్చి ఔత్సాహికులకు అందించాలనుకుంది. ఫారెస్ట్ ఆఫీసర్ కావాలనుకున్న లక్ష్యంతో చదివిన సుధారామన్ తన లక్ష్యాన్ని చేరుకొని తను పనిచేసే ప్రాంతాన్ని పచ్చగా చేయాలన్న ఆలోచనకు ఈ ఐడియా తోడయింది. వెంటనే ట్రీపిడియా అనే యాప్‌ను రూపొందించింది. డెహ్రాడూన్‌లో అటవీ వనరుల గురించి చేసిన అధ్యయనంలో గోల్డ్ మెడల్ పొందిన సుధారామన్ యాప్‌ను అందరికీ అర్థమయ్యేలా తీర్చి దిద్దగలిగింది. రైతులు, సామాన్య జనాలు కూడా మొక్కల సంరక్షణ, పెంపుదల, నేలల రకాలు, ఏయే నేలల్లో ఎలాంటి మొక్కలు నాటాలన్న పూర్తి సమాచారం ఆ యాప్‌లో పొందుపరిచింది. యూత్, సోషల్ మీడియా ద్వారా ఆ యాప్‌కి ప్రచారం కల్పించింది. అంతే.. తమిళనాడులో ట్రీపిడియా యాప్‌కి అనూహ్యస్పందన వస్తున్నది. సుధా రామన్ ఆలోచన గురించి తెలిసిన వారంతా శభాష్.. ఫారెస్ట్ ఆఫీసర్ సుధారామన్ అంటున్నారు.

చరిత్రలో - జనవరి 8



1642 : ప్రముఖ భౌతిక శాస్త్రవేత్త, గణితజ్ఞుడు, భౌగోళిక శాస్త్రజ్ఞుడు మరియు తత్వవేత్త.గెలీలియో గెలీలి మరణం.(జ.1564)

1942 : మోటార్ న్యూరాన్ సంబంధిత వ్యాధితో అంగుళమైనా కదలలేని స్థితిలో ఉన్న ప్రసిద్ధ భౌతిక శాస్త్రవేత్త, స్టీఫెన్ విలియం హాకింగ్ జననం.

1962 : లియోనార్డో డావిన్సీ అద్భుతసృష్టి 'మోనాలిసా' పెయింటింగ్‌ను అమెరికాలో తొలిసారి ప్రదర్శనకు పెట్టారు.

1975 : తెలుగు, తమిళ, హిందీ సినిమాలకు సంగీత దర్శకుడు హేరిస్ జైరాజ్ జననం.

1983 : ప్రసిద్ధిచెందిన తెలుగు సినిమా నటుడు తరుణ్ జననం.

1983 : తెలుగు చిత్రసీమలో ప్రముఖ నటుడు నందమూరి తారకరత్న జననం.

1987 : భారత మాజీ క్రికెట్ క్రీడాకారుడు నానా జోషి మరణం.(జ.1926)

1994 : కంచి కామకోటి పీఠము యొక్క జగద్గురు పరంపర లో 68వ వారు చంద్రశేఖరేంద్ర సరస్వతి స్వామి మరణం.(జ.1894) జగద్గురు శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి (మే 20, 1894-జనవరి 8, 1994) కంచి కామకోటి పీఠము యొక్క జగద్గురు పరంపరలో 68వ వారు. వారు పరమా చార్య, మహాస్వామి మున్నగు పేర్లతో కూడా పిలవబడతారు. ధర్మాచరణకు శ్రద్ధ ప్రాతిపదిక అంటారు స్వామి. స్వామి సంకల్పబలంతో ఇది ఫలా నా సమయానికి పూర్తి కావాలంటే అయి తీరాల్సిందే. ఒక ధర్మం శక్తి ఆ ధర్మానికి చెందిన వ్యక్తులసంఖ్యపై గాక దాన్ని ఆచరించే వారి స్వభావంపై ఆధారపడి ఉంటుందంటారు స్వామి. కంచి మహాస్వామిగా పేరు గాంచిన శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి స్వాముల వారు మే, 20,1894వ సంవత్సరములో దక్షిణ తమిళ నాడులోని దక్షిణ ఆర్కాట్ జిల్లాలోని విల్లుపురం గ్రామ మునందు ఒక స్మార్త హొయసల కర్నాటక బ్రాహ్మణ కుటుంబములో మే 20, 1894 నాడు అనూరాధ నక్షత్రములో (చాంద్రమానానుసారము) జన్మించారు.

వీరి తల్లిదండ్రులు శ్రీమతి మహాలక్ష్మీ, శ్రీ సుబ్రహ్మణ్య శాస్త్రి గార్లు. వారికి చిన్నతనములో పెట్టబడిన పేరు స్వామినాథన్. జిల్లా విద్యాధికారిగా పనిచేస్తున్న సుబ్రహ్మణ్య శాస్త్రి గారికి వారు రెండవ అబ్బాయి. వారి ఇలవేల్పు, కుంబ కోణము దగ్గర్లోనున్న స్వామి మలై ఆలయము ప్రధాన దేవత ఐన స్వామినాథుని పేరు మీదుగా బాలుడికి స్వామినాథన్ అని నామకరణము చేసారు.

మహాభారతం

అశ్వత్థామ నారాయణాస్త్ర ప్రయోగం



ద్రోణుని మరణంతో పలాయనం చిత్తగించిన కౌరవబలం అంతలోనే రెట్టించిన ఉత్సాహంతో విరుచుకు పడడాన్ని చూసి ఆశ్చర్యపోయాడు ధర్మరాజు. అందుకు కారణం ఏమయి ఉంటుందని అర్జునుణ్ణి అడిగాడు. తండ్రి మరణం గురించి తెలుసుకున్న అశ్వత్థామ ఆగ్రహావేశంగా విజృంభించడమే కారణమని తెలియజేశాడు అర్జునుడు. పైగా అబద్ధం ఆడి గురుదేవుల్ని పొట్టన పెట్టుకున్నందుకు ధర్మరాజుని నానా మాటలు అన్నాడు. చీదరించుకున్నాడతన్ని. ధృష్టద్యుమ్నుని కూడా వేలెత్తి చూపించాడు. అశ్వత్థామ నుంచి ధృష్టద్యుమ్నుని కాపాడడం ఎవరి తరం కాదన్నాడు. అర్జునుడలా ఇటు ధర్మరాజుని, అటు ధృష్టద్యుమ్నుని నిలదీస్తోంటే తట్టుకోలేక పట్టలేని కోపంతో గదతో నేలను మోదాడు భీముడు. పెద్దగా కేక పెట్టాడు. తర్వాత ఇలా అన్నాడు."అర్థం ఉండే మాట్లాడుతున్నావా అర్జునా? ఒకప్పుడు యుద్ధరంగంలో శత్రువులందర్నీ తుత్తునియలు చేస్తానని తొడ చరిచిన నువ్వే ఇప్పుడిలా శత్రు సంహారం తప్పంటున్నావేంటి? ఈ విచక్షణ దుర్యోధనునికి ఉందా? లేదు గాక లేదు. ఒక్కమాట విను! ఆనాడు పాంచాలిని పరాభవించిన తీరుకిది ప్రతీకారం. ఇందులో తప్పేమీ లేదు. అయినా నువ్వు భుజం తడితేనే గదా, అంతా యుద్ధరంగంలో శత్రువుల్ని చీల్చి చెండాడుతున్నది. ఇప్పుడేంటి ఈ మాటలు? ఉప్పెనలా ముంచుకొస్తోన్న ఆ కురుసేనని ఎలా ఎదుర్కొవడమా? అని ఆందోళన చెందుతోంటే అగ్నిలో ఆజ్యం పోస్తున్నట్టుగా అశ్వత్థామను ఎదుర్కోవడం ఎవరి వల్లా కాదు, ధృష్టద్యుమ్నుని కాపాడడం ఎవరి తరం కాదనడం పద్ధతి కాదు. నువ్వు అర్జునుడిలా మాట్లాడడం లేదు. పిరికివాడిలా ప్రవర్తిస్తున్నావు""అది కాదన్నయ్యా..." అని అర్జునుడు ఏదో చెప్పబోతుంటే, అతన్ని వారిస్తూ మళ్ళీ ఇలా అన్నాడు భీముడు."ధృష్టద్యుమ్నుని నేను కాపాడతాను. నేనున్నానతనికి" ఆ మాటకి ధృష్టద్యుమ్నునికి అండ దొరికినట్టనిపించింది. అర్జునుని ఇలా ఎదుర్కొన్నాడతను.

"ద్రోణ సంహారం అన్యాయమంటున్నావు నువ్వు. అదెలా అన్యాయం అవుతుంది? నేను అతని సంహారం కోసమే పుట్టాను. అలాంటి నన్ను పట్టుకుని నిందించడం భావ్యం కాదు. పాండురాజు ప్రాణస్నేహితుడు భగ దత్తుణ్ణి నువ్వు సంహరించలేదా? అంతెందుకు? పితామహుడు భీష్మని నేల కూల్చింది నువ్వు కాదా? శత్రు సంహారం తప్పట! తప్పు! అర్థం లేకుండా మాట్లాడకు. అయినా నేనేమీ ధర్మపద్ధతి అతిక్రమించలేదు. అలాగే ధర్మరాజు కూడా ధర్మాన్నే ఆశ్రయించాడు. అతను అబద్ధం ఆడలేదు. ఆడాడానుకోవడం నీ భ్రమ" "చాల్చాలు! తెలివిగా మాట్లాడుతున్నాననుకోకు! నీ మాటలు వినడానికే చాలా అసహ్యంగా ఉన్నాయి! ఛీ" అన్నాడు అర్జునుడు. ఆవేశంగా అక్షయ తూణీరం నుంచి బాణాన్ని తీసి, అంతలోనే దాన్ని యథాస్థానంలో ఉంచి, ముఖాన్ని చిట్లించుకున్నాడు. ధృష్టద్యుమ్నుని చూడడమే మహాపాపం అన్నట్టుగా ముఖాన్ని అటు తిప్పుకున్నాడు. అతని ఆవేశాన్ని ఎలా చల్లార్చాలన్నది ఎవరికీ అంతు చిక్కలేదు. ధర్మరాజాదులంతా ఒకరి ముఖాలొకరు చూసుకున్నారు. శ్రీకృష్ణ సాత్యకి కూడా ఒకర్నొకరు చూసుకున్నారు. సాత్యకి ఆగ్రహాన్ని అణచుకోలేకపోయాడు. ధృష్టద్యుమ్నునిపై మండిపడ్డాడు. "నిన్ను నరికి పోగులు పెట్టినా పాపం లేదు. నోటికి ఎంతొస్తే అంత మాట్లాడుతున్నావు. అర్జునుణ్ణి నువ్వు నిందించేది? భీష్మణ్ణి అతని అంగీకారం మేరకే అర్జునుడు నేల కూల్చాడు. తెలీదా? తెలిసినా తెలియనట్టు మాట్లాడుతున్నావా? పాంచాల వంశంలో చెడ పుట్టావు కదయ్యా నువ్వు""పాంచాల వంశంలో నేను చెడ పుట్టాను. నిజమే! నువ్వు మాత్రం నీ వంశంలో బాగా పుట్టావా? నన్ను అంటున్నావు.

సంచలన వార్తాపత్రిక
లీడర్
అనకాపల్లి

దరఖాస్తు చేసినా మంజూరు కాని పింఛన్లు

నాతవరం, న్యూస్‌లీడర్: మూడు జన్మభూమిల నుంచి పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్నా పింఛన్ల కోసం దరఖాస్తు చేస్తున్నా మంజూరు కావడం లేదని వృద్ధులు, వితంతువులు జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పింఛన్ పొందేందుకు అన్ని అర్హతలు ఉన్నా మంజూరు చేయలేదన్నారు. వితంతు పింఛన్లు కోసం దరఖాస్తు చేసినా మంజూరు చేయలేదని పలువురు విడోలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కోరుతున్నారు.

విశాఖపట్నం
మంగళవారం 8-1-2019

రాష్ట్ర అభివృద్ధికి మోదీ అడ్డంకి: మంత్రి అయ్యన్న

చీడికాడ, న్యూస్‌లీడర్: రాష్ట్రం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వమే అడ్డంకిగా మారిందని మంత్రి అయ్యన్నపాత్రుడు అన్నారు. సోమవారం చీడికాడలో నిర్వహించిన జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ రాష్ట్ర అభివృద్ధికి ఎన్ని అడ్డంకులు సృషించినప్పటికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్ర అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎన్నో విధాలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలను ఆదుకుంటున్నారని అన్నారు. పక్కా గృహాలు, పింఛన్లు మంజూరు చేయడంలో వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి, ఎమ్మెల్సీ అంగడి రాంబాబు, మాజీ మంత్రి రెడ్డి సత్యనారాయణ, ఎంపీపీ కళావతి, మండల అధికారులు పాల్గొన్నారు.

అనకాపల్లిలో... అనకాపల్లి గవరపాలెం చినరామస్వామి కోవెల ప్రాంతంలో నిర్వహించిన 21 నుంచి 25 వార్డుకు సంబంధించిన జన్మభూమి - మా ఊరు సభలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం ముఖ్యమంత్రి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పీలా

చంద్రబాబునాయుడు శ్రమిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం పార్టీలకు కులలాలకు, మతాలకు, రాజకీయాలకు అతీతంగా అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పీలా కోరారు. జోనల్ కమిషనర్ బి.రాము జన్మభూమి ప్రతిజ్ఞను చేయించారు. వ్యవసాయదార్ల సంఘం ఉపాధ్యక్షులు విల్లూరి పైడారావు మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల వలన పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారాన్ని అందించి కరువు మండలంగా ప్రకటించి ఎమ్మెల్యేని కోరారు. జోనల్ కమిషనర్ ఆధ్వర్యంలో ఇక్కడి జోన్‌లో పనిచేస్తున్న టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగు అధికారులు పనిచేయాలని పైడారావు అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ద నాగజగదీశ్వరరావు, బీఎస్ఎంకే జోగినాయుడు, బొలిశెట్టి శ్రీనివాసరావు, కొణతాల వెంకటరావు, పాల్గొన్నారు.

కశింకోటలో... కశింకోట బయ్యవరంలో ఆరవ విడత జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో సోమవారం వైఎస్సార్ సీపీ నాయకులు గొల్లవిల్లి శ్రీనివాసరావు వ్యవసాయ అధికారులపై ధ్వజమెత్తారు. వర్షాభావ పరిస్థితుల వలన రైతులకు ఇంతవరకు నష్టపరిహారం ఇవ్వలేదన్నారు. నష్టపోయిన పంటల వద్దకు వెళ్లి పరిశీలించి అంచనా వేయలేదని, నష్టపరిహారం ఇవ్వలేదని ఆందోళన చేశారు. మరో రైతు కంచపాటి కన్నారావు తహశీల్దార్ కార్యాలయానికి పాస్ పుస్తకాలకు మంజూరు చేసుకుంటే వీఆర్వో నీకెందుకు పాస్‌బుక్ భూమి అమ్మకం చేయవచ్చుకాదని రియల్ ఎస్టేట్ వ్యాపారులతో కుమ్మక్కై సలహాలిస్తున్నాడని, ఎన్నిసార్లు పాస్‌పుస్తకాలకు దరఖాస్తు చేసుకున్నా మంజూరు చేయలేదన్నారు. తహశీల్దార్ జన్మభూమి కార్యక్రమంలో రెండు వందల పాస్ పుస్తకాలు ఇచ్చామని , అందులో తనకు ఇవ్వకపోవడానికి కారణం తెలియజేయాలన్నారు. సభలో వైఎస్సార్ సీపీ ఆందోళన చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో బీవీ సత్యనారాయణ, స్పెషల్ ఆఫీసర్ గోపాల్, నిమ్మదాల త్రినాథ్, కడిమిశెట్టి నర్సింగరావు (సింగ్), బార్బర్ తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లి మండలంలో జరిగిన జన్మభూమి సభలో...

సీతానగరం, మామిడిపాలెం, తగరంపూడి గ్రామాలలో జరిగిన జన్మభూమి - మా ఊరు సభలకు ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ హాజరై కోటి రూపాయలతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పీలా మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేశారన్నారు. ఎలిమెంటరీ స్థాయి నుంచి డిజిటల్ క్లాస్ రూమ్‌లను ప్రారంభించిన ఘనత ఎమ్మెల్యే పీలాదేనన్నారు. మామిడిపాలెంలో చిన్నారులు చేసిన నృత్యం అందరినీ ఆకట్టుకుంది. రూ.39లక్షలతో నిర్మించిన అదనపు తరగతి గదులను ఎమ్మెల్యే పీలా ప్రారంభించారు. బయోమెట్రిక్ విధానం వలన రేషన్ సరకులు అందక చాలా మంది ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఎమ్మెల్యే పీలా దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొణతాల శ్రీనివాసరావు, పచ్చికూర రాము, ఎంపీడీవో


ప్రసంగిస్తున్న మంత్రి అయ్యన్న పాత్రుడు

బీవీ రమణ, అన్నిశాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

మాడుగులలో... చెట్లను నరకవద్దు, పర్యావరణాన్ని కాపాడండి, ప్రతీ ఒక్కరు చదువుకోవాలనే అనే నాటికలను ప్రదర్శించిన విద్యార్థులను తహశీల్దార్ లోకవరపు రామారావు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. జన్మభూమి మాఊరి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం ఎల్.పొన్నవోలు, జేడీపేట, జాలంపల్లి గ్రామాలలో తహశీల్దార్ లోకవరపు రామారావు, ఎంపీడీవో ఎస్.డేవిడ్‌రాజ్ ఆధ్వర్యంలో జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో భాగంగా ఎల్.పొన్నవోలు, ఒంటి మామిడిపాలెం గ్రామానికి చెందిన మండల ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థులు చెట్లను నరకవద్దంటూ, ప్రతి ఒక్కరు చదువుకోవాలంటూ విద్యార్థులు ప్రదర్శించిన నాటికలను తహశీల్దార్ లోకవరపు రామారావుతో పాటు వివిధ శాఖలకు చెందిన అధికారులు నాటికలను చూసి మెచ్చుకొని ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఏదిరి ఈశ్వరరావు, గండి పడాల శ్రీనివాసరావు, ఎన్నంశెట్టి సత్తిబాబుతో వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

దేవరాపల్లిలో.. మండలంలోని పెదనందిపల్లి, బోయిలకింతాడ, కలిగొట్ల గ్రామ పంచాయతీలల్లో 6వ విడత జన్మభూమి సభ కార్యక్రమాలు ఎంపిడివో డి. చంద్రశేఖర్, తహశీల్దార్ జె.రమేష్ బాబు ఆధ్వర్యంలో సోమవారం జరిగాయి. దీనికి మిగతా ప్రభుత్వ శాఖ అధికారులు మండలం అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా జన్మభూమి సభనుద్దేశించి కళాకారులు పాటలు పాడుతూ ప్రజలను ఆనందపరిచారు.

సంక్షేమ పథకాల దరఖాస్తులకు ఉచితంగా ఆన్‌లైన్

రావికమతం, న్యూస్‌లీడర్: రావికమతం పంచాయతీలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందని అర్హుల నుంచి స్థానిక యువకులు స్వచ్ఛందంగా దరఖాస్తులు స్వీకరించి, వాటిని ఆన్‌లైన్ చేస్తున్నారు. దీంతో పలువురు వారిని అభినందిస్తున్నారు. రేషన్ కార్డు, ఓటు హక్కు, చంద్రన్న బీమా, అసంఘటిత కార్మికులకు కార్మిక శాఖ గుర్తింపు కార్డు, వృద్ధాప్య పింఛన్, ప్రధాన మంత్రి సురక్ష బీమా పథకం, సుఖన్య సమృద్ధి యోజన, తదితర వాటికి సంబంధించి స్థానిక రామాలయంలో దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరుతున్నారు.

విత్తనోత్పత్తికి తగిన జాగ్రత్తలు పాటించాలి

కోటవురట్ల, న్యూస్‌లీడర్: విత్తనోత్పత్తికి తగిన జాగ్రత్తలు తీసుకుంటే మంచి దిగుబడి వస్తుందని అనకాపల్లి రైతుశిక్షణా కేంద్రం వ్యవసాయాధికారి కె.ధనలక్ష్మి అన్నారు. ఆక్సాహేబుపేటలో గ్రామీణ విత్తనోత్పత్తిపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏవో ధనలక్ష్మి మాట్లాడుతూ విత్తన తయారీలో మెలకువలను పాటించాలన్నారు. ధాన్యం గింజలను నీడలోనే ఆరబెట్టి, కొత్తగోనె సంచిలో నింపి నిలువ చేసుకోవాలన్నారు. ఎకరా పరిధిలో తయారు చేసిన ధాన్యం సుమారు 80 ఎకరాలకు విత్తనాలుగా సరిపోతాయన్నారు. ఏఈవో ఎన్.శ్యామల, ఎంపిఈవోలు ఎస్.రత్నం పాల్గొన్నారు.

ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు ఎస్పై హిమగిరి

డుంబ్రిగుడ, న్యూస్‌లీడర్:

మండల వ్యాప్తంగా జరుగు వారపు సంతలు, ప్రముఖ పర్యాటక కేంద్రం చాపరాయిజలపాతం వద్ద ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామని ఎస్ఐ.హిమగిరి తెలిపారు. ఈ విషయమై మాట్లాడుతూ మండల పరిధిలోనిర్వహించు అరకు,కించుమండ వారపు సంతలు తో పాటు చాపరాయిపర్యాటక ప్రదేశాల్లో ఏర్పడే ట్రాఫిక్ ఇబ్బందులను నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రదానంగా ట్రాఫిక్ సమస్యలు ఏర్పడే ప్రదేశాలు గుర్తింపు, వాటికారణాలను గుర్తింపు వంటి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రదాన రహదారుల్లో నిర్వహించు వాపు సంతలను రహదారులు ప్రక్కన కాకుండా గుర్తించిన ప్రదేశాల్లో సంతలు నిర్వహించే విధంగా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అలాగే చాపరాయి పర్యాటక కేంద్రం వద్ద ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పారు.అలాగే ప్రదాన రహదారుల్లో తిరిగే అధిక వేగ వాహనాల నియంత్రణకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇకపై ప్రభుత్వం నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. అలాగే అవసరాన్ని బట్టి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

ఓటమి భయంతోనే చంద్రబాబుపై విమర్శలు

కలిశెట్టి అప్పలనాయుడు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: రాష్ట్ర విభజన హామీలును అమలు చేయకుండా నమ్మకద్రోహం చేసిన ప్రధానమంత్రి మోదీ,కుట్ర రాజకీయాలకు తెరలేపారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందడం రుచించుకోలేని మోదీ, రాష్ట్రంలో గల అభివృద్ధి నిరోధుకులుతో రహస్య పొత్తు పెట్టుకున్నారని రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి సభ్యులు, ఉత్తరాంధ్ర నాయకత్వ శిక్షణా శిబిరం డైరెక్టర్ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. చంద్రబాబు దేశ వ్యాప్తంగా బీజేపి వ్యతిరేక కూటమిని ఏకంచేసి, బీజేపి ప్రభుత్వం యొక్క వైఫల్యాలును ప్రజలకు తెలియజేయడంతో, మోదీ ఓటమి భయంతో చంద్రబాబుపై విమర్శలు చేస్తున్నారని అన్నారు. తెలుగుదేశంపార్టీ నాడైనా, నేడైనా తెలుగువారి ఆత్మాభిమానమే ముఖ్యంగా, కేంద్రం నిరంకుశ విధానానికి వ్యతిరేకంగా పోరాడుతుందని, మోదీ వ్యాఖ్యలు 5కోట్ల ఆంధ్రుల మనోభావాలును దెబ్బతీసేలా ఉన్నాయని అన్నారు.విభజన హామీలును అమలు చెస్తే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందుతుందనే అక్కసుతో మోడీ ద్వయం విభజన హామీలున అమలు చేయలేదు. కేంద్రం సహకరించకపోయినా ముఖ్యమంత్రి చంద్రబాబు తనకున్న అనుభవంతో రాష్టాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి నిరోధకులైన జగన్మోహన్‌రెడ్డి, కేసీఆర్‌లతో రహస్య పొత్తును కొనసాగిస్తున్నారని అన్నారు. ముగ్గురు మోడీలు కలిసి వచ్చినా చంద్రబాబుని ఏమీ చేయలేరని, చంద్రబాబుకు అండగా 5కోట్ల ఆంధ్రులం ఉన్నామని అన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

ఎలమంచిలి, న్యూస్‌లీడర్: పెద్దపల్లి గ్రామ సమీపంలో పేకాట ఆడుతున్న పేకాట రాయుళ్లపై దాడిచేసి రూరల్ ఎస్ఐ రాము పట్టుకొని అదుపులోకి తీసుకున్నారు. వీరి దగ్గర నుంచి 82వేల రూపాయల నగదును స్వాధీనం చేసుకొని కోర్టులో హాజరుపరిచారు.

వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్ల కెపాసిటీని పెంచాలి

భీశెట్టి కృష్ణ అప్పారావు

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: వ్యవసాయ బోర్లకు ప్రస్తుతం ఏడు గంటల ఉచిత విద్యుత్‌ను అందిస్తున్నారని, ఈ విద్యుత్‌ను రాత్రివేళలో కాకుండా పగలు సరఫరా చేయాలని వ్యవసాయదార్ల సంఘం ప్రతినిధి భీశెట్టి కృష్ణ అప్పారావు ఏపీ ఎలక్ట్రికల్ రెగ్యులేటరీ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందించారు. ఒక్కో ట్రాన్స్ ఫార్మర్‌పై సుమారు 10 నుంచి 20వరకు సబ్‌మెర్సిబుల్ మోటార్లు ఉన్నాయన్నారు. దీని కారణంగా రెగ్యులేటర్లు పడిపోవడం వలన విద్యుత్ వాడకం ట్రిప్ అవుతుందన్నారు. ట్రిపింగ్ జరగకుండా ట్రాన్స్‌ఫార్మర్ పరిధిలో ఉన్న మోటార్లుకు సరిపడే కెపాసిటీ కలిగిన ట్రాన్స్‌ఫార్మర్లను అమర్చాలని అన్నారు. వ్యవసాయ మోటార్లకు ఇచ్చే ట్రాన్స్ ఫార్మర్లకు ఉచితంగా వేసేందుకు కమిషన్ తగు చర్యలు తీసుకోవాలని కోరారు. వ్యవసాయబోర్లకు తొమ్మిది గంటలు నిరంతరా యంగా విద్యుత్ సరఫరా చేయాలని కోరారు.

సమస్యలు తెలుసుకునేందుకే పాదయాత్ర: ఎమ్మెల్యే అనిత



కోటవురట్ల, న్యూస్‌లీడర్: సమస్యలు తెలుసుకొని పరిష్కరించడానికే పాదయాత్ర చేస్తున్నానని పాయకరావుపేట ఎమ్మెల్యే వంగలపూడి అనితన్నారు. సోమవారం కోటవురట్లలో పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా దారి పొడవునా సమస్యలపై ప్రజలు నుండి అర్జీలు అందజేశారు. ప్రతీ కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించడమే టీడీపీ పని చేస్తుం దన్నారు. పాదయాత్రలో జనంతో కలిసి వారి సమ స్యలు తెలుసుకోవడం వాటిని వెంటనే పరిష్కరి స్తామని ఆమె హామీ ఇచ్చారు. ఆమె వెంట మండల టీడీపీ అధ్యక్షులు లాలం కాశీనాయుడు, సుంకర బాబ్జి, పి.సూర్యారావు, పి.బాబ్జి అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థుల అ'పూర్వ' కలయిక

మునగపాక, న్యూస్‌లీడర్: మునగపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1986-87 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వపు విద్యార్థులు ప్రముఖ పర్యాటక కేంద్రం వాడ్రాపల్లి ఆవ వద్ద కలుసుకున్నారు. వివిధ ప్రాంతాలలో వివిధ వృత్తులలో స్థిరపడిన వీరంతా ఒకే చోట ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ప్రధానంగా ఈ బ్యాచ్‌కు చెందిన ఆడారి ఆదిబాబు అమెరికాలో ఉన్నత స్థానంలో ఉన్నారు. ఈసారి ఆత్మీయ సమావేశానికి ఆదిబాబు అతిథిగా పాల్గొని అందరినీ కలుసుకొని మంచి చెడులను అడిగి తెలుసుకున్నారు. అలాగే అందరూ ఒకేచోట చేరి ఆట, పాటలతో సాయంత్రం వరకు ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు. అనంతరం ఆవలో బోటు షికారు చేశారు. అలాగే ఇదే పాఠశాలలో


వాడ్రాపల్లిలో కలుసుకున్న పూర్వపు విద్యార్థులు

1988-89 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వపు విద్యార్థులు మునగపాక జెడ్పీ హైస్కూల్‌లో తమ కుటుంబాలతో కలిసి సమావేశం నిర్వహించుకున్నారు. అందరూ కలిసి సాయంత్రంవరకు కుటుంబాలతో ఉత్సాహంగా గడిపారు. అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేశారు.

ఏఎస్ఐలుగా పదోన్నతి పొందిన కుమార్, శ్రీనివాసరావు

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: అనకాపల్లి క్రైమ్ పోలీసు స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న కేజేఐ కుమార్‌కు ఏఎస్ఐగా ప్రమోషన్ లభించింది. 1990లో కానిస్టేబుల్‌గా కె.కోటపాడులో ఉద్యోగంలో చేరిన కుమార్ దొంగలను పట్టుకోవడంలో తనదైన శైలిలో ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తించారు. అనకాపల్లి టౌన్ క్రైమ్ హెడ్ కానిస్టేబుల్‌గా కూడా పనిచేశారు. ఈయనతో పాటు సీసీఎస్‌లో పనిచేస్తున్న శ్రీనివాసరావుకు కూడా ఏఎస్ఐగా ప్రమోషన్ లభించింది.


డీఐజీ శ్రీకాంత్ నుంచి ప్రమోషన్ పత్రాన్ని అందుకున్న ఏఎస్ఐ కుమార్


పాడి రైతులకు సంక్రాంతి బోనస్ పంపిణీ


సంక్రాంతి నగదును అందిస్తున్న జోనల్ మేనేజర్ వరప్రసాద్

అనకాపల్లి, న్యూస్‌లీడర్: మండలంలోని తుమ్మపాల పాల ఉత్పత్తిదారుల సంస్థ - 2లో సోమవారం పాల ఉత్పత్తిదారులకు సంక్రాంతి నగదు పంపిణీ చేశారు. 227మంది పాడి రైతులకు రూ.3,87,773లు డెయిరీ జోనల్ మేనేజర్ వర ప్రసాద్, నడిపల్లి గణేష్ చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తుమ్మపాల పాల ఉత్పత్తిదారుల సంస్థ - 2 అధ్యక్షులు పన్నీరు రమణ, పాలకవర్గ సభ్యులు, వేతన కార్యదర్శి దిమ్మల అర్జునరావు పాల్గొన్నారు.

గౌరీపరమేశ్వరుల క్యాలెండర్ ఆవిష్కరణ

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: పట్టణంలోని గవరపాలెం శ్రీగౌరీపరమేశ్వరుల 2019 సంవత్సరం క్యాలెండర్‌ను ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ ఆలయ కళ్యాణ మండపం వద్ద సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గౌరీపరమేశ్వరుల ఉత్సవ కమిటీ ఛైర్మన్ కొణతాల సంతోషి అప్పారావునాయుడు, కొణతాల మురళీకృషి, కొణతాల శ్రీనివాసరావు, దాడి కృష్ణ, మద్దాల శంకరరావు పాల్గొన్నారు.


క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే పీలా

10న సీఎం రాక

యలమంచిలి, న్యూస్‌లీడర్: ఈ నెల 10వ తేదీన ఎలమంచిలి నియోజకవర్గంలో జరిగే జన్మభూమి కార్యక్రమానికి సీఎం చంద్రబాబు నాయుడు హాజరుకానుండటంతో ఏర్పాట్లును సోమవారం జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, స్థానిక ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు, జాయింట్ కలెక్టర్ సృజన, అనకాపల్లి ఆర్‌డీఓ సూర్యకళ తదితరులు పరిశీలించారు. సభావేదిక, ఇతరత్రా ప్రాంతాలను పరిశీలించి అధికారులకు తగు సూచనలు ఇచ్చారు. పంచదార్ల గ్రామదర్శిని పెట్టేందుకు రచ్చబండ, అంగన్వాడి, పంచాయతీ, హైస్కూలు ప్రాంగణాన్ని పరిశీలించి సందర్శించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ డి. రంగనాయకులు అంబలి మండల టిడిపి అధ్యక్షులు దిల్‌బాబు, తహశీల్దార్ అప్పలరాజు, రాంబిల్లి ఎలమంచిలి మండల అధికారులు పాల్గొన్నారు.

రూ.15లక్షలతో పంచాయతీ భవన నిర్మాణం


చురుగ్గా సాగుతున్న పంచాయతీ భవన నిర్మాణ పనులు

మాడుగుల, న్యూస్‌లీడర్:

మాడుగుల మండలం కేజేపురం గ్రామంలో 15లక్షల రూపాయల నిధులతో పంచాయతీ భవన నిర్మాణ పనులు ప్రారంభించామని మాజీ సర్పంచ్ పెంటకోట అప్పారావు సోమవారం ఉదయం తెలిపారు. పంచాయతీ భవనం శిథిలం కావడంతో దానిని పడగొట్టించి నూతన భవన నిర్మాణానికి లక్షా 50వేల రూపాయలు ప్రభుత్వానికి కట్టడం జరిగిందని ఎన్ఆర్‌జీఎస్ ద్వారా రూ.13లక్షల 50వేలు నిధులు మంజూరయ్యాయని, మొత్తం 15లక్షలతో భవన నిర్మాణ పనులను పూర్తి చేయడానికి ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. ప్రస్తుతం పంచాయతీ భవనాన్ని అద్దె భవనంలోకి మార్చడం జరిగిందని చెప్పారు. రెండు మూడు నెలలులోగా పనులు పూర్తయ్యే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాపేటి జోగినాయుడు, కాళ్ల జగన్ పాల్గొన్నారు.

ముదిరాజ్‌లకు ప్రాధాన్యతనివ్వాలి

అనకాపల్లి, న్యూస్‌లీడర్:

పట్టణంలోని నెహ్రూచౌక్ గల విశాఖపట్నం జిల్లా ముదిరాజ్‌ల సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయంలో విశాఖ జిల్లా ముదిరాజ్‌ల సంక్షేమ సంఘం జిల్లా పదాధికారుల విస్తృత స్థాయి సమావేశం ఆదివారం సాయంత్రం జరిగింది. జిల్లా అధ్యక్షుడు కనికళ్ల బాబాజీ అధ్యక్షతన సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షులు గుడాల సత్యనారాయణ హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం ముదిరాజ్‌ల అభ్యున్నతికి కృషి చేయాలని కోరారు. బీసీలపార్టీగా చెప్పుకుంటున్న టీడీపీ ప్రభుత్వం 2014 ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చలేదన్నారు. తమ సామాజిక వర్గానికి ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వకపోవడాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు గుడాల సూర్యప్రకాశరావు, జీవీ రమణ పాల్గొన్నారు.

ఎట్టకేలకు డివైడర్ల నిర్మాణం

మాకవరపాలెం, న్యూస్‌లీడర్:

ఎట్టకేలకు నూతనంగా నిర్మిస్తున్న రహదారికి మధ్యలో డివైడర్ల నిర్మాణం చేపట్టారు. తాళ్లపాలెం పెదబడ్డేపల్లి వరకు కొత్తగా రోడ్డును నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. అయితే మండలం కేంద్రంలో రెండు వైపులా రోడ్డును వేసి మధ్యలో డివైడర్లకు ఖాళీ వదిలేశారు. అయితే అధికా రులు రెండు రోజులుగా డివైడర్ల నిర్మాణం చేపట్టారు. ఇవి పూర్తయితే పూర్తిగా ప్రమాదాలను అరికట్టవచ్చు.

జగన్మోహన్‌రెడ్డికి మెమోంటో బహుకరణ

కశింకోట, న్యూస్‌లీడర్: శ్రీకాకుళం జరుగుతున్న వైఎస్సార్ సీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి ప్రజా సంకల్ప పాదయాత్రకు విశాఖ జిల్లా వైఎస్సార్ సీపీ అధికార ప్రతినిధి మళ్ల బుల్లిబాబు జగన్మోహన్‌రెడ్డికి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో చేసిన పాదయాత్ర మెమోంటోను తయారు చేసి ఆదివారం సాయంత్రం అందజేశారు. బుల్లిబాబుతో వైఎస్సార్ నాయకులు బుద్ద శివ, వై.శ్రీను, పీడర్ వైజ్‌మెన్ తదితరులు పాల్గొన్నారు.


మెమోంటోను అందిస్తున్న బుల్లిబాబు

మాడుగుల అభివృద్ధికి ఎంపీ ముత్తంశెట్టి కృషి


మాడుగుల, న్యూస్‌లీడర్: అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాడుగుల మండలంలో పలు రకాల అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేస్తున్నారు. ప్రస్తుతం మాడుగుల బస్టాండ్ ఆవరణలో ఐదు లక్షలతో మరుగుదొడ్ల నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. రెండు నెలల్లోగా పనులు పూర్తి చేశామని మండల ఉపాధ్యక్షుడు పెరుమాళ్ల వెంకటరావు తెలిపారు. ఇప్పటి వరకు మాడుగుల గ్రామంలో బస్టాండ్ ఆవరణలో బస్‌షెల్టర్ నిర్మాణానికి ఐదు లక్షలు, శ్రీమోదకొండమ్మ అమ్మవారి ఆలయంలో కమ్యూనిటీ భవనానికి ఐదు లక్షలు, దొర్లవీధిలో సామాజిక భవనానికి ఐదు లక్షలు, గవర్నమెంట్ ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి ఏడు లక్షలు, నూకాలమ్మ గుడి వద్ద కమ్యూనిటీ భవనానికి ఐదు లక్షలు, జగన్నాథస్వామి ఆలయం వద్ద ఇంద్రజ్యుమ్న హాలుకు ఐదు లక్షలు, బోర్లు నిమిత్తం ఐదు లక్షలు, జూనియర్ కళాశాల విద్యార్థుల టాయిలెట్లకు ఐదు లక్షలు నిధులు మంజూరు చేసి పనులు పూర్తయ్యాయని పెరుమాళ్ల వెంకటరావు తెలిపారు. కేజేపురం కమ్యూనిటీ భవనానికి ఐదు లక్షలు, కింతలిలో బస్‌షెల్టర్ నిర్మాణానికి ఐదు లక్షలు నిధులు మంజూరై పనులు పూర్తయ్యాయని తెలిపారు. ప్రస్తుతం కేజేపురం జంక్షన్ బస్‌షెల్టర్ నిర్మాణానికి ఐదు లక్షలు నిధులు మంజూరై పనులు ప్రారంభమయ్యాయని మాడుగుల మండల అభివృద్ధికి ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు పూర్తిగా కృషి చేస్తున్నారని తెలిపారు.

సమాజాభివృద్ధిలో పత్రికలు కీలకం

మంత్రి అయ్యన్నపాత్రుడు

గొలుగొండ, న్యూస్‌లీడర్

నవనిర్మాణ సమాజంలో అభివృద్ధికి పత్రికలే కీలకమని రాష్ట్ర రోడ్లు భవనాలశాఖా మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడు అన్నారు. గొలుగొండలో ఏపియుడబ్ల్యూజె నర్సీపట్నం ప్రెస్‌క్లబ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన మంత్రి మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో గల సమస్యలు పాలకులు దృష్టి కి తీసుకురావడంతో వాటిసమస్య పరిష్కారానికి తమ నాయకులు కృషి చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో విలేకరుల సమస్యలపై టీడీపీ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. అక్రిడేషన్ కలిగిన ప్రతీ విలేకరుకు ఇంటి నిర్మాణానికి స్థలంతో పాటు ఇళ్లు మంజూరుకు కృషి చేస్తున్నామన్నారు. దేశంలో ఎపిడబ్ల్యూజె యూనియన్ విలేకరుల సమస్యలపై పోరాటాలు సాధించే దిశగా ఎదిగిందన్నారు. యూనియన్‌నాయకులు పలు సమస్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువచ్చారన్నారు. ఆయా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్నామన్నారు.


మంత్రిని సన్మానిస్తున్న పాత్రికేయులు

అనంతరం గొలుగొండ మండల పాత్రికేయులు మంత్రి అయ్యన్నపాత్రుడు, అయ్యన్న యువసేన అధ్యక్షులు చింతకాయల విజయ్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం మార్కెట్ కమిటీ ఛైర్మన్ అడిగర్ల అప్పలనాయుడు, ఏపియుడబ్ల్యూజె రాష్ట్ర ఉపాధ్యక్షుడు పసుపులేటి రాము, రూరల్ జిల్లా కార్యదర్శి సిహెచ్‌బిఎల్.స్వామి, నర్సీపట్నం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఏడి.బాబు, కార్యదర్శి రాజు, రాష్ట్ర నాయకులు సిహెచ్.చిన్నయ్యనాయుడు, ఇతర పాత్రికేయులు పాల్గొన్నారు.

సూర్యకుమారికి ఘన సన్మానం

నర్సీపట్నం రూరల్, న్యూస్‌లీడర్

జికెవీధి కస్తూర్బా విద్యాలయంలో స్పెషల్ ఆఫీసర్‌గా పని చేస్తున్న వాకపల్లి సూర్యకుమారి సావిత్రిభాయ్ పూలే రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందింది. రాష్ట్ర ప్రభుత్వం తరపున రాష్ట్ర మంత్రి గంటాశ్రీనివాసరావు చేతుల మీదుగా అవార్డు స్వీకరించారు. ప్రభుత్వం 25 గ్రాముల వెండి పతకం, రూ.25వేల నగదు బహుకరించింది. ఈ సందర్భంగా సూర్యకుమారికి నర్సీపట్నంలో సెంటినరి బాప్టిస్ట్ చర్చిలో పెద్దలు విన్సంట్‌కుమార్, దేవానంద్, ఆడారి జర్మిరవికుమార్ తదితరులు సన్మానించారు. ఈ సందర్భంగా సూర్యకుమారి మాట్లాడుతూ గిరిజన విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దానని తెలిపారు. ఉపాధ్యాయునిగా స్పెషల్ ఆఫీసర్‌గా అధికారులు, నాయకులు మెచ్చుకొనే విధంగా పని చేసినట్లు తెలిపారు. ఈ అవార్డు తన జీవితంలో మర్చిపోలేని ఆనందాన్ని, సంతృప్తిని ఇచ్చిందని తెలిపారు.


ఉత్తమ ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న దృశ్యం

చంద్రబాబుకు ఓటమి భయం పట్టుకుంది: మాజీ మంత్రి బాలరాజు

చింతపల్లి, న్యూస్‌లీడర్

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడకు ఓట మి భయం పట్టుకుందని జనసేన ఉత్తరాంధ్ర నాయకులు, మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు అన్నారు. చింతపల్లిలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గత ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ నాయకులు రాహుల్‌గాంధీకి రాష్ట్రంలో అడుగుపెట్టే హక్కు లేదని మాట్లాడిన చంద్రబాబు, ఇప్పుడు ప్రధానమంత్రి మోదీ ఏ ముఖం పెట్టుకొని వస్తారని ప్రశ్నిస్తున్నారని చెప్పారు. గత ఎన్నికల్లో జనసేన అధినేత పవన్‌కల్యాణ్ మద్దతుతో గెలుపొందిన చంద్రబాబుకు ఇప్పుడు పవన్ మద్దతు లేకపోవడంతో ఓటమి తప్పదని భావించి కలిసివస్తే కాదనమని, రాష్ట్రం ఒక్కటవుదామని మాయమాటలు చెబుతున్నారన్నారు. చంద్రబాబుతో కలవాల్సిన అవసరం తమకు లేదని తాము సొంతంగా పోరాటాలు చేస్తామన్నారు. జనసేన మండల పార్టీ అధ్యక్షుడు ఉగ్రంగి లక్ష్మణరావు, మాజీ సర్పంచ్ చిన్నబ్బాయి పాల్గొన్నారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్ ఉత్తరాంధ్ర జోన్

విశాఖపట్నం

మంగళవారం 8-1-2019

సార్వత్రిక సమ్మె విజయవంతం చేయాలి

మెంటాడ, న్యూస్ లీడర్ ఈనెల 8,9 తేదీల్లో నిర్వహించన్ను సార్వత్రిక దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజన నిర్వాహకుల సంఘాల అధ్యక్షులు జి.సన్యాసమ్మ, వరలక్ష్మి కోరారు. కార్మికులు సమస్యలు ఎన్నో సంవత్సరాలనుంచి అపరిష్కృతంగా ఉన్నాయని వాటిపై సమ్మె చేపడుతున్నట్లు తెలిపారు.

గిరిజన సమస్యలు తక్షణం పరిష్కరించాలి

సీపీఎం నేత శ్రీనివాసరావు



గిరిజనులకు దుప్పట్లు అందజేస్తున్న సీపీఎం నేతలు

విశాఖపట్నం,న్యూస్‌లీడర్ : అరుకు మండలం మాదల పంచాయితీ దోమల జోరు, రత్తకండి గ్రామాల్లో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు వి.శ్రీనువాసరావు పర్యటించారు. ఈ సందర్భంగా ఆగ్రామాల్లో ఉన్న గిరిజన ప్రజలకు శ్రీనువాసరావు చేతుల మీదగా రగ్గులు పంపిణీ చేశారు. అనంతరం ఆ గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రత్తకండి గ్రామంలో షెడ్‌లో నిర్వహిస్తున్న ప్రభుత్వ పాఠశాలను పరిశీలించారు. నిత్యం అభివృద్ధి జపం జపిస్తూ గిరిజన ఉద్ధరణే నాధ్యేయం అని గొప్పలు చెప్పుకొనే చంద్రబాబు గిరిజన గ్రామాల్లో సొంత భవనాలు లేక షెడ్‌లు, పాకలు నిర్వహిస్తున్న పాఠశాలలు మీకు కనిపించడంలేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం వెం టనే పాఠశాలకు సొంత భవనాలకు నిధులు విడుదల చేసి నిర్మించాలన్నారు. దోమలజోరు, రత్తకండి గ్రామాలకు మోడల్ కాలనీలు వెంటనే నిర్మించి వారికి ఇవ్వాలని, బొండుగుడి జంక్షన్ నుండి దోమలజోరుకు రోడ్డు మంమ్మతులు చేయాలని, తీవ్రమైన చలితో బాధపడుతున్న గిరిజన ప్రజలందరికీ ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ ద్వారా నిధులు విడుదల రగ్గులు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాధం, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె. సురేంద్ర, ఎస్ఎఫ్ఐ నాయకులు పి.రామన్న, పాల్గొన్నారు.

వార్డుల్లో వైసీపీ 'నిన్ను నమ్మం బాబు'



వార్డుల్లో ప్రచారం చేస్తున్న వైసీపీ నేత కె.కె.రాజు

ఎన్ఏడ్,న్యూస్‌లీడర్ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న నిన్ను నమ్మం బాబు అనే కార్యక్రమంలో బాగంగా 37 వ వార్డు,బర్మా క్యాంప్,పెద్ద కొత్తూరు దగ్గర వార్డు అధ్యక్షు డు బొడ్డెటి.నాగు ఆధ్వర్యంలో మీటింగ్ మరియు వార్డులో రాలీ జరిగింది.ఈ కార్యకరమానికి విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కె.కె.రాజు హాజరయ్యి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు .ఈ సందర్భంగా కె.కె.రాజు మాట్లాడుతూ ఈ ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారంలోకి వచ్చి నాలుగున్నర ఏళ్ళు కావస్తున్నా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ఈ ప్రభుత్వం విఫలమైందని కాబట్టి ఇక చంద్రబాబు చెప్పే కల్లబొల్లి కబుర్లు విని ప్రజలు మోసపోవద్దని, మన అధినేత జగనన్న తీసుకువస్తున్న నవరత్నాలు పథకాలతో మనకు స్వర్ణయుగం రానుందని కావున ప్రతి ఒక్కరు సైనుకుల్లా పనిచేసి వచ్చే ఎన్నికల్లో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రములో అనురాధ,తుల్ళి.చంద్రశేఖర్, రాయుడు శ్రీను,పీలా.వెంకటలక్ష్మి,రేయ్యి.వెంకట రమణ, శశికళ, కాయిత పైడి రత్నాకర్,బి.వై.రావు, పమోటి.బాబ్జీ,హరి పట్నాయక్, కె.చిన్నా,నంభల్ల,ఈశ్వర రావు,సాడి. పద్మా రెడ్డి,రాజ్ కుమార్,బి.గోవింద్ రాజు,యస్. ఎ.స్వామి,పద్మ,పి గోపి,పి.అప్పారావు,జి.శ్రీను,వి.అప్పారావు ,సాగర్, సాయి,కె.శ్రీను, యం.శ్రీను,గిరి,శ్రీను, చిన్నా,శ్రీరాములు,మంగరాజు,రంజిత్, వింతనాల.శివ ప్రసాద్,తదితరులు పెద్దయెత్తున పాల్గొన్నారు.

32 వార్డులో ....

32 వ వార్డు,శ్రీనివాస నగర్, సాయి బాబా గుడి దగ్గర 32వ వార్డు అధ్యక్షులు కె.వి.బాబా ఆధ్వర్యంలో కె.కె.రాజు తుళ్ళి. చంద్ర శేఖర్, ఆళ్ళ.శివ గణేష్,రాయుడు శ్రీను,బర్కత్. ఆలి,రేయ్యి.వెంకట రమణ, యస్.రమణ బాబు,చిన్నబాబు, అలివేణి,యస్. శివ,పి.రాంబాబు,కె.ప్రసాద్,టి.ప్రసాద్, యఎన్.నఎగుణ,బాలవమని, సోపియ బేగం,మోతి,యిష్మైల్,సీతా,లావణ్య,వరలక్ష్మి, రాజేశ్వరి, పద్మ, వెంక టరావు, హాయిబు, భాష,సారిపల్లి. గోవింద్, ,సేనాపతి.అప్పారావు, పమోటి.బాబ్జీ, అబ్బాస్,జి.వి. రమణా రెడ్డి,కె.చిన్నా,నంభల్ల, ఈశ్వర రావు,వైసి ద్దార్థ రాజు,కె.సూర్య,జి.జ్యోతి,బి.గోవింద్ రాజు, యస్. ఎ.స్వామి, ఐ.రవి కుమార్,సరస్వతమ్మ, అమ్మజి,రాఘవులు, శివ, పాల్గొన్నారు.

33 వార్డులో ..

33 వ వార్డు, తాటిచెట్లపాలెం,సంతోషి మాత గుడి వద్ద 33వ వార్డు అధ్యక్షుడు దుప్పలపుడి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో మీటింగ్ మరియు వార్డులో ర్యాలీ జరిగింది.ఆళ్ళ.శివ గణేష్,రాయుడు శ్రీను,బర్కత్ .ఆలి,రేయ్యి.వెంకట రమణ,సారిపల్లి.గోవింద్, ముత్యం. సూర్యారావు, ఆళ్ళ.శ్రీను, పమోటి.బాబ్జీ,గంగా మహేష్,జి.వి.రమణా రెడ్డి,హరి పట్నాయక్, కె.చిన్నా,నంభల్ల, ఈశ్వర రావు,సాడి.పద్మా రెడ్డి,వై.సిద్దార్థ రాజు,కె.సూర్య, జి.జ్యోతి, బి.గోవింద్ రాజు,యస్. ఎ.స్వామి,తిరుమల రావు,తులసి రామ్,యం.డి.గౌష్,డి.పద్మ, బి.శ్రీను,బి.గణేష్, బి.ఈశ్వర్ రెడ్డి, రాణి,మంజుల,ఎన్.కుమార్, కె.రామారావు, కాధర్,కన్నప్ప డు,సం తోష్,శ్రీ కాంత్, సరస్వతమ్మ,అమ్మజి, శివ,తదితరులు పెద్దయెత్తున పాల్గొన్నారు.

టిడీపీ హయాంలోనే అభివృద్ధి

ప్రభుత్వ విప్ గణబాబు



జన్మభూమి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గణబాబు

గోపాలపట్నం,న్యూస్‌లీడర్ 6విడత మా ఊరు జన్మభూమి కార్యక్రమం 68వ వార్డు ప్రశాంత్ నగర్ లో జరిగింది ఈ కార్యక్రమానికి వేలాదిగా ప్రజలు తరలివచ్చారు ముందుగా స్త్రీలకు సీమంతాలు చేసి ఆశీర్వదించారు ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రభుత్వ విప్ పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ సమర్థవంతమైన నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు పవర్ఫుల్ ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దిన ఘనత చంద్రబాబు నాయుడు దేనన్నారు హుదూద్ ఇలాంటి ప్రళయాన్ని తాట్టుకొని మూడు రోజుల్లోనే విద్యుత్తును నిత్యవసర వస్తువులను అందజేశారన్నారు లోటు బడ్జెట్ ఉన్న పేద బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందిస్తూ అందిస్తుందన్నారు అనంతరం అనంతరం ఆదరణ పథకం ద్వారా వచ్చిన పనిముట్లను లబ్ధిదారు లకు అందజేశారు అలాగే కొత్తగా ఏర్పరచిన ఎంబీసీ కార్పొరేషన్ ద్వారా 20 మంది దాసరి కులస్తులకు 30 వేలు చొప్పున అంద చేశారు అలాగే కొత్తగా ఏర్పరచిన ఎంబీసీ కార్పొరేషన్ ద్వారా 20 మంది దాసరి కులస్తులకు 30 వేలు చొప్పున అంద చేశారు 6వ జోన్ కమిషనర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి స్పెషల్ ఆఫీసర్ విజయ మనోహర్ గోపాలపట్నం తహసీల్దార్ లచ్చు పాత్రుడు టౌన్ ప్లాన్ అధికారులు రామలింగారెడ్డి రాజు అలాగే విద్యుత్ శాఖ అధికారులు సివిల్ సప్లై అధికారులు ఏ పి డి ఓ ప్రసాద్ అధిక సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు

ఘనంగా ఫ్రెండ్స్ కామెడీ క్లబ్ వార్షికోత్సవాలు




విశాఖపట్నం, న్యూస్‌లీడర్: ఫ్రెండ్స్ కామెడీక్లబ్ 7వ వార్షికోత్సవాలు స్థానిక పౌరగ్రంథాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక వినోదాల విందు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జివిత్రినాథ్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ప్రవీణ్ ప్రార్థనాగీతం, స్వాగతోపన్యాసం అధ్యక్షులు ఎంవి సుబ్రహ్మణ్యం చేసారు. ఈసందర్భంగా ప్రముఖ మెజీషియన్ అక్తర్ చేసిన విన్యాసాలు, ప్రముఖ డోనాల్డ్ డక్ ఆర్టిస్ట్ బొట్టా నాగేశ్వరరావు తనదైన శైలిలో ఆహూతులను అలరించారు. కామెడీక్లబ్ సభ్యులు ప్రదర్శించిన బస్‌స్టాప్, సినిమా ఇంటర్వ్యూ, ఆఫీసర్, చేపల అమ్మకం, షాప్ ఓపినింగ్, హలోబ్రదర్ తదితర స్కిట్స్ కడుపుబ్బ నవ్వించాయి. హాస్యనటులు ఆంద్రా బ్యాం కు సుబ్రహ్మణ్యం, జివిత్రినాద్, కోరుకొండ రంగా రావు, ఇమ్మంది ఈశ్వరరావు, నాగరాజు, నాగార్జున, డాక్టర్ సీతారామకృష్ణారావు, సీతారం సేతపతి, కోరుకొండ శేషగిరిరావు, ప్రసాద్, కోటేశ్వరరావు తదితరులు తమ నటనా కౌశలం ప్రదర్శిస్తూ ఆహూ తులను మైమరపించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, ఆచార్య జివి నాగేశ్వరరావు, ఎసిపి ప్రభాకర్, వి పద్మజారెడ్డి, తిలక్‌పట్నాయక్, జి కృష్ణ, స్టార్‌మేకర్‌స త్యానంద్, హాస్యాభి మానులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

రణస్థలం,న్యూస్‌లీడర్: మండలకేంద్రం జిల్లాపరిషత్ హైచ్ స్కూల్ ఆవరణలో రణస్థలం అంభేద్కర్ సమైఖ్యమిషన్ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యింది. అధ్యక్షులుగా బవిరి రమణ, ఉపాధ్యక్షులుగా కొయ్యాన అప్పారావు, యామల మల్లేసు, యామల తవుడు, యజ్జ సోములు, దుక్క అప్పారావు,ప్రధానకార్యదర్శిగా పల్ల నీలయ్య,కార్యదర్శులుగా పుల్లగూర శ్యామ్‌బాబు, వై అప్పారావు, కోశాధికారిగా పల్ల అప్పన్న, గౌరవ అధ్యక్షులుగా బుడుమూరు ఎల్లారా వు, టొంపల అప్పారావు, దుంగ వెంకటరావు, సలహాదారులుగా యామల నాగరాజు,గాలి అప్పారావు,బి రాము,కార్యవర్గ సభ్యులుగా కొయ్యాన త్రినాధరావు,కొయ్యాన కోటేశ్వరరావు,కుప్పిలి అప్పారావు,తాలాడ రాము, తోట రామకృష్ణ,గుడివాడ నర్సిములు,దేబారికి ఉగాది,డి దుర్గారావు,డి కుమార్,వై శంకరరావు తదితరులు నూతన కమిటీ ఏకాగ్రీవంగా ఎన్నికైనట్లు వారు తెలిపారు

దయాసాగరుడు శ్రీ కుసుమ హరనాధుడు

ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ దు వ్వాడ రాజీవ్‌నగర్‌లో గల శ్రీ కుసుమ హరనాథ ఆశ్రమంలో నూతన సంవత్సరాన్ని పురస్కరిం చుకొని లోకకల్యాణా ర్థం కమిటీ వారి ఆధ్వర్యంలో ఆనందమిళన్ పేరిట సంకీర్తన జ్ఞాన యజ్ఞం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఆశ్రమ అధ్య క్షు లు బి.వి. బాబాజీ దంప తు లు జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఆనంద మిళన్ సంకీ ర్తన జ్ఞానయజ్ఞం సందర్భంగా మంది రంలో వేంచేసియున్న దివ్య మంగళ మూర్తులు శ్రీ కుసుమ హరనాధులకు ప్రత్యేక పూజలు, కుంకు మార్చనలు నిర్వహించడమైనది. శ్రీ కుసుమ హరనాధుని ప్రేమతత్వంపై ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్ ప్రవచనం చేస్తూ దయాసా గరు డైన శ్రీ కుసుమ హరనాధుని భక్తి శ్రద్ధలతో పూజించాలన్నారు. ఆశ్రమ అధ్యక్షులు బి.వి.బాబాజీ, కార్యదర్శి ఆర్.వి.ఎస్. రమే ష్, సహాయ కార్యదర్శి కె. మంగరాజు తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమి లో వినతుల వెల్లువ

బొబ్బిలి(న్యూస్ లీడర్)- జన్మభూమి మా ఊరు గ్రామసభలకు వినతులు వందల సంఖ్యలో వస్తున్నాయి. ఒక్కరోజులో 16 పంచాయితీల్లో నిర్వహించినసభలలో 590 వినతులు అధికారులకు అందాయి. వాటిని ఆన్‌లైన్ చేసే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. ప్రధానంగా రేషన్‌కార్డులు,ఇళ్లు, ఫించన్ల కోసం అధిక సంఖ్యలోవినతులు అందినట్లు అధికారులు తెలుపుతున్నారు.

పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



గర్భిణులకు సీమంతాలు చేస్తున్న దృశ్యం

విశాఖపట్నం, న్యూస్‌లీర్ : 36వ వార్డుకు దగ్గరగా ఉన్న రైతు బజార్ దగ్గర 6వ విడత జన్మ భూమిమన ఊరు కార్యక్రమం జరిగినది .ఎంబీసీ ఛైర్మెన్ కాకి గోవిందరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన జన్మభూమిమన ఊరు కార్యక్రమానికి 37వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గంకల అప్పారావు హాజరై జ్యోతిప్రజ్వలన చేసిన ఈకార్యక్రమంలో బీజేపీ ఉత్తర నియోజక వర్గ ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు, ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భం గా గంకల అప్పారావు మాట్లాడుతూ 35 ,36 ,37,38 ,41 తదితర వార్డులకు ఉపయోగపడే విధంగా అన్న కాంటీన్ ఏర్పాటు చేయించాలని విష్ణుకుమార్ రాజును ఆయన కోరారు తెలియజేసారు. అనంతరం పలువు రు గర్భిణులకు సీమంతాలు చేసారు.

జనసేనలో చేరిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి



ఎన్ ఏ డీ, న్యూస్ లీడర్ ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆ సంఘం పోలిట్బ్యూరో సభ్యుడు ఎన్ని శ్రీనివాసరావు జనసేన పార్టీలో చేరారు. విజయవాడలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సారధ్యంలో శ్రీనివాస రావు తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ పార్టీ ఆసియా సిద్ధాంతాలకు అనుగుణంగా పని చేయాలని పిలుపునిచ్చారు. దీంతో పాటు జన సైనికులకు సమన్వయం చేసుకుని కార్యక్రమాలను కొనసాగించాలని సూచించారు. ఎన్ని శ్రీనివాసరావు మాట్లాడుతూ అందరి సహాయ సహకా రాలతో జనసేన పార్టీ నియోజకవర్గంలో బలోపేతం చేస్తామన్నారు. బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేయడంతో పాటు ఆయా సమస్యలను ఎప్పటికప్పుడు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కారం చేసే విధంగా ముందుకు సాగుతామన్నా రు.నియో జక వర్గం పరిధిలోని నాలుగు మం డలాల్లో పా ర్టీ అభిమానులు జనసైనికులు సమ న్వయం చేసుకుంటూ అభివృద్ధికి కృషి చేయడం జరు గుతుం దన్నారు ఎన్ని శ్రీనివాసరావు జనసేన పార్టీలో చేరడం పట్ల అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


పంట నష్టపరిహారాలు చెల్లించాలంటూ రైతుల ఆందోళన

పాచిపెంట,న్యూస్ లీడర్ కోటికి పెంట జన్మ భూమి కార్యక్ర మంలో పంట నష్ట పరిహారా లు చెల్లించాలంటూ ఆ గ్రామా నికి చెందిన రైతులు ఆందోళన చేసి అధికారులను నిలదీ శారు. మండలం లోని కోటికి పెంట, తాడూరు పంచాయతిలలో జన్మభూమి కార్యక్ర మం రసా బాసగా ముగిసింది ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పిన్నింటి ప్రసాద్‌బాబు, ఏఎంసి చైర్మెన్ పిన్నింటి ఈశ్వరరావు, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ ముఖి సూర్య నారాయణ, మాజీ సర్పంచ్ పంచాది బలరాం, ఎమ్మార్వో కె. నాగేశ్వర రావు, గురువునాయుడు పేట వైద్యాధికారి డాక్టర్. డి. శివ కుమార్, బి. హేమలత, అధిక సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నియో జక వర్గ పరిశీలకులు మాట్లాడుతూ జిల్లాలో 8 కోట్ల 50 లక్షలు రూపాయలు చంద్రన్న పెళ్లి కానుక పథకం కింద జమ అయ్యినట్లు తెలిపారు.

కురుపాంలో ..


పంచాయితీ ఎన్నికలను వెంటనే నిర్వహించాలని ప్రభుత్వం పంచాయితీ ఎన్నికలలో జాప్యం చేయడం దారుణమని ఆదివాసీ చైతన్యసేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆరిక సూర్యనారాయణ ఆరోపించారు. హైకోర్టు పంచాయితీ ఎన్నికలను నిర్వహించాలని స్పష్టం చేసినప్పటికీ ప్రభుత్వం అమలు చేయడంలేదన్నారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ



విశాఖపట్నం,న్యూస్‌లీడర్ అక్షయపాత్ర ఫౌండేషన్ , టచ్ స్టోన్ చారిటీస్ ఆధ్వర్యంలో పాత నోట్ బుక్స్ సేకరించి వాటిని కొత్త నోట్ బుక్స్‌గా తయారు చేసి . ప్రభుత్వ పాఠశాలలో చదువు చున్న విద్యార్థులకు అందజేస్తున్నారు ఈసేవ కార్యక్రమాలలో ప్రజలందరూ భాగ స్వాములు కావాలని ఫౌండేషన్ కోరుతుంది అలాగే దాతలు తమ ఉన్న పాతపుస్తకములు ,పాత నోట్ బుక్స్ సేకరించి వాటిని మాకు అందించి ఈ బృతర కార్యక్రమంలో భాగస్వా ములు కావాలని కోరుతున్నారు. పూర్తి వివరాలకు అక్షయపాత్ర ఫౌండేషన్ ఎంవీపీ కాలనీ . లేదా అక్షయపాత్రఫౌండేషన్, ఐటిఐజంక్షన్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, కంచర పాలెం కేంద్రాలలో సంప్రదించాల్సిందిగా కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో అంబరీష దాస స్వామిజి సభ్యులు అక్షయ పాత్ర ఫౌండేషన్ వారు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు

రైతు సేవాసహకార సంఘ అధ్యక్షులుగా మల్లేశ్వరరావు




సీతంనాయుడు నామినేషన్ ఉపసంహరిం చుకోవడం వలన ఎన్నిక ఏకాగ్రీవంగా ముగిసింది.

రణస్థలం,న్యూస్‌లీడర్: రణస్థలం రైతు సేవా సహకార సంఘం (ఎఫ్ఎస్‌సిఎస్) అధ్యక్షులుగా కరిమజ్జి మల్లేశ్వరరావు ఏకాగ్రీవంగా ఆదివారం ఎన్నికయ్యారు. జిల్లా డిఆర్ ఆఫీసుకు చెందిన యం జయ ఎన్నికల అధికారిగా వ్యవహరించి ఆమె మల్లేశ్వరరావు అధ్యక్షునిగా ఎన్నిక కాబ డినట్లు తెలిపారు. ఈ ఎన్నిక కొంత సేపు నాట కీయపణామంగా సాగింది. ఎఫ్ఎస్‌సి ఎస్‌లో 11 మంది డైరెక్టర్లు ఉంగడా వారిలో కరిమజ్జి మల్లేశ్వరరావు, పతివాడ సీతంనా యుడు అధ్యక్షపదవికి ఉదయం నామినేషన్లు దాఖలు చేశారు. ఈ ఎన్నిక సుమారు 4 గంటలు సేపు ఆశక్తిని రేకెత్తించి చివరకు సీతంనాయుడు నామినేషన్ ఉపసంహరిం చుకోవడం వలన ఎన్నిక ఏకాగ్రీవంగా ముగిసింది.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

పార్వతీపురం,న్యూస్‌లీడర్ పార్వతీపురం పట్టణంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపే తానికి కృషి చేయాలని నియోజకవర్గ సమన్వయకర్త ఎ.జోగారావు కోరారు.పార్టీ కార్యాలయంలో బూత్ కమిటీ కన్వీనర్లు, కౌన్సిలర్లతో సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పార్టీ కోసం కష్టపడి పనిచేయాలని సూచించారు.

పించను పంపిణీపై పిర్యాదు




కోటబొమ్మాళి, న్యూస్‌లీడర్ :మండలంలో గల యలమంచిలి పంచాయతీకి చెందిన కవిటి చిన్నబాబుకు సంబందించిన 2018 అక్టోబర్, నవంబర్, డిశంబర్ నెలలకు గాను ప్రభుత్వం మంజూరు చేసిన ఎన్‌టీఆర్ భరోసా పించను డబ్బులు విత్‌డ్రా చేసి ఇప్పటి వరకు తనకు అందివ్వలేదని సంబందిత లబ్ధిదా రుడు కోటబొమ్మాళి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పించను నెంబర్ 10149143, ఆధార్ నెంబర్ 3496కు సంబందించి పెద్దబమ్మిడి కార్యదర్శి నుంచి బయోమెట్రిక్ వేయగా పించను మంజూరు అయ్యిందని అయితే ఆ డబ్బులు మూడువేలు రూపాయిలు యలమంచిలికి చెందిన సీసీఎఫ్ బ్యాంకు నుంచి డ్రా చేసి ఇప్పటి వరకు తనకు ఇవ్వలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయం పై స్థానిక ఎంపీడీఓ రేణుక దృష్టికి తీసుకెళ్ళగా వెంటనే పించను డబ్బులు అందజేయాలని సంబందిత సీసీఎఫ్‌కు అదేశించారని అయినప్పటికీ ఆయన స్పందించలేదని లబ్ధిదారుడు చిన్నబాబు ఆందోళన వ్యక్తం చేశాడు. ఈ విషయంపై ఆ సొమ్ముకు సంబందిత పంపిణీ దారుడు స్వాహాచేసి తనకు అన్యాయం చేసాడన్న అనుమానం వ్యక్తం చేశాడు. దీనిపై ధర్యాప్తు జరిపి న్యాయం చేయాలని పోలీసులకు కోరాడు.



మురళీనగర్ వానప్రస్థ వృద్ధాశ్రమానికి వాసవీక్లబ్ గ్రేటర్ విశాఖ కపుల్స్ నిత్యావసర సరుకులను పంపిణీ చేసారు. క్లబ్‌సభ్యులు వంకాయల శ్రీరామ్ సహకారంతో అందచేసినట్టు అధ్యక్షురాలు సన్నిధి లక్ష్మి తెలియ చేశారు. కార్యక్రమంలో మణి, కరుణ, అధికసంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు. -న్యూస్‌లీడర్, విశాఖపట్నం.

మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహద పడతాయి

ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య నిరంజన్



విజేతలకు కప్ అందజేస్తున్న ఏయూ రిజిస్ట్రార్ నిరంజన్

విశాఖపట్నం,న్యూస్‌లీడర్ మానసిక ఉల్లాసానికి, శరీర దారుఢ్యానికి క్రీడలు దోహదపడతాయని ఆంధ్ర విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య కె. నిరంజన్ అన్నారు. మరిడిమాంబ బాల్ బాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎ.యు. టెన్నీస్ గ్రౌండ్‌లో నిర్వహించిన ఆహ్వాన బాల్ బాడ్మింటన్ టోర్నమెంట్ ముగింపు సభలో ఏయు. రిజిస్ట్రార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాల్ బాడ్మింటన్ క్రీడకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించడానికి ఎటువంటి పోటీల నిర్వాహకులను రిజిస్ట్రార్ అభినందించారు. రాష్ట్ర రెల్లి కులాల సంక్షేమ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి ఇసుకపల్లి వెంకటేశ్వరరావు ఎకనామిక్స్ ప్రొఫెసర్ జి. సత్యనారాయణ, డ్రిగ్జింగ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ దేవరకొండ సుబ్బారావు, రెల్లి కుల సంఘం కుల పెద్ద నీలాపు వెంకటరావు, సీనియర్ క్రీడాకారులు పి. హనుమంతరావు, ఈశ్వరరావు, వి.ఎస్.ఎన్. రాజు, చినవాల్తేరు రెల్లి వీధి అధ్యక్షులు యన్. ధర్మరాజులు మాట్లాడారు. ఈ సందర్భంగా జాతీయ బాల్ బాడ్మింటన్ క్రీడాకారుడు గణేష్, బాడీ బిల్డర్ సి. హెచ్. సంతోష్ కుమార్‌లను ఘనంగా సత్కరించారు. అనంతరం పోటీలో విజేతగా నిలిచిన ఎ.యు. బాల్ బాడ్మింటన్ క్లబ్, రన్నర్‌గా నిలిచిన మాస్టర్ ఫైవ్ క్లబ్‌లతో పాటు మూడవ స్థానంలో కాకినాడ ఫైర్స్, నాల్గవ స్థానంలో మరిడిమాంబ బాల్ బాడ్మింటన్ క్లబ్‌లకు రిజిస్ట్రార్ కె. నిరంజన్ బహుమతులు అందజేశారు. నిర్వాహకులు చెన్నా అశోక్ కుమార్, సి.హెచ్. మల్లేష్, యస్. గణేష్, సి.హెచ్. రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



కైలాసపురం డిఎల్‌బి హైస్కూల్ పూర్వపు విద్యార్థులు(1980-81) కుటుంబసభ్యులతో సమావేశమయ్యారు. ఈసందర్భంగా అధ్యాపకులు శ్రీరాములు, రామారావును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తుమ్మల త్రినాథ్, ఎస్. సత్యనారాయణ, ఎం.రమణ, ఎన్ సోమినాయుడు, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. -న్యూస్‌లీడర్, విశాఖపట్నం.

సంచలన వార్తా పత్రిక
లీడర్
విశాఖపట్నం
మంగళవారం 8-1-2019

ఎలగెలగా..!!

ఇవేం మాటలూ..లోకేషా



'ఎన్టీఆర్ తో పెట్టుకుని ఇందిరాగాంధీ ఏమయ్యిందో.. చంద్రబాబుతో పెట్టుకున్న మోడీకి కూడా అదే గతి పడుతుంది.." అని అంటున్నాడు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తనయుడు, ఏపీమంత్రి నారాలోకేష్. అంటే.. ప్రధాని మోడీని కాల్చి చంపుతారు.. ఇందిరలా ఆయన హతం అయిపోతారు అని లోకేష్ చెప్పదలుచుకున్నట్టుగా ఉన్నాడు. బతికున్న మని షిని ఉద్దేశించి నువ్వు దారుణంగా చచ్చిపోతావ్... అది కూడా హత్యకు గురి అవుతావ్.. అన్నట్టుగా మాట్లాడటం ఏమిటో ఈ మంత్రిగారికే తెలి యాలి. ఈ మధ్య అటు చంద్రబాబు నాయుడు, ఇటు లోకేష్ బాబు.. ఇలాంటి మాటలే మాట్లాడుతున్నారు.తనతో పెట్టుకున్న వాళ్లెవ్వరూ బాగు పడలేదు.. అని ఈ మధ్యనే చంద్రబాబు నాయుడు హెచ్చరించాడు. ఇటీవలే ఒక బీజేపీ కార్యకర్తను ఫినిష్ అయిపోతావ్.. అని కూడా బాబు హెచ్చరించాడు. ఇప్పుడు లోకేష్ ఏకంగా ప్రధాని మోడీనే హత్యకు గురవు తాడు.. అన్నట్టుగా మాట్లాడుతున్నాడు. ఇందిర గతే మోడీకి పడుతుందని చెబుతున్నాడు.అయినా.. ఈ మధ్యనే ఇందిరది 'ఘనత" అని లోకేష్ అన్నాడు. ఎన్టీఆర్ ను ఆమె గద్దెదించిం దని, ఆ తర్వాత.. ప్రజా వ్యతిరే కతకు జడిసి ఎన్టీఆర్ ను తిరిగి ముఖ్య మంత్రిగా చేసిన ఘనత ఇందిరదే అని లోకేష్ అన్నాడు. ఇప్పుడేమో ఇందిరకు పట్టిన గతి అంటున్నాడు.అయినా.. ఒకవైపు కాంగ్రెస్ పార్టీతో సత్సంబంధాలు నెరుపు తున్నారు తెలుగుదేశం వాళ్లు. ఢిల్లీకి వెళ్లి రాహుల్ కు శాలువాలు కప్పుడుతున్నాడు చంద్రబాబు. మరి ఈ విషయంలో లోకేష్ అప్ డేట్ అయ్యాడో లేదో.. వాళ్ల నాయనమ్మ గురించి ఇలా మాట్లాడితే రాహుల్ ఏ మాత్రం సహించకపోవచ్చు. జాగ్రత్త లోకేష్ బాబూ!

వేరీజ్ నాందెడ్ల?




ఎన్టీఆర్ బయోపిక్ విడుదల ఇంకో రెండురోజుల దూరంలో వుంది. తెలుగు రాష్ట్రాల్లో 9న బుధవారం, అమెరికాలో 8 బుధవారం విడుదల కాబోతోంది. ఈ నేపథ్యం లో ఎన్టీఆర్ రాజకీయ జీవితంలో కీలకమైన వ్యవహారం నాదెండ్ల భాస్కరరావు ఎపిసోడ్ కూడా బయోపిక్ లో వుండబోతోంది. అయితే అది తొలిభాగంలో కాదు, మలిభాగం మహానా యకుడులో వుంటుంది. అందువల్ల తొలిభాగానికి ఎటువంటి సమస్య వుండకపోవచ్చు.నాదెండ్ల ఈ ఇంటర్వ్యూల్లో చంద్రబాబు గురించి, ఎన్టీఆర్ పిల్లల గురించి చాలా డిటైల్డ్ మాట్లాడారు. అసలు వెన్నుపోటు వారిదే అని వివరించారు. ఎన్టీఆర్ ఆస్తి, ఎన్టీఆర్ డబ్బులు, ఎన్టీఆర్ అధి కారం, ఎన్టీఆర్ పార్టీ ఇలా ప్రతి ఒక్కటీ తీసుకుని, వెన్నుపోటు పొడించింది వారే అని వివరించారు.అంతేకాదు, ఎన్టీఆర్ కు పక్షవాతం వస్తే పిడికెడు అన్నపెట్టని వారు పిల్లలు అని ఆరోపించారు. అందుకే లక్ష్మీపార్వతిని దగ్గరకు తీసారని, ఆమె చాలా సేవలు చేసిందని వివరిం చారు. చంద్రబాబుకు డబ్బు యావ అని విమర్శించారు.ఇలా అన్నింటినీ ఏకరవు పెట్టిన నాదెండ్ల, బయోపిక్ మీద డైరక్టర్ క్రిష్ కు, హీరో బాలయ్యలతో పాటు, సెన్సారు బోర్డుకు కూడా తన లాయర్లు నోటీసులు ఇచ్చారని వెల్లడించారు.

అక్కుం బక్కుం



పవన్ కల్యాణ్ – అలీ మధ్య స్నేహం గురించి ప్రత్యేకంగా చెప్పుకోనక్కర్లేదు. ఆ ఇద్దరు అత్యంత సన్నిహితులు. ఒకరి పై ఒకరికి విపరీతమైన అభిమానం ఉంది. అందుకే ఇటీవల వైసీపీ అధినేత జగన్‌ను అలీ కలవడం ప్రకం పనలు సృష్టించింది. పవన్‌కు హ్యాండిచ్చి అలీ వైసీపీలో చేర తారనే ప్రచారం జోరందుకుంది. ఆ ప్రచారం సోషల్ మీడియాలో వార్తాసంస్థల్లో హల్‌చల్ చేస్తుండగానే అలీ ఇటు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు తన ఆప్తమిత్రుడు పవన్ కల్యాణ్ తోనూ భేటీ అయ్యాడు. తద్వారా పెద్ద కన్ఫ్యూజన్ క్రియేట్ చేశాడు. ఈ నెల 9వ తేదీన అలీ వైసీపీలో చేరడం ఖాయ మని వార్తలు వస్తుండగా మళ్లీ చంద్రబాబు – పవన్ లతో విడివిడిగా ఆయన ఎందుకు భేటీ అయ్యాడో తెలియక జనం రాజ కీయ విశ్లేషకులు తలలు బద్దలు కొట్టుకుంటున్నారు.

కమలాన్ని వదిలి గ్లాస్‌లో పడ్డ ఆకుల



బీజేపీ రాజమండ్రి ఎమ్మెల్యే ఆకుల రాజీనామా.. జనసేనలోకి!

రాజమండ్రి: ఆంధ్రప్రదేశ్‌లో భారతీయ జనతా పార్టీకి ఊహించిన షాక్ తగిలింది. ఆ పార్టీ సీనియర్ నేత, ఎమ్మెల్యే బీజేపీకి సోమవారం రాజీనామా చేశారు. ప్రస్తుతం రాజమండ్రి అర్బన్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తోన్న ఎమ్మెల్యే ఆకుల సత్య నారాయణ బీజేపీకి రాజీనామా చేస్తున్నట్టు తెలిపారు. ఆయన బీజేపీని వీడి జనసేనలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. సోమవారం బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షాని కలిసి తన రాజీనామా లేఖను సమర్పించనున్నట్లు ఆకుల సత్యనారాయణ చెప్పారు. ఇప్పటికే ఆయన ఢిల్లీ కూడా చేరుకున్నట్లు సమాచా రం. బీజేపీకి రాజీనామా చేసిన అనంతరం ఆయన జనసేనలో చేరనున్నట్లు తెలుస్తోంది. ఈ విషయంపై ఇప్పటికే పవన్‌తో సంప్రదింపులు జరిపినట్టు తెలుస్తోంది. పవన్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతోనే ఆయన బీజేపీకి రాజీనామా చేస్తున్నట్టు సమాచారం. మరో రెండు మూడు రోజుల్లో ఆకుల సత్యనారాయణ అధికారికంగా జనసేన తీర్థం పుచ్చుకోనున్నారు. ఆకుల సత్యనారాయణ భార్య లక్ష్మీ పద్మావతి పవన్‌కు వీరాభిమాని. ఉద్దానం కిడ్నీ బాధితులను ఆదుకోవాలంటూ శ్రీకాకుళంలో జనసేన అధినేత పవన్‌కల్యాణ్ చేసిన దీక్షకు మద్దతుగా రాజమండ్రి సబ్‌కలెక్టర్ ఆఫీసు వద్ద దీక్ష చేశారు.

ఈ సందర్భంగా భర్త ఒక పార్టీలో, భార్య ఒకపార్టీలో ఉన్న విషయాన్ని ప్రస్తా వించగా అటువంటిదేమి లేదని, తాను పవన్‌కల్యాణ్ అభిమానినని, ఉద్దానం బాధితులకు మద్దతుగా కులమతాలు, రాజకీయాలకు అతీతంగా జరుగుతున్న దీక్షలో పాల్గొన్నానని ఆమె తెలిపారు. ఇటీవల జనసేన పార్టీకి సంబంధించిన కార్యక్రమాల్లో ఆమె పాల్గొన్నారు. దీంతో ఎమ్మెల్యే ఆకుల సత్యనారాయణ జనసేనలో చేరడం లాంఛనమేనని అంటున్నారు.

రూపాయి పైపైకి..



5 నెలల గరిష్ట స్థాయిలో ట్రేడింగ్

ముంబయి: ఇండియన్ రూపాయి సోమవారం బలపడింది. అమెరికా డాలర్తో పోలిస్తే లాభాల్లో ట్రేడవుతోంది. ఐదు నెలల గరిష్ట స్థాయిలో కదలాడుతోంది. అమెరికా, చైనా దేశాల మధ్య వాణిజ్య చర్చలు ప్రారంభమవ్వడం, ఫెడరల్ రిజర్వు.. వడ్డీ రేట్ల పెంపునకు విరామం పలకవచ్చనే అంచనాలు ఇన్వెస్టర్లలో విశ్వాసాన్ని పెంచాయి. అలాగే ట్రేడర్లు ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన భారత్ జీడీపీ వృద్ధి గణాంకాల కోసం ఎదురు చూస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం సోమవారం సాయంత్రం ఈ గణాంకాలను విడుదల చేయనుంది. ఉదయం 9:10 సమయంలో అమెరికా డాలర్‌తో పోలిస్తే రూపాయి 69.39 వద్ద ట్రేడవుతోంది. రూపాయి తన మునపటి ముగింపు స్థాయి 69.73తో పోలిస్తే 0.54 శాతం పెరిగింది. రూపాయి సోమవారం 69.42 వద్ద ప్రారంభమైంది. తర్వాత ఒకానొక సమయంలో 69.36 స్థాయిని కూడా తాకింది. రూపాయి చివరిగా 2018 ఆగస్ట్ 10న ఈ స్థాయిని తాకింది. అమెరికా, చైనా దేశాల అధికారులు బీజింగ్‌లో సమావేశమయ్యారు. వాణిజ్య సంబంధిత అంశాలపై చర్చించనున్నారు. అమెరికా ఆర్థిక వ్యవస్థ బలహీనపడితే వడ్డీ రేట్ల పెంపునకు విరామం ఉండొచ్చని ఫెడరల్ రిజర్వు సంకేతాలిచ్చింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రాజీనామా చేయమని ఒత్తి డి తీసుకువచ్చినా కూడా పదవిలో కొనసాగుతానని ఫెడ్ చైర్మన్ జెరోమ్ పావెల్ తెలిపారు.

కేసీఆర్ క్యాబినెట్‌లో అంతా యువరక్తమే..


హైదరాబాద్: తెలంగాణ క్యాబినెట్ విస్తరణకు రంగం సిద్ధం అవుతోంది. సంక్రాంతి పండుగకు తెలం గాణ కొత్త క్యాబినెట్ కొలువుతీరే అవకాశాలు ఉన్నాయయన్నారు. దీనిపై ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పార్టీ సీనియర్ నాయకులతో కలిసి చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. ఈ సారి మంత్రివర్గంలో వయసు మీరిన వారికి అవకాశాలు దాదాపుగా లేనట్లే అంటన్నారు. దీనికి తోడు తెలంగాణ రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు ముద్ర ఉండేలా ఉంటుందని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. ఈ సారి మంత్రి వర్గ విస్తరణలో యువకులతో పాటు మహిళలకు కూడా ఎక్కువ ప్రాధాన్యత ఉండేలా ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర రావు నిర్ణయాలు తీసుకుంటారం టున్నారు.ముందుగా ఆరుగురితో ప్రమాణం చేయించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయంటున్నారు. ఇందులో కచ్చితంగా ఇద్దరు మహిళలు ముగ్గురు యువకులు మంత్రులుగా ప్రమాణం చేసే అవకాశాలున్నాయని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

రాష్ట్రంపై మోడీ కక్ష కట్టారు

గణతంత్ర వేడుకల్లో ఏపీ శకటానికి బ్రేక్..

మోదీపై చంద్రబాబు ఫైర్!

ఏపీ రూపొందించిన శకటాన్ని తిరస్కరించిన రక్షణ శాఖ



అమరావతి: గణతంత్ర దినోత్సవ వేడుకల్లో వివిధ రాష్ట్రాలకు చెందిన శకటాలను ప్రదర్శించడం ఆనవాయితీ. ఈ ఏడాది కూడా శకటాలను ప్రదర్శించాలనుకునే రాష్ట్రాలకు రక్షణ శాఖ ఆగస్టులో ఆహ్వానాలు పంపింది. గాంధీజీ జీవితంతో ముడిపడి ఉన్న ఇతివృత్తాలతో వీటిని రూపొందించాలని సూచించింది. ఇందులో భాగంగా ఏపీ ప్రభుత్వం డిజైన్‌ను రూపొందించి పంపితే, దీన్ని కేంద్రం తిరస్కరించింది. విజయవాడ గాంధీకొండ, పొందూరు ఖద్దరు, పల్లిపాడు సత్యాగ్రహ ఆశ్రమాన్ని ప్రధానాంశంగా తీసుకుని తయారు చేస్తే, చివరకు దీన్ని ఎంపిక చేయలేదనడం తమను ఆశ్చర్యానికి గురిచేసిందని ఏపీ భవన్ అధికారులు ఆవేదన వ్యక్తం చేశారు. గాంధీజీ స్ఫూర్తిని ఇప్పటికీ ముందుకు తీసుకెళ్తున్న ఈ మూడు ఘట్టాలను గణతంత్ర వేదికగా చాటాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ థీమ్‌ను రక్షణశాఖ ఆధ్వర్యంలోని కమిటీ పరిశీలించి అంగీకరించడంతో ప్రభుత్వం త్రీడీ నమూనా, థీమ్ సంగీతాన్ని రూపొందించింది. చివరి రౌండ్ వరకూ ఆంధ్రప్రదేశ్ నమూనా పోటీలో ఉండగా, అధికారులు చాలా బాగుంది ప్రశంసించారు. త్వరలో దీనిపై నిర్ణయం వెల్లడించామని రక్షణ శాఖ నిపుణుల కమిటీ స్పష్టం చేసింది. మిగతా రాష్ట్రాలు సమర్పించిన వాటి కంటే ఆంధ్రప్రదేశ్ నమూనా చాలా అద్భుతంగా వచ్చినా, ఎందుకు ఎంపిక కాలేదో అర్థం కాలేదని అధికారులు విచారం వ్యక్తం చేశారు. మరోవైపు, కేంద్రం నిర్ణయంపై ఏపీ సీఎం చంద్రబాబు మండిపడ్డారు. సోమవారం అమరావతిలో కలెక్టర్లు, అధికారులతో 'జన్మభూమి–మాఊరు' కార్యక్రమంపై సీఎం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానిపై చంద్రబాబు విమర్శలు గుప్పించారు. మోదీ చేస్తున్న వ్యాఖ్యల్లో నైరాశ్యం కనిపిస్తోందని, ఆయన హుందాతనం లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఏపీకి శకటం లేకుండా చేయడం వివక్షేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధిలో దూసుకుపోతున్న ఏపీకి దేశంలో ఏ రాష్ట్రానికి రానన్ని అవార్డులు వచ్చాయని, అందుకే ప్రధాని మోదీకి అసూయ, అక్కసు కలుగుతోందని దుయ్యబట్టారు.

మీరు కలిస్తే..నాకేంటి బాధ?



పవన్ కల్యాణ్ సొంతంగా పోటీచేసినా.. తెలుగుదేశం పార్టీతో కలిసి పోటీచేసినా.. తమకు వచ్చే నష్టం ఏమీలేదని మరోసారి స్పష్టం చేశాడు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధి నేత జగన్ మోహన్ రెడ్డి. ఒకవేళ తెలు గుదేశం, జనసేనలు కలిసి పోటీచేసినా.. బాబుపై ఉన్న వ్యతిరేకత నేపథ్యంలో చిత్తు అవుతాయని జగన్ అన్నాడు. పవన్ కల్యాణ్ వచ్చి ఈసారి చంద్రబాబును రక్షించే పరిస్థితి లేదని జగన్ అభిప్రా యపడ్డాడు.ఇక తెలుగుదేశం పార్టీని కాదని.. పవన్ కల్యాణ్ సొంతంగా వెళ్తే.. అప్పుడు టీడీపీకి మరింత నష్టం జరగనుందని జగన్ అన్నాడు. గత ఎన్నికల్లో పవన్ చెప్పాడని.. ఆయన అభిమానవర్గం తెలుగుదేశానికి ఓటేసిందని.. ఇప్పుడు పవన్ సొంతంగా పోటీచేస్తే ఆ వర్గం ఓట్లు దూరమైన తెలుగుదేశం పార్టీకి మరింత నష్టం జరుగుతుందని జగన్ అభిప్రాయపడ్డాడు. తెలుగుదేశం పార్టీ తరపున పోటీచేసే వాళ్లకు డిపాజిట్లు దక్కే పరిస్థితి లేదు కాబట్టి.. పవన్ ఆ పార్టీతో కలిసినా, సొంతంగా పోటీచేసి ప్రభుత్వ వ్యతిరేక ఓటును చీల్చుకున్నా నష్టం లేదని జగన్ విశ్లేషించాడు. ఇక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ– జనసేనల మధ్యన పొత్తు ప్రతిపాదన జరిగిందన్న వార్తలను జగన్ ఖండించాడు.అసలు పవన్‌ను తను ఇంతవరకూ కలవలేదు అని, బహుశా తనను కూడా పవన్ డైరెక్టుగా చూసి ఉండకపోయి ఉండవచ్చని జగన్ అభిప్రాయాపడ్డాడు.

అతి పెద్ద చైనా బాంబు



బీజింగ్: చైనా అత్యంత శక్తివంతమైన బాంబును ఆధునిక టెక్నాలజీ సహాయంతో రూపొందించింది. ఇంతకాలం అమెరికా తయారు చేసిన ప్రపంచంలోనే అతి పెద్ద బాంబు శక్తిని చైనా బాంబు అధిగమించిందని చైనా మీడియా పేర్కొంది. చైనా రక్షణ పరిశ్రమ నోరింకో ఈ ఏరియల్ బాంబును ప్రదర్శించింది. మొదటి న్యూక్లియార్‌యేతర బాంబు అని రక్షణ మంత్రిత్వశాఖ తెలిపింది. దీనిని మదర్ ఆఫ్ ఆల్ బాంబ్స్‌ని ఈ వివరాలను ప్రచురించిన గ్లోబల్ టైమ్స్ మీడియా తెలిపింది. న్యూక్లియార్ బాంబు తర్వాత అత్యంత శక్తివంతమైన బాంబని, దీనిని నిర్దిష్ట లక్ష్యంపైన జారవిడిస్తే భారీ ఎత్తున నష్టం సంభవిస్తుంది. ఈ బాంబును హెచ్–6కే బాంబర్ ద్వారా ప్రయోగాత్మకంగా జారవిడిచి చేసిన ప్రయోగం విజయవంతమైంది. చైనా నార్త్ ఇండస్ట్రీస్ గ్రూప్ కార్పోరేషన్ లిమి టెడ్ ఈ బాంబునుజారవిడిచిన దృశ్యాల క్లిప్పింగ్‌లను విడుదల చేశారు. మొదటి సారిగా ఈ బాంబు ప్రయోగం దృశ్యాలను విడు దల చేశారు. గత ఏడాది ఆఫ్ఘనిస్తాన్‌లో అమెరికా ఉగ్రవా దులపై జీబీయూ 43/బీ మాసివ్ ఆర్డనెన్స్ ఎయిర్ బ్లాస్టు బాంబును జారవి డిచింది. ఈ బాంబును ప్రయోగిస్తే భవనాలు పూర్తిగా ధ్వంసమ య్యాయి. కాగా అమెరికా బాంబు కంటే చైనా బాంబు తేలికై నదని, సులువుగా రవాణా చేయవచ్చని చైనా తెలిపింది. అమెరికా బాంబును తరలించేందుకు భారీ రవాణా వాహనం కావాల్సి ఉంటుందన్నారు.

వెనక్కి తగ్గిన ట్రంప్.. గోడకు బదులు స్టీల్ కంచె

వాషింగ్టన్: మెక్సికో సరిహద్దులో గోడ విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కాస్త వెనక్కి తగ్గారు. గోడకు బదులుగా స్టీల్‌తో దృఢమైన కంచె ఏర్పాటు చేయాలని ట్రంప్ యంత్రాంగం నిర్ణయించింది. ఈ విషయాన్ని అధ్యక్షుడు ట్రంప్ వెల్లడించారు. అమెరికా పాక్షిక షట్‌డౌన్ ముగించేందుకు తన యంత్రాంగం, డెమోక్రటిక్ పార్టీ నేతలతో చర్చలు జరుపుతోందని ట్రంప్ వెల్లడించారు. త్వరలో సమస్య పరిష్కారమవుతుందన్నారు. మెక్సికోతో సరిహద్దులో గోడ నిర్మాణానికి నిధులు కేటాయిస్తేనే ద్రవ్య వినిమయ బిల్లు ఆమోదిస్తానని ట్రంప్ పట్టుబట్టడం.. అందుకు డెమోక్రటిక్ నేతలు అంగకరించకపోవడంతో అక్కడ పాక్షిక షట్‌డౌన్ కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ విషయంలో డెమోక్రటిక్ నేతలు కూడా పట్టుదలతో ఉండడంతో షట్‌డౌన్ ముగించేందుకు ట్రంప్ కాస్త తన పట్టు వీడారు. "మేము ప్రస్తుతం సరిహద్దులో కాంక్రీటు గోడకు బదులుగా స్టీలు కంచె ఏర్పాటు చేయాలని ప్రణాళిక వేస్తున్నాం. ఇది దృఢంగా ఉండడమే కాకుండా వలసలను అడ్డుకుంటుంది. ఇదే మంచి పరిష్కారం. స్టీలు కంచెను అమెరికాలోనే తయారుచేస్తాం" అని ట్రంప్ పేర్కొన్నారు. అమెరికా ఉపాధ్యక్షుడు మైక్ పెన్స్, పలువురు కీలక డెమోక్రటిక్ నేతలతో చర్చలు అనంతరం ట్రంప్ ఈ నిర్ణయం తీసుకున్నారు. డెమోక్రాట్లకు, పెన్స్‌కు జరిగిన సమావేశం ఫలవంతంగా జరిగిందని ట్రంప్ తెలిపారు. సరిహద్దు రక్షణ గురించి చాలా అంశాలు చర్చించినట్లు చెప్పారు. స్టీలు కంచె విషయంపై కూడా చాలా మంది అభిప్రాయాలు తీసుకున్నామన్నారు.

అఫ్గాన్‌లో కూలిన గని

కుందుజ్, : అఫ్గానిస్తాన్‌లో ఒక బంగారు గని కూలిపోవడంతో దాదాపు 30 మంది మరణించగా, ఏడుగురు గాయపడ్డారు. ఉగ్రవాదుల దాడులతో అతలా కుతలం అవుతున్న అఫ్గాన్‌లో ఇది మరో విషాదకర సంఘటనగా అధికారులు అభివర్ణించారు. ఈశాన్య అఫ్గాన్ కోహిస్తాన్ జిల్లా బదక్షాన్ ప్రావిన్స్ గవర్నర్ మొహమ్మద్ రుస్తాం రాగి వివరాల మేరకు– స్థానిక నదీ పరీవాహక ప్రాంతం లో బంగారంకోసం గాలించేం దుకు 200 అడుగుల గోతిని తవ్వి అందులోకి గ్రామస్థులు దిగారు. అకస్మాత్తుగా గోయి పూడుకు పోవడంతో ఈ ప్రమాదం జరిగిందని ఆయన తెలిపారు. ఈ ప్రమాదంలో 30 మంది ప్రాణాలు కోల్పోయారని ఆయన వివరిం చారు. అయితే మరణించినవారిలో పిల్లలు ఎవరూ లేరని గవర్నర్ ప్రతి నిధి నిక్ మొహమ్మద్ నజారి తెలిపారు.

శభాష్..కలిశెట్టి

- **పార్టీ సేవలకు ముఖ్యమంత్రి చంద్రబాబే పరవసించిపోయారు**
- **ప్రముఖుల ఎదుట సీఎం ప్రశంసలు**
- **ఆలోచింపచేసిన అమరావతి నిర్మాణ పనుల ప్లెక్సీలు**
- **ప్రతి రోజూ శిక్షణా తరగతుల నిర్వహణతో పార్టీకి మరింత ఊపు**
- **34 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కార్యకర్తలకు ప్రేరణ**
- **"మన ఓటు– రాష్ట్ర భవిష్యత"అంటూ ప్రజల్లో చైతన్యం**
- **ఉత్తరాంధ్రలో టీడీపీ బలోపేతానికి అహర్నిశ కృషి**

విశాఖపట్నం,న్యూస్ లీడర్: ఉత్తరాంధ్ర జిల్లాల్లో తెలుగుదేశం పార్టీ పేరు చెబితే గుర్తుకొచ్చే ముఖ్యమైన వ్యక్తి కలిశెట్టి అప్పలనాయుడు. అంకితభావం కలిగిన కార్యకర్తగా, చిత్తశుద్ధి గల నాయకుడిగా, పార్టీ తనకు అప్పగించిన గురుతర బాధ్యతలు సమర్ధవంతంగా నిర్వహిస్తూ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసిన కరుడు గట్టిన టీడీపీ అభిమానిగా ఆయన పేరున్నెకగన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి సభ్యులుగా,ఉత్తరాంధ్ర నాయకత్వ శిక్షణా శిబిరం డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్న కలిశెట్టి అప్పలనాయుడు ఉత్తరాంధ్రలో టీడీపీ బలోపేతం చేసేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారు.కలిశెట్టి చేసిన ప్రతీ పనిలోను టీడీపీ గుర్తుకొస్తుంది. అనుక్షణం ఆయన మదిలో మెదిలే ఆలోచన తెలుగుదేశం పార్టీ పటిష్టత. ఈ నేపథ్యంలో ఒక వైపు పార్టీని బలోపేతం చేస్తునే,మరో వైపు వినూత్న కార్యక్రమాలు, ప్రచారం ద్వారా టీడీపీ వైపు అందరి దృష్టి మళ్లించే విధంగా చేసి అందరి మన్ననలు పొందుతున్నారు.

ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు శ్రీకాకుళం జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంలో ప్రముఖులు ఎదుట ప్రత్యేకంగా కలిశెట్టి అప్పలనాయుడ్ని ప్రశంసించడం గమనార్హం. "అమరావతిని భ్రమరావతి అంటున్న అభివృద్ధి నిరోధుకులారా కళ్ళు తెరిచి వాస్తవ రూపం చూడండి" అంటూ కలిశెట్టి ఇటీవల ఉత్తరాంధ్ర వ్యాప్తంగా ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలు, బ్యానర్లు అందరినీ ఆలోచింపచేశాయి.మరీ ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని ఎంతగానో ఆకర్షించింది.ఆయా ఫోటోలను న్యూస్ పేపర్లో చూసిన ముఖ్యమంత్రి రాజాం పర్యటనకు వచ్చిన సందర్భంలో హెలిప్యాడ్ దిగి బస్సు ఎక్కగానే రాష్ట్ర పార్టీ అధ్యక్షులు,జిల్లా మంత్రి కిమిడి కళావెంకట్రావు,శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు,రాజాం నియోజకవర్గ పార్టీ ఇన్‌ఛార్జ్ కొండ్రు మురళిమోహన్‌ల సమక్షంలో కలిశెట్టిని ప్రత్యేకంగా అభినందిస్తూ ప్రశంసలు జల్లు కురిపించారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం జిల్లాకు చెందిన టీడీపీ సీనియర్లు కలిశెట్టి పార్టీకి చేస్తున్న సేవలను సీఎం దృష్టికి మరోసారి తీసుకువెళ్లారు. కలిశెట్టి పార్టీ సేవాతత్పరుడని, తనకు ఆయన గురించి తెలుసునంటూ సీఎం పేర్కొనడం గమనార్హం.జన్మభూమి కార్యక్రమం అనంతరం శ్రీకాకుళం జిల్లా పర్యటన ముగించుకొని తిరుగుపయనం అవుతున్న సందర్భంలో కూడా హెలిప్యాడ్ దగ్గరకు చేరుకున్న ముఖ్యమంత్రి కలిశెట్టి వీడ్కోలు చెబుతున్న సందర్భంలో కూడా మరోసారి కలిశెట్టిని సీఎం ప్రశంసించారు.ఆది నుంచి కలిశెట్టి టీడీపీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్తున్నారు. ఇందు కోసం ప్రత్యేకంగా కరపత్రాలు పంపిణీ చేసి ప్రజల్లో చైతన్యం తీసుకువస్తున్నారు. మరీ ముఖ్యంగా ఉత్తరాంధ్ర నాయకత్వ శిక్షణా శిబిరం డైరెక్టర్ హోదాలో ఆయన ఉత్తరాంధ్రలోని 34 అసెంబ్లీ నియోజకవర్గాల్లోను కార్యకర్తలు, నాయకులకు టీడీపీ శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తూ వారిని మరింత సమర్థులైన నాయకులుగా తీర్చిదిద్దుతున్నారు. పోలవరం, అమరావతి సంక్షేమ పథకాలపై ప్రజల్లో ప్రచారం చేస్తున్నారు.ముఖ్యంగా "మన ఓటు– రాష్ట్ర భవిష్యత్తు' అంటూ ప్రజల్లో చైతన్యం తీసుకువస్తున్నారు. ఉత్తరాంధ్ర వ్యాప్తంగా ప్రతీ రోజూ ఏదో ఒక వినూత్న కార్యక్రమం ద్వారా పార్టీని కలిశెట్టి ముందుకు తీసుకువెళ్లడం పట్ల యావత్ ఉత్తరాంధ్ర ప్రజలు సైతం ఆయనను అభినందిస్తున్నారు. ఇలాంటి అంకితభావం కలిగిన నాయకుడుంటే రాజకీయ పార్టీలకు ఎదురేంటంటూ.. శభాష్ కలిశెట్టి అప్పలనాయుడు అంటూ కితాబిస్తున్నారు.అటు పార్టీలోను, ఇటు ప్రజల్లో మంచి ఆదరణ వున్న కలిశెట్టి అప్పలనాయుడుకు రాజకీయంగా మంచి భవిష్యత్తు వుందని పలువురు పేర్కొంటున్నారు.





విలువలతోకూడిన విద్య అవసరం

అరుణాచల్‌ప్రదేశ్ గవర్నర్ మిశ్రా



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: భారతీయ సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించే విధంగా విద్యా బోధన ఉండాలని అరుణాచల్‌ప్రదేశ్ గవర్నర్ బి.డి. మిశ్రా అన్నారు. ఆనందపురం మండలంలోని గుడిలోవలో వున్న విజ్ఞాన విహార్ పాఠశాల 39వ వార్షికోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పూర్వకాలంలో గురుకుల విద్యావ్యవస్థ అద్భుతంగా పనిచేసి ఉత్తమ సమాజానికి రూపకల్పన చేసిందన్నారు. ఒక విధంగా విద్యా వ్యవస్థకు వెన్నెముక గురుకులాలేనని అభిప్రాయపడ్డారు. అటువంటి విద్యావ్యవస్థ మళ్లీ దేశవ్యాప్తంగా అమలు కావాల్సిన అవసరం వుందని మిశ్రా అన్నారు, ఆ దిశగా పాలకులు ఆలోచన చేయాలని సూచించారు. సంస్కారవంతమైన, విలువలతో కూడిన విద్య ఈనాటి సమాజానికి అవసరమన్నారు. మంచి వ్యక్తిత్వం కలవారే ఉత్తమ పౌరులుగా తయారవుతారని మిశ్రా చెప్పారు. విజ్ఞాన విహార్ విద్యార్థులు ఉత్తమ పౌరులుగా మారుతారన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్, ఎన్ఎస్‌టీఎల్ సంచాలకులు ఓఆర్ నందగోపన్, అఖిల భారత విద్యా భారతి ఉపాధ్యక్షుడు రాజేంద్ర పి ఖైతాన్, పూర్వవిద్యార్థి డాక్టర్ కందర్ప శ్రీనివాసరావు, పాఠశాల డైరెక్టర్ దూసి రామకృష్ణారావు, ప్రిన్సిపాల్ బి, రామకృష్ణ, అధ్యక్షుడు ఎంఎస్ శర్మ తదితరులు పాల్గొన్నారు. వార్షికోత్సవాల్లో భాగంగా విద్యార్థులు నిర్వహించిన క్రీడా విన్యాసాలను ఆహూతులను అలరించాయి. అనంతరం సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 550 మంది విద్యార్థులు పాల్గొన్నారు.



శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నియోజకవర్గం తలతంపర క్రాస్ మాణిక్యాల పురం చిన్న బల్లిపుట్టుగ గ్రామాలలో జగన్ పాదయాత్ర







ఆధ్యాత్మికవేత్త కు ఆత్మీయ స్వాగతం



అచ్యుతాపురం, న్యూస్‌లీడర్: ఆధ్యాత్మిక కార్యక్రమాలపై విదేశాలకు వెళ్లిన అచ్చుతాపురం పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షుడు అలుగు ప్రభాకర్ రావు సుజాత దంపతులకు ఘన స్వాగతం పలికారు. గత నెల ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లిన ఆయన సోమవారం తిరిగి వచ్చారు. విశాఖ ఎయిర్పోర్టులో ప్రతినిధులు పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు . ఆస్ట్రేలియాలో క్రైస్తవ మిషనరీలు పనితీరును చర్చి నిర్వహణ పై ఆయన స్థానికులకు అవగాహన కల్పించారు ఆధ్యాత్మిక పర్యటన విజయవంతం కావడంతో క్రైస్తవులు క్రైస్తవ పెద్దలు ఫెలోషిప్ ప్రతినిధులు ఆనందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పాస్టర్ అలుగు సంజయ్ కుమార్ సామ్యేల్ డేవిడ్ రాజ్ సింగర్ ప్రసాద్ కుమార్ విజయ్ తదితరులు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

వాసవీలో తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్య



అనకాపల్లిటౌన్, న్యూస్‌లీడర్ : గత 20ఏళ్లగా వాసవీ బాల విహార స్కూలును స్థాపించి అతితక్కువ ఫీజులతో కార్పొరేటర్ స్కూళ్లకు ధీటుగా విద్యనభ్యసిస్తున్నారని ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. శనివారం రాత్రి రావుగోపాలరావు కళాక్షేత్రంలో నిర్వహించిన వాసవీ బాల విహార్ స్కూలు వార్షికోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పేదల, మధ్య తరగతులకు చెందిన విద్యార్థులకు తక్కువ ఫీజులతో విద్యనందిస్తూ ప్రతీ ఏటా పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 10/10 పాయింట్లు సాధించడం జరుగుతుందన్నారు. సేవా దృక్పథంతో ఈ వాసవీ బాల విహార్ స్కూలును నడుపుతున్న యాజమాన్యాన్ని, సిబ్బందిని ప్రత్యేకించి ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అభినందించారు. గత ఏడాది 10/10పాయింట్లు సాధించిన విద్యార్థులను స్కూలు యాజమాన్యం తరుపున ఎమ్మెల్యే పీలా అభినందించారు. ఈ కార్యక్రమంలో శారదా గ్రంథాలయం అధ్యక్షులు కోరుకొండ బుచ్చిరాజు, వాసవీ బాల విహార్ స్కూలు ఛైర్మన్ కేపీవీ రమణయ్య, కరస్పాండెంట్ పి.మురళీకృష్ణ, ప్రిన్సిపాల్ కె.శేషమ్మ, ప్రధానోపాధ్యాయులు పి.వరలక్ష్మిదేవి పాల్గొన్నారు.

ఖిల్లానా.. ఖిల్లానా

సృజన' నాట్యాభినయం నయననాందకరం

పద్మభూషణులు డా. కనక్ రేలే, రాజా, రాధా రెడ్డిలచే 'నాట్య స్నాతక్' బిరుదు ప్రదానం



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ఆమె నాట్యాభినయం కట్టిపడేసింది. పద నర్తనం పరవశించజేసింది. సుమారు దశాబ్దిన్నర కాలం సనాతన కూచిపూడి సంప్రదాయ నృత్యంలో సుశిక్షితురాలైన యువ కూచిపూడి నాట్య కళాకారిణి సృజన కలకోట కూచిపూడి రంగ ప్రవేశం ఆదివారం సాయంత్రం కళాభారతి ఆడిటోరియంలో అంగరంగ వైభవంగా జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో యునెస్కోవారి అంతర్జాతీయ నాట్య మండలి సభ్యత్వం, ఐఎస్ఓ 9001-2008 యోగ్యతాపత్రం కలిగిన ఏకైక సంస్థ నటరాజ్ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడెమీ వ్యవస్థాపక ప్రిన్సిపాల్, ప్రముఖ నృత్యపరికల్పనా నిపుణురాలు కేవీ లక్ష్మి శుశ్రూషలో 15 ఏళ్లుగా కూచిపూడి నాట్య విద్యనభ్యసిస్తున్న సృజన రంగ ప్రవేశం విశాఖ సాంస్కృతిక రంగ చరిత్రలో ఓ సువర్ణాధ్యా యానికి తెరతీసింది. క్రీస్తుశకం ఎనిమిదో శతా బ్దంలో ఆదిశంకరాచార్యులు రచించిన మహా గణేశ పంచరత్న శ్లోకానికి రాగ మాలికలో కేవీ లక్ష్మి నృత్యపరికల్పన చేసిన ఈ అంశాన్ని భక్తి రసస్ఫోరకంగా ప్రదర్శించి ఆహూతుల మన్నన లందుకున్నారు. మిశ్రచాపు రాగం/ రాగ మాలికలో కేవీ లక్ష్మి నృత్యపరి కల్పన చేసిన మరో అంశం తాండవంలో కళాకారిణి అద్బు తమైన ప్రతిభ కనబరచి రస హృదయాలను మీటారు. మిశ్రచాపు రాగంలో ఎందెందు వచ్చితివిరా..., వెంపటి నృత్యపరి కల్పన చేసిన భామాకలాపం ప్రవేశ దరువు రసవత్తరంగా ఆవిష్కరించి హర్షధ్వనాలంద కున్నారు. ఆదితాళం/ రాగమాలికలో చూడరమ్మ సతులారా.., ఆరభి రాగంలో మరకతమణిమ యచేల... వంటి చక్కటి అంశాలను సునా యాసంగా ప్రదర్శించిన సృజన ప్రతిభకు మెచ్చి దేశం నలు చెరగుల నుంచి హాజరైన నాట్య నిష్ణాతులు అభినందనలు గుప్పించారు. ప్రదర్శ నకు ముక్తాయింపుగా పద్మభూషణ్ డాక్టర్ వెంపటి చిన సత్యం నృత్యపరికల్పన చేసిన 'థిల్లానా'... అంశాన్ని అద్భుతంగా ప్రద ర్శించి సంప్రదాయ నాట్య ప్రియుల మదిలో చెరగని ముద్రలేశారు. ప్రదర్శనానం తరం నిర్వాహకులు, అతిథులు సుప్రసిద్ధ మోహినీయాట్టం నిపుణులు పద్మభూణ్ డాక్టర్ కనక్ రేలే, అంతర్జాతీయ ఖ్యాతిగాంచిన కూచిపూడి నాట్య నిష్ణాతుల జంట పద్మభూషణ్ డాక్టర్ రాజా, రాధా రెడ్డి, జగద్విఖ్యాత భారతీయ సంప్రదాయ నృత్యోత్సవాల డైరెక్టర్లు కాశ్మీరా త్రివేదీ (ముంబాయి), జగబంధు జేనా (ఒడిషా), సాయి వెంకటేష్ (బెంగళూరు), ఆదాయ పన్నుల శాఖ అదనపు కమిషనర్ ఎస్. రవి శంకర్ నారాయణ్, ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ చేతులమీదుగా సృజనకు 'నాట్య స్నాతక్' బిరుదు ప్రదానం చేశారు. అతిథులకు సాధారణ పుష్ప గుచ్ఛాల బదులు చాక్లెట్లతో ప్రత్యేకంగా రూపొందిచిన పుష్పగుచ్ఛాలిచ్చి సత్కరించారు. నంది పురస్కారగ్రహీత రాంభట్ల నృసింహ శర్మ ఆశువుగా చక్కటి పదబందాలతో కవితాత్మకంగా చేసిన వ్యాఖ్యానాలు సభికుల్ని రంజింపజేశాయి. విశేష సంఖ్యలో హాజరైన కళా ప్రియులతో ఆడిటోరి యంలో పండగ వాతా వరణం నెల కొంది.





పుట్టినరోజు వేడుక వద్దు

కన్నడ సినిమా చరిత్రలో ఎవరికి సాధ్యం కానీ అరుదైన ఫీట్ సాధించిన యష్ కెజిఎఫ్ పుణ్యమా అని దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నాడు. మార్కెట్ పరంగా శాండల్ వుడ్ కున్న పరిమితులను పూర్తిగా తుడిచేసి యష్ తెలుగు తమిళ భాషల్లోనూ మంచి గుర్తింపుతెచ్చుకున్నాడు. కమర్షియల్ గా బయ్యర్లకు లాభసాటి ప్రోడక్ట్ గా మిగలడంతో అభిమానులు ఫుల్ హ్యాపీగా ఉన్నారు. వంద కోట్లు దాటిన మొదటి కన్నడ సినిమాగా కెజిఎఫ్ ప్రత్యేక రికార్డు నమోదు చేసుకుంది. రాజ్ కుమార్ లాంటి పవర్ ఫుల్ స్టార్ హీరోల కుటుంబాలు దర్శన్ సుదీప్ లాంటి క్రేజీ హీరోల వల్ల కానిది పట్టుమని పాతిక సినిమాలు కూడా పూర్తి కానీ ఓ యంగ్ హీరో సాధించడం అంటే విశేషమేగా. అందులోనూ ఎటువంటి బ్యాక్ గ్రౌండ్ లేని ఒక స్టేజీ ఆర్టిస్ట్ చేసాడు అంటే అది ముమ్మాటికీ ఘనతే. ఇదిలా ఉండగా రేపు యష్ పుట్టిన రోజు. డిసెంబర్ 8తో రేపు 33లోకి అడుగు పెడుతున్న యష్ ఈ సంవత్సరం పుట్టిన రోజు వేడుకలకు దూరంగా ఉండబోతున్నాడు. తానెంతో ఆప్తుడిగా భావించే కన్నడ సీనియర్ హీరో అంబరీష్ మృతికి సంతాప సూచకంగా ఎటువంటి వేడుకలు చేసుకోవడం లేదని ప్రకటించాడు. అయితే ఇది అభిమానులకు పెద్ద షాక్ ఇచ్చింది. తమ హీరో ఇండస్ట్రీ రికార్డులను తిరగరాసిన సందర్భం కాబట్టి కనివిని ఎరుగని రీతిలో సెలెబ్రేట్ చేసుకునేందుకు రాష్ట్ర వ్యాప్తంగా అభిమాన సంఘాలు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాయి.

షాపింగ్‌లో బుజ్జి సితార



క్యూట్ సితార డీసెంట్ ఫన్నీ షాపింగ్ చూశారా? ఆదివారం వస్తే చాలు షాప్ హాలిక్ అయిపోతోంది! ఈసారి ఏకంగా అమెరికన్ గర్ల్ బ్రాండ్ లో స్పెషల్స్ వగైరా కొనుక్కుంది. ఇదిగో ఇక్కడ ఫోటోకి ఇలా ఫోజులిచ్చింది. ఈ ఫోటోని ఇన్ స్టాలో నమ్రత మహేష్ అలా షేర్ చేసిందో లేదో దానిపై అభిమానుల నుంచి బోలెడన్ని కామెంట్లు వచ్చిపడ్డాయి. దీనికి షాప్ హాలిక్! అంటూ సింపుల్ గా కొటేషన్ ని ఇచ్చారు నమ్రత. ఈ ఫోటోకి నెటిజనుల్లో జోరుగా వైరల్ అయిపోతోంది. అంతకుమించి.. వారి నుంచి అదిరిపోయే కామెంట్లు వచ్చి పడుతున్నాయి. కొందరు నైస్ షాప్ హాలిక్! అంటూ పొగిడేస్తే కొందరైతే సేవ్ మనీ.. డొనేట్ పూర్ కిడ్స్! అంటూ నినాదాలు చేశారు. వ్వావ్ ఈరోజు షాఫ్ హాలిక్స్ .. రేపటి సూపర్ షాప్ హాలిక్స్ అంటూ కామెంట్లు పోస్ట్ చేశారు. ఇక వేరొక అభిమాని అయితే నమ్రత- మహేష్కి సపోర్ట్ గా నిలుస్తూ.. పేదలకు సాయం చేయడం ఈ దంపతులకు తెలుసు. వాళ్లు చేయాల్సింది చేస్తున్నారు. మీరేమీ ఇలా సలహాలు ఇవ్వనక్కర్లేదు! అని క్లాస్ తీస్కున్నాడు. పేదలకు ఆర్థిక సాయం చేస్తున్నారు. షోయింగ్ చేయడం వారికి తెలీదు అని వంత పాడాడు. పిల్లలకు తెలుగు నేర్పాలి.

లోకం తెలిసేలా పెంచాలి! లాంటి కామెంట్లు చేయడం తగదని వార్నింగ్ ఇచ్చాడు సదరు వీరాభిమాని. అయినా ఏదో పిల్లలు సరదాగా షాపింగ్ కెళితే ఏంటీ రచ్చ! అని కొందరు కామెంట్లు పోస్ట్ చేశారు. లిటిల్ గర్ల్ ఫన్నీ ఫోటో చూసి ఎందుకి కామెంట్లు అని క్లాస్ తీస్కున్నారు. ఇటీవలే దుబాయ్ లో కొత్త సంవత్సరం వేడుకల్ని జరుపుకుంది మహేష్ ఫ్యామిలీ. ఆ క్రమంలోనే విదేశాల్లో సితార ఇలా షాపింగ్ చేసిందన్నమాట. ఆ ఫోటోని నమ్రత శిరోద్కర్ ఇలా షేర్ చేశారు. దీనిపైనా ఇప్పుడు ఆన్ లైన్ లో డిబేట్ రన్ అవ్వడం చూస్తుంటే సోషల్ మీడియా ఎంత పెద్ద ఊహాతీతమైన పరిణామంగా మారిందో అర్థం చేసుకోవచ్చు.

హీటెక్కిస్తున్న బ్యూటీ



టీవీ హోస్ట్.. నటి.. సింగర్.. మోడల్ ఇలా ఎన్నో విభాగాల్లో ఉరకలెత్తిస్తోంది సోఫీ చౌదరి. బాలీవుడ్ కథానాయికగా సుపరిచితం. పోటీబరిలో ఎందరు ఉన్నా ఈ అమ్మడు తన ఉనికిని చాటుకునేందుకు నిరంతరం ఏదో ఒక యాక్టివిటీని చేపడుతూనే ఉంటుంది. ముంబై ఫేజ్ 3 యాక్టివిటీస్ లో సోఫీ హవా గురించి ప్రత్యేకంగా చెప్పుకుంటారు. అందుకే 1-నేనొక్కడినే చిత్రంలో లండన్ బాబు.. అనే ఐటమ్ నంబర్ కి సుకుమార్ ఏరికోరి ఎంపిక చేసుకున్నాడు. అయితే ఆ సినిమా ఫ్లాపవ్వడంతో సోఫీ పేరు మరుగున పడిపోయింది. కాలగమనంలో ఈ అమ్మడు తెరకు దూరం జరిగినట్టే కనిపిస్తోంది. 2014 నుంచి సోఫీ కెరీర్ ఖాళీనే. ఇదిగో అప్పుడప్పుడు ఇలా ఫొటోషూట్లతో విరుచుకుపడడం తప్ప తెరపై వెలుగులు పరిచిందేం లేదు. వన్స్ అపాన్ ఏ టైమ్ ఇన్ ముంబై దొబారా షూట్ ఔట్ ఎట్ వడాలా ప్యార్ కే సైడ్ ఎఫెక్ట్స్ వంటి చిత్రాల్లో సోఫీ నటనకు గుర్తింపు దక్కింది. ఇక తాజాగా రివీల్ చేసిన ఫోటో తో మరోసారి కుర్రకారులో అగ్గి రాజేస్తోంది. లేజీగా ఒకరోజంతా గడపాలి! అన్న చందంగా ఎంతో లేజీగానే కనిపిస్తున్న సోఫీ అందాల్ని ఇలా లోదుస్తుల్లో ఎలివేట్ చేయడంతో ఒకటే హాట్ డిస్కషన్ సాగుతోంది బోయ్స్ లో. ఈ ఫోటో అంతర్జాలంలో సామాజిక మాధ్యమాల్లో రకరకాల మార్గాల్లో జోరుగా వైరల్ అయిపోతోంది. ఇంతగా రెచ్చిపోతే మళ్లీ పిలుపు అందుకుంటుందేమో? సుకుమార్ మళ్లీ మహేష్ 26 కోసం ఐటెమ్ నంబర్ కి పిలిచేస్తాడేమో? ఇప్పటికైతే బోయ్స్ కలల్లో కల్లోలమే!

మరింత హాట్‌గా రాజ్‌పుత్



గేట్లు ఎత్తేస్తే డ్యామ్ లోంచి జలప్రవాహం ఉరకలెత్తుతుంది. ఇది తెలిసీ ఎందుకిలా చేస్తోంది? ఆర్.ఎక్స్ 100 బైక్ లా.. 1000 సీసీ బుల్లెట్టులా స్పీడెక్కువ ఈ పిల్లకు. కట్ట తెగే డ్యామ్ లా ఉరకలెత్తుతోంది. నవయవ్వనంతో మిడిసిపడుతోంది. పాపం ఆ దృశ్యం చూసీ చూడనట్టు కొంటె కుర్రాళ్లు ఓరచూపులతో సరిపెట్టుకున్నారు. వ్వావ్ ఆసమ్! అని ఒక అభిమాని కామెంట్ చేస్తే షటప్ యు ఫూల్ ఒకటికి రెండు సార్లు చెప్పాను కదా! అని జోకేసాడు ఇంకొకడు.. నా జీ డోంట్ రిమూవ్ అని వేరొకడు రీమూవ్ బేబీ! అంటూ ఇంకొకడు ఈ ఫోటోకి కామెంట్లు పోస్ట్ చేశారు. మొత్తానికి గేటు ఎత్తేయకుండానే కుర్రకారు గుండెల్లో చిచ్చు పెట్టింది పాయల్. ఈ రాజ్ పుత్ రాకుమారి గెస్ టెస్ట్ తో చిచ్చుబుడ్డి వెలిగించి క్రాకర్లు పేల్చింది. ఈ ఫోటోతో పాటు క్యాప్షన్ ఆసక్తికరంగానే ఉంది. పైన నీలాకాశం.. కింద ఇసుక.. మధ్యలో ప్రశాంతత! బీచ్.. బీచ్ లైఫ్ పీస్ ఫుల్!! అంటూ టీజింగ్ కామెంట్‌ని పోస్ట్ చేసింది. మొత్తానికి కుర్రకారు ఊహాలోకంలో తేలిపోయే గమ్మత్తయిన ఫోటోని ఇన్ స్టాలో షేర్ చేసి నెక్స్ట్ ఏం చేస్తుందో అనే గమ్మత్తయిన గెస్ టెస్ట్ పెట్టింది. పాయల్ ప్రస్తుతం టాలీవుడ్ లో ఓ రెండు చిత్రాల్లో నటిస్తోంది.

బాక్సాఫీస్‌పై టాలీవుడ్ దండయాత్ర

ఇప్పటికి రెండు ప్రపంచ యుద్ధాలు జరిగాయి. ఇక మూడో ప్రపంచ యుద్ధం టాలీవుడ్ వల్లనే సాధ్యం. అమెరికాతో ఉత్తరమెరికా కాలు దువ్వాల్సిన పనేలేకుండా భారతదేశంలో ఒక కొత్త ఫీట్ సాధ్యం కాబోతోంది. అది కూడా టాలీవుడ్ వల్లనే. కొత్త సంవత్సరంలో టాలీవుడ్ మరిన్ని కొత్త మైలురాళ్లను టచ్ చేస్తుందన్న నమ్మకం కలుగుతోంది. రికార్డులు తిరగేస్తే.. వందేళ్ల భారతీయ సినిమా చరిత్రలో 88ఏళ్లు టాలీవుడ్ హిస్టరీ ఉంది. ఇన్నేళ్లలో 100కోట్ల క్లబ్ అన్న మాటే వినడానికి దశాబ్దాలు పట్టింది. ఇప్పుడు 100కోట్ల క్లబ్ కాదు.. తెలుగు సినిమా 500కోట్లు.. 1000కోట్లు.. దాటుకుని ఏకంగా 2000 కోట్ల క్లబ్ లో అడుగుపెట్టింది. ఒకే ఒక్క బాహుబలి సిరీస్ సాధించిన అసాధారణ విజయం మన మేకర్స్ లో ఎంతో గొప్ప సృజనాత్మక మార్పు తెచ్చింది. పెట్టుబడుల పరంగా కథల ఎత్తుగడ పరంగా ప్రచారం లో ట్రేడ్ పరంగా ఆలోచించే విధానం మారింది. 2018లో ఆ దిశగా ఎన్నో అడుగులు పడ్డాయి. అటు భారతీయ సినిమా ముఖచిత్రాన్ని మార్చే బాలీవుడ్ ని వెనక్కి నెట్టేస్తూ దక్షిణాది సినిమా ఎదిగేస్తోంది. అందులో తెలుగు సినిమా ముందు ఇతర పరిశ్రమలన్నీ చిన్నబోతున్నాయంటే అతిశయోక్తి కాదు. కేవలం ఏదో ఒక ప్రాంతంలోనే మన సినిమాని రిలీజ్ చేస్తే సరిపోతుందనే పాత చింతకాయ మైండ్ సెట్ ఇప్పుడు ఎవరికీ లేనేలేదు.



ప్రపంచీకరణ నేపథ్యంలో మన ఉత్పత్తిని ఎక్కడైనా స్వేచ్ఛగా అమ్ముకోవచ్చు అనే అగ్రరాజ్య ఎత్తుగడను మన తెలుగు సినిమా కూడా అందిపుచ్చుకుంటోంది. ట్రేడ్ పరంగా నభూతోనభవిష్యతి అన్న తీరుగా ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తోంది. ఇంకా చెప్పాలంటే ప్రపంచంపై హాలీవుడ్ సినిమాతో పోటీపడుతూ టాలీవుడ్ దండయాత్రకు ఉపక్రమిస్తోంది. కొత్త రెజియన్లలో కొత్త దేశాల్లో ప్రవేశిస్తున్న తెలుగు సినీపరిశ్రమ ఖ్యాతి అంతకంతకు విస్తరిస్తోంది. రెండేళ్ల క్రితం ఏవో కొన్ని కొత్త దేశాల పేర్లు వినిపించేవి. కానీ ఇప్పుడు ఏకంగా రెండు డజన్ల దేశాల్లో రిలీజ్ చేసేస్తున్నారు మన సినిమాల్ని. తాజాగా జపాన్ మార్కెట్ చైనా మార్కెట్ మన తెలుగు సినిమాకి భారతీయ సినిమాకి ఆశావహంగా కనిపిస్తున్నాయి. వీటికి తోడు అమెరికా ఇప్పుడు తెలుగు సినిమాకి మరో నైజాంగా మారిపోయింది. మునుముందు ఆ విస్తృతి ఇంకా ఇంకా పెరగబోతోంది. అమెరికాలో భారీగా రిలీజైన తర్వాతనే హాలీవుడ్ సినిమాలు ఇతర దేశాల్లోనూ రిలీజవుతుంటాయి. సేమ్ సన్నివేశం మన తెలుగు సినిమాకి ఉందిప్పుడు. ఇక బ్రిటన్ ఆస్ట్రేలియా న్యూజిలాండ్ సింగపూర్ మలేషియా అబూదబీ ఇలా ప్రతిచోటా మన సినిమా ఆడుతోంది. డాలర్లు కురిపిస్తున్నాయి. అలాగే ....ఇటీవల జపాన్ లో బాహుబలి ఘనవిజయం నేపథ్యంలో ఆ దేశం బాక్సాఫీస్ కామధేనువుగా మారింది. సౌతాఫ్రికా కెనడా నెదర్లాండ్స్ నార్వే ఇంకా ఎన్నో చోట్ల మన సినిమాలు రిలీజవుతున్నాయి. మునుముందు కొరియా పాశ్చాత్య దేశాల్లోనూ టాలీవుడ్ ప్రభ విస్తరిస్తుందేమో చెప్పలేం. బాహుబలి 2.0 తర్వాత ఇంకా పెరుగుతున్న విస్తృతి.. మార్కెట్ విలువ ఆశ్చర్యపరుస్తున్నాయి. బాలీవుడ్ కి ధీటుగా... హాలీవుడ్ దిశగా పయనం... ఎన్నో ఆశల్ని రేకెత్తిస్తోంది. ఇలా విస్తృతి పెరుగుతూ పోతుంటే.. యూనివర్శల్ కాన్సెప్టులు ఉన్న స్క్రిప్టులకు విలువ పెరుగుతుంది. రచయితల స్పాన్ పెరుగుతుంది.. సినిమా స్కోప్ రెట్టింపవుతుంది. ఆదాయాలు పెరుగుతాయి. ఆలోచనలు మారతాయి.

మజ్నుకు పాజిటివ్ బజ్



మెలోడీ బ్రహ్మ అని మణిశర్మను అంటారు. కానీ ఈసారి ఆ బిరుదును ఆయన శిష్యుడైన థమన్ టేకోవర్ చేసేట్టే కనిపిస్తున్నాడు. తాజాగా రిలీజ్ చేసిన మిస్టర్ మజ్ను మెలోడీ అందుకు సింబాలిక్ గా కనిపిస్తోంది. నాలో నీకు నీలో నాకు సెలవేనా అంటూ సాగే ఈ పాటకు అదిరిపోయే ట్యూన్ ఇచ్చాడు థమన్. అతడి మెలోడీలో మునుపటితో పోలిస్తే గ్రిప్ ఎక్కువే కనిపిస్తోంది. ఇక సాహిత్యం పరంగానే గమ్మత్తయిన పదజాలాన్నే ఈ పాటలో ఉపయోగించారు. థమన్ ఇటీవలే ఇచ్చిన బాణీల్లో తొలిప్రేమ అరవింద సమేత చిత్రాలకు ఎంతో స్పెషల్ గా అలరించాయి. ఆ తర్వాత మళ్లీ మిస్టర్ మజ్ను కోసం థమన్ గ్రౌండ్ వర్క్ బావుందనే పాజిటివ్ ఫీడ్ బ్యాక్ వస్తోంది. ఇక ఇప్పటికే అక్కినేని బుల్లోడు అఖిల్ నటిస్తున్న మిస్టర్ మజ్ను పోస్టర్ టీజర్ తో అంచనాలు పెంచింది.

ఇటీవల విడుదలైన ఏమైనదో ఏమైనదో పలుకు మరచినట్టు పెదవికేమైనదో.. అంటూ సాగే టైటిల్ పాటకు అభిమానుల నుంచి స్పందన బావుంది. తాజాగా రిలీజ్ చేసిన నాలో నీకు నీలో నాకు సెలవేనా మెలోడీ గీతం ఆకట్టుకుంది. శ్రేయా ఘోషాల్ కాళ భైరవ ఈ పాటను ఆలపించారు. నిధితో ప్రేమలో ఏం చికాకులో పరాకులో మరీ ఇంతగా విరహగీతం పాడేసుకున్నారు? ఈ సినిమాలోని పాటలన్నింటికీ శ్రీమణి లిరిక్స్ రాశారు. శ్రీవెంకటేశ్వర సినీ చిత్ర ఎల్ఎల్పి పతాకంపై తొలిప్రేమ ఫేం వెంకీ అట్లూరి దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కుతోంది. బి.వి.ఎస్.ఎన్.ప్రసాద్ నిర్మిస్తున్నారు. చిత్రీకరణ ముగింపులో ఉంది. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసి జనవరి 25న విడుదల చేయనున్నారు.

Printed, Published and Owned by V.V.Ramana Murthy and Printed at LEADER PRESS, 58-14-109/5, Block No. 113 A, VUDA Layout, Marripalem, Visakhapatnam - 530009, A.P. and Published at 47-10-7/3, Diamond Park Junction, Visakhapatnam - 530016, A.P.
EDITOR - V.V. RAMANA MURTHY, **RNI NO: 72163/99, Registered Postal Regd. No. - VSP/211/2015-17 E-MAIL andhraleader@gmail.com, Telephone Nos. 0891-6660909, 93485 50909**